

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి

fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-4-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 83 పేజీలు: 10+4 వెల: 6.50



అధికార లాంఛనాలతో నాదెండ్ల అంత్యక్రియలు 3

అధిక ఉష్ణోగ్రతలు మెదడుపైనా ప్రభావం 5


బెంగాల్ ఎన్నికల్లో బిజెపిదే విజయం

రెండో విడత ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

## మే 4న స్వీట్లు పంచుతాం

5



ట్రంప్ ట్రూత్‌పోస్టులో వెళ్లగక్కిన విద్వేషం

## భారత్, చైనాలు నరక కూపాలు!

5





బెంగాల్‌లోని నందిగ్రామ్‌లో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

# ఓటెత్తిన బెంగాల్

### రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 92 శాతం పోలింగ్

### తమిళనాట కూడా రికార్డు స్థాయిలో 84 శాతం

### బెంగాల్ పోలింగ్ హింసాత్మకం, బిజెపి అభ్యర్థులపై దాడి, వాహనాలు ధ్వంసం


### పలుచోట్ల రాళ్లురువ్విన ఘటనలు, లాఠీఛార్జి

**కోల్‌కత్తా / చెన్నై, ఏప్రిల్ 23:** దేశంలోరెండురాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తమిళనాడులోని 234 స్థానాలకు ఒకే విడతగా జరిగిన ఎన్నికల్లో 84.51శాతం ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికలసంఘం ప్రకటించింది. సాయంత్రం ఆరు గంటలు దాటినప్పటికీ పోలింగ్‌కేంద్రాల్లో బారులు తీరి ఓటర్లు వేచి ఉండటం ఓటుహక్కు వినియోగంపై పెరిగిన అవగాహనకు నిదర్శనంగా తెలుస్తోంది. రెండురాష్ట్రాల్లోను రికార్డుస్థాయి

>>2

## గ్రీన్ ఎనర్జీకి మరింత

# ప్రోత్సాహం



### 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం..

### ఇప్పటికే వచ్చిన లక్షల కోట్ల పెట్టుబడులు

### విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల భారం తగ్గింపు

### 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్‌లు

### రాంబిల్లి సోలార్ ప్రాజెక్ట్ రాష్ట్రానికి మైలురాయి: సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త అనకాపల్లి:** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అనకాపల్లి జిల్లా కేంద్రబిందువుగా మారుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.5,400 కోట్లతో 6.5 గిగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు కానున్న రెన్యూ సోలార్ ఇన్‌గాట్‌వేఫర్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఇటీవల ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరగడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహదమని చెప్పారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం తెలిపారు. 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతూ, ఇప్పటికే లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. విద్యుత్ వినియోగం అభివృద్ధికి సూచికగా భావిస్తూ కొత్త ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.విద్యుత్ రంగంలో సంస్కరణలు - ప్రజలపై భారం తగ్గింపుగతంలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ట్రూ అప్ ఛార్జీల భారం తగ్గించడంతో పాటు, విద్యుత్ ధరలు పెంచబోమన్న హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు.ప్రతి ఇంటిపైనా సౌర విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పీఎం సూర్యఘర్ పథకం కింద 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు పీఎం కుసుమ్ పథకం ద్వారా సోలార్ పంపుసెట్లు అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.యువతకు ఉపాధి - స్థానికంగా అవకాశాలుపెట్టుబడులు పెరగడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని సీఎం అన్నారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని సీఎం తెలిపారు. పెట్టుబడిదారులకు పూర్తి భరోసా కల్పిస్తూ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.రాజకీయాలపై విమర్శలు - నేర శక్తులకు హెచ్చరికరాష్ట్రంలో నేరాలు, అరాచకాలకు పాల్పడే రాజకీయ శక్తులపై సీఎం తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇలాంటి శక్తులను ప్రజలు గుర్తించి దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్, భోగాపురం విమానాశ్రయం, పోలవరం ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.



## నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు!

### జూన్ 12న పునఃప్రారంభం

**విజయవాడ, ఏప్రిల్ 23, ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈనెల 24 నుంచి అమలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.జూన్12న పునఃప్రారంభించాలని స్పష్టం చేసింది. విద్యా సంవత్సర కేలండర్ ప్రకారం ఈ సెలవులను ప్రకటించింది. విద్యా సంవత్సరం చివరి రోజులోగా అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు భద్రతా చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది. మధ్యాహ్నం 12 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని విద్యార్థులకు వివరించాలని తెలిపింది. పాఠశాల నోటీసు

>>2

# ఆదాయ కేంద్రంగా అమరావతి

### తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా రాజధాని నిర్మాణాలు

### ఐకానిక్ భవనాలకు ప్రత్యేక ప్రణాళిక

### సిఆర్‌డిఎ సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఆదాయాన్ని ఆర్జించే రెవెన్యూ ఎర్నింగ్ సిటీగా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశ్యం చేశారు. రాజధానిలో చేపట్టే నిర్మాణాలు ఐకానిక్ గా ఉండటంతో పాటు తెలుగుదనం ఉట్టిపడేలా సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉండాలని సూచనలు చేశారు. సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి అధ్యక్షతన 60వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధాని నిర్మాణంలో భాగంగా చేసిన వివిధ ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిని హరిత, నీలి నగరంగా, లివబుల్ సిటీగా నిర్మిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం ఓ కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని.. నగరాన్ని విజయవాడతో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై నిర్మించే బ్రిడ్జిని ఐకానిక్ గా నిర్మించాలన్నారు. ఏపీ గవర్నమెంటు కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా చేపట్టే అసెంబ్లీ లాంటి భవనాలను సందర్శించే వారికి అద్భుతమైన అనుభూతి కలిగేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. రాజధాని ప్రాంతంలో చేపట్టే ప్రతీ ప్రభుత్వ కార్యాలయం పూర్తిగా సద్వినియోగం కావటంతో పాటు వినూత్న డిజైన్లు ఉండాలని సూచనలు చేశారు. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రక్రియపై కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఓ గ్రోత్ ఇంజన్ గా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ రంగాల్లో పెట్టుబడులతో పాటు ఆర్ధిక కార్యకలాపాల కేంద్రంగా మారాలన్నారు. రాజధానిలో నిర్మించే ఎత్తైన, ఐకానిక్ భవనాల నిర్మాణానికి సంబంధించి ఓ ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. నవ నగరాలతో పాటు నగర విస్తరణకు సంబంధించి భవిష్యత్ ప్రణాళికలు కూడా ఉండాలన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోనే స్థలాలు కేటాయించాన్నారు. నీరు, విద్యుత్ సరఫరా లాగే డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా భవనాలకు చల్లదనం అందేందుకు అవసరమైన ప్రణాళికలు చేయాలన్నారు. నీరు, విద్యుత్, గ్యాస్ అవసరాలన్నీ ప్రజలకు డక్ట్ ల ద్వారా సరఫరా జరిగేలా చూడాలన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం చేసేందుకు పాలనానుమతి ఇచ్చేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది.



సిఆర్డీఏ సమావేశంలో సిఎం చంద్రబాబు




ఇండియా చిత్రపటంలో ఎపికి అమరావతిని రాజధానిగా చూపిన చిత్రం

### అమరావతి రాజధానిగా

# కొత్త మ్యాప్

### విడుదల చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**విజయవాడ,ఏప్రిల్ 23, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించింది.ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం కొత్త మ్యాప్‌లో ఏపీ రాజధానిగా అమరావతిగా పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత హోదా కల్పిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా కొత్త మ్యాప్‌ను విడుదల చేశాయి. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఒక రాష్ట్ర రాజధానిని ఖరారు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు2026కు పార్లమెంట్ ఆమోదం తెలపడంతో,

>>2

### 45° దాటిన

## ఉష్ణోగ్రతలు

### జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

**విజయవాడ ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఈ రరోజు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెలిసయస్‌ను దాటడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

>>2

### ఐఎఎస్ అధికారి అహ్మద్ బాబుపై

## ఎపి హైకోర్టు ఆగ్రహం!

### నేటికి విచారణ వాయిదా

**విజయవాడ ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐఏఎస్ అధికారి, రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ అహ్మద్ బాబుపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకపోవడంపై మండిపడింది.

>>2

## మనిషి మృగమైతే!

### ఒకే కుటుంబంలో ఐదుగురి ప్రాణాలుబలి

2

తిరుపతి జిల్లా నారాయణవనంలో అమానుషం



సిఐ రాజేంద్రనాథ్



సిఐ శ్రీ హర్ష

## వలపు వలలో చేతులు

# మారిన కోట్లు

### ఖాకీల కీలక పాత్రతో

### రెచ్చిపోయిన హనీట్రాప్ గ్యాంగ్

### లీక్ అయిన పోలీసుల సంభాషణ

### కటకటాల్లోకి రంగమ్మ నాయుడు ముఠా సభ్యులు

### కూపీ లాగుతున్న అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త బ్యూరో):** జిల్లా కేంద్రమైన అనంతపురం నగరము, చుట్టుపక్కల మండలాల్లో హాని ట్రాప్ వ్యవహారం రాష్ట్రంలో కలకలం లేపుతోంది. హానీ ట్రాప్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన రంగమ్మ నాయుడు అలియాస్ చిన్ని నాయుడు స్థానికంగా బిజెపిలో పనిచేయగా మరో కీలక వ్యక్తి బొప్పర రాజేష్ నాయుడు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేయడంతో స్థానిక కూటమి నేతలు విమర్శలకు గురవుతున్నారు. దాదాపు కోటి రూపాయలు పైగా బాధితుల నుంచి వసూలు చేసిన హనీ ట్రాప్ ముఠాకు ఇద్దరు సర్కిల్ ఇన్స్పెక్టర్లకు సంబంధం ఉందని దర్యాప్తులో చేయడంతో అనంతపురం త్రీ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ను, రాప్తాడు సీఐ శ్రీహర్ష ను వేకెన్సీ రిజర్వుడుకు పంపడంతో పాటు మరో ఇద్దరు పోలీసు అధికారులు, మరో 10 పోలీసు సిబ్బందిపై విచారణకు శ్రీకారం చుట్టారు.. ఈ కేసులో 20 మంది బాధితులు వివిధ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో దాదాపు కోటి రూపాయలు హానీ ట్రాప్ ముఠా వసూలు చేసినట్లు, మరి కొంతమంది బాధితులు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందిమ్ ప్రధాన నిందితురాలు రంగమ్మ నాయుడుతోపాటు ఐదుగురు మహిళలను, దొబ్బర రాజేష్‌ను గురువారం పోలీసులు అరెస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. హాని ట్రాప్ వ్యవహారంలో వలపు వయ్యారాలతో, మత్తయిన మాటలతో విసిరిన వలలో పడిన బాధితులు కుడితిలో పడిన ఎలుకలా కొట్టుకుంటున్నారు.. అనంతపురంలో వెలుగు జూసిన నయా హనీ ట్రాప్ దందా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయింది. ఈ మాయలో చీకటి కోణాలు వెలుగుజూస్తున్నాయి. అమాయకత్వాన్ని ఎరగా చూపి

>>2



భగీరథుని చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

## భగీరథుని స్ఫూర్తితో జల సంరక్షణ

### రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** భగీరథ మహర్షి స్ఫూర్తితో రాష్ట్రంలో జల సంరక్షణను ఉద్యమంగా చేపట్టామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అపర భగీరథుడు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఇప్పటికే భారీ

>>2

### నేడు అన్ని పంచాయతీల్లో

## ప్రత్యేక గ్రామసభలు

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాత వార్తప్రతినిధి:** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ కమిషనర్ సుధాకర్రావు ఆదేశాలిచ్చారు.

>>2

# భగీరథుని స్ఫూర్తితో జల సంరక్షణ

>> ఎత్తున సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారన్నారు. ఏపీకి గుండెకాయ లాంటి పోలవరం నిర్మాణం పూర్తయితే రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని అన్నారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివి నుంచి భువికి గంగను తీసుకొచ్చిన భగీరథ మహర్షి మహనీయుడని కొనియాడారు. గంగను భూమికి తీసుకురావడానికి ఆయన కఠోర తపస్సు చేశాడన్నారు. సగరుల కుల దైవమైన భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. పట్టుదలకు మూలపురుషుడైన భగీరథుని స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో జల సంరక్షణకు పెద్ద ఉద్యమమే చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పోలవరం సహా కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమలో సాగునీటి కల్పనకు 201419 మధ్య కాలంలో రూ.12,441 కోట్లు వెచ్చించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత రూ.6,613 కోట్లు వెచ్చిస్తున్నారన్నారు. రూ.3,870 కోట్లు వెచ్చించి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను మడకశిరకు, కుప్పానికి తరలించామన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి సాకుకు పూర్తిస్థాయి సాగునీరు అందించడంతో పాటు తాగునీటి కల్పనకు జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నీటితోనే అభివృద్ధి అని సీఎం చంద్రబాబు నమ్మిన సిద్ధాంతమని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు నందు అబద్ధయ్య వీరంకి వెంకట గురుమూర్తి, మల్లె ఈశ్వరరావు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహ్మద్ బాబుపై ఏపి హైకోర్టు ఆగ్రహం!

>> ఉద్యోగుల జీవితాలతో ఎలా ఆడుకుంటారని ప్రశ్నించింది. ప్రభుత్వం సీఎస్ ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. పదోన్నతులపై వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పన్ను వసూళ్ల విషయంలో అహ్మద్ బాబుపై ఆరోపణలు ఉన్నాయి. మాకే అధికారం ఉంటే వెంటనే ఆయన్ను సస్పెండ్ చేసే వాళ్లం. ఐఏఎస్‌గా కొనసాగించేందుకు ఆయన అర్హతపై విచారణ జరిపిస్తాం. పిటిషనర్ వినతిపై ఏం చర్యలు తీసుకున్నారో సీఎస్ చెప్పాలి అని హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది.

## పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు

>> మండల, జిల్లా, గ్రామ స్థాయిలో తగిన విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జడ్పీ సీఈఓలు, డీపీఓలకు ఆదేశాలిచ్చారు. ముందుగానే సమాచారమిచ్చి అన్ని శాఖలు, ప్రజలు గ్రామ సభకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధిగా గ్రామ సభలో ప్రజాభిప్రాయాలను నమోదు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేసారు.

# ఓటెత్తిన బెంగాల్

>> పోలింగ్‌నమోదుకావడం ఇదే ప్రథమం. అదే పశ్చిమబెంగాల్‌లో జరిగిన తొలివిడత పోలింగ్‌లో రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూలేనంతగా పోలింగ్‌నమోదయింది. 91.83శాతంమంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులుప్రకటించారు. తమిళనాడులో మొత్తం 234 స్థానాల్లో జరిగిన ఎన్నికలకుగాను 5.73 కోట్ల అర్హులైన ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 75,064 పోలింగ్‌కేంద్రాలు కూడా ఓటర్లతో క్రిక్కిరిసాయి. తమిళనాడు ఎన్నికల బరిలో మొత్తం 4023 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కరూర్‌జిల్లాలో 91.86శాతంపోలింగ్ జరిగితే, చెన్నైలో 83.09శాతం, మదురైలో 80.15శాతం, కోయంబత్తూరులో 84.40శాతం, తిరుచిరాపల్లి జిల్లాలో 85.04శాతం పోలింగ్ నమోదయింది. కొలత్తూరు నియోజకవర్గంలో అంటేసీఎం స్టాలిన్‌పోటీచేస్తున్న నియోజకవర్గంలో 85.63శాతం నమోదయింది. చేపాక్ తిరవల్లికెనీ డిప్యూటిసిఎం ఉదయనిధిమారన్ పోటీచేస్తున్న నియోజకవర్గంలో 83.58శాతం నమోదయింది. ఎడప్పాడి నియోజకవర్గంలో 91.61శాతం నమోదుకాగా తిరుచిరాపల్లి ఈస్ట్‌లో టివికె విజయ్‌పోటీచేసే చోట 81.55శాతం నమోదయింది. అలాగే పెరంబూరులో కూడా 89.20శాతం ఉన్నట్లు అంచనావేసారు.

బెంగాల్‌లో రికార్డుస్థాయి పోలింగ్...

ఇక పశ్చిమబెంగాల్ పరంగాచూస్తే తొలివిడత 152 నియోజకవర్గాల్లోజరిగిన పోలింగ్‌లో ఉద్రిక్తతలు, ఘర్షణలు, రాళ్లువిసురుకోవడం వంటి సంఘటనలు పెరిగాయి. మొత్తం 294 నియోజకవర్గాల్లో 152 నియోజకవర్గాలకు తొలివిడత పోలింగ్ జరిగింది. మొత్తం 3.60 కోట్లమంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. పోలింగ్‌ముగిసిన తర్వాత 8గంటల సమయానికి 91.83 శాతం నమోదయినట్లు తేలింది. ఎన్నికలసంఘం వివాదాస్పద సర్‌తో లక్షలాదిమందిని తొలగించారన్న అభియోగాలమధ్య నడిచిన తొలివిడత పోలింగ్‌లో భారీ ఎత్తున ఓటింగ్‌శాతం పెరగడం అందరినీవిస్మయపరిచింది. మొత్తం 16 జిల్లాల్లో ఉదయం ఏడుగంటలనుంచే భారీ భద్రతమధ్య పోలింగ్‌జరిగింది. మొత్తం 1478 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వీరిలో167 మంది మహిళలున్నారు. భారీ ఎత్తున అధినేతలందరూ బెంగాల్‌లోనే మకాంవేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం సర్ ప్రభావం కూడా ఉందని అంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 91 లక్షలమందిపేర్లను తొలగించారన్న అభియోగాలు ఎన్నికల సంఘంపై ఉన్నాయి. మొదటి రెండు గంటల్లోనే 18.76శాతం నమోదయితే 11 గంటలకు 41.11శాతం,మధ్యాహ్నం ఒంటిగంటకు 62.18శాతం, పెరుగుతూ పోయింది. ఓటర్ల స్పందన అనూహ్యంగాపెరిగింది. ఉత్తరబెంగాల్‌నుంచి సమస్యాత్మకమైన ముర్షిదాబాద్, రాజకీయంగా అనిశ్చితంగా ఉన్న జందల్‌మహల్‌వరకూ కూడా ఓటర్లు అధికసంఖ్యలో వచ్చారు. సర్ కసరత్తులతో ఓటర్లలో 12శాతం మంది తగిపోయారని టిఎంసి ఆరోపించింది. తొలివిడత పోలింగ్‌లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, రాళ్లురువ్వడం, అభ్యర్థులను పరుగులుపెట్టించడంవంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయినా కూడా దక్షిణ్ దినాజ్‌పూర్‌లో 94.85శాతం, కోచ్‌బెహార్‌లో 94.54శాతం, బీర్‌భుమ్‌లో 93.7శాతంచొప్పున పోలింగ్ నమోదయింది. మొత్తం 16 జిల్లాల్లోకూడా సగటు శాతం 82శాతాన్ని పోలింగ్ దాటేసింది.

బిజెపి అభ్యర్థి అగ్నిమిత్రపాల్ కారుపై రాళ్లురువ్వారు. కారు అద్దాలు పగిలిపోయాయయి. అసన్‌సోల్ దక్షిణ్ నియోజకవర్గంలో రహమత్‌నగర్‌వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. కుమార్‌గంజ్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి సుబేందు సర్కార్‌ను పోలింగ్‌కేంద్రంనుంచి బయటకు తీసుకువచ్చి టిఎంసి కార్యకర్తలు ఉరుకులు పెట్టించి పరుగులు పెట్టించి కొట్టుకుంటూ వెళ్లారన్నఆరోపణలు వచ్చాయి. తన కారునుసైతం ధ్వంసంచేసారని ఆయన ఆరోపించారు. ముర్షిదాబాద్‌లో టిఎంసి వర్కర్లు ఆమ్‌జనతా ఉన్నయన్‌పార్టీ వ్యవస్థాపకుడు హుమాయూన్‌కబీర్‌కు మధ్య తలెత్తినఘర్షణతో భారీ ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. ముర్షిదాబాద్‌జిల్లాలోని డోంకల్‌లో ఈసంఘటన జరిగింది. 2021లోజరిగిన ఎన్నికల్లో ప్రస్తుత 152 నియోజకవర్గాల్లో 59 బిజెపి గెలిస్తే టిఎంసి 93 చోట్ల గెలిచింది.

## పాఠశాలలకు వేసవి సెలవులు!

>> బోర్డులపై భద్రతా నియమాలను ప్రదర్శించాలని, తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని ఆదేశించింది. పాఠశాలల్లో వేసవి సెలవుల శిక్షణ పేరిట నిర్వహించే తరగతులపైన ప్రభుత్వం పరిమితులు విధించింది.

## అమరావతి రాజధానిగా

# కొత్త మ్యాప్

>> అమరావతికి తిరుగులేని అధికారిక హోదా దక్కింది. 2024 జూన్ 2 నుండి ఇది అమల్లోకి వచ్చేలా చట్టం చేయడం గమనార్హం. దీంతో గత కొన్నేళ్లుగా సాగుతున్న ఖిమూడు రాజధానులఖి గందరగోళానికి శాశ్వతంగా తెర పడింది. ఏపీ అడ్మినిస్ట్రేటివ్ మ్యాప్‌లో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. ఈ నూతన జిల్లాల సరిహద్దులతో కూడిన అధికారిక పటాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా తన రికార్డుల్లో, భారత అధికారిక మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అప్‌డేట్ చేసింది. ఇది దేశవ్యాప్త పరిపాలన అవసరాలకు ప్రామాణికంగా నిలవనుంది.

## $45^{0}$ దాటిన

# ఉష్ణోగ్రతలు

>> రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తాజా హెచ్చరికలు జారీ చేస్తూ, రేపు కూడా ఇదే పరిస్థితి కొనసాగనున్నట్లు తెలిపింది. నేడు రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మొత్తం 382 మండలాల్లో 40 డిగ్రీలకు మించి గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఎండ, ఉక్కపోత, వడగాలులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రేపు అనగా శుక్రవారం రోజు రాష్ట్రంలోని 62 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. మరో 89 మండలాల్లో సాధారణ వడగాలులు ప్రభావం చూపనున్నాయి. ఎల్లుండి 7 మండలాల్లో తీవ్ర వడగాలులు, 31 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది.

## వారం - వర్జ్యం

24-04-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె
అష్టమి రా.7.26
పుష్యమి రా.8.18
వర్జ్యం : లేదు
దు.ఉ.8.18-ఉ.9.09,
2) మ.12.31-మ.1.22
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారాఫలం

**మేషం:** వ్యాపారములో అధునాతన సాంప్రదాయములను, సంస్కరణలను ప్రవేశ పెడతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం.

**వృషభం:** కృషి వ్యర్థం కాదన్న సంగతి కొన్ని సంఘటనలు ఋజువుచేస్తాయి. వృత్తిలో వున్నవారికి మంచి అవకాశాలు లభిస్తాయి.

**మిథునం:** ఒకరి జీవితానికి ఆధారం కల్పించి మనశాంతి పొందుతారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలి.

**కర్కాటకం:** ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైలు మీద అధికార ఆమోదముద్రలు పడతాయి. నూతన విద్యావకాశాలు కలవు.

**సింహం:** కార్యాచరణ కోసం యోచన చేస్తారు. కష్టించి పనిచేస్తారు. అందుకు తగిన ఫలితాలను అందుకుంటారు.

**కన్య :** ఇతర భాషల పట్ల విదేశాల పట్ల ఆకర్షణ కలుగుతుంది. పురోభివృద్ధి పరంగా నామమాత్రపు ఫలితాలను సాధిస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగాలలో కొన్ని అనుకోని మార్పులు వస్తాయి. మీకు న్యాయం చేయవలసిన వాళ్ళు సంపూర్ణంగా న్యాయం చేయరు.

**వృశ్చికం:** కోర్టు సంబంధిత, భూవివాదాలు సంబంధించిన వివాదాలకు ఒక పరిష్కార దశకు చేరుకుంటాయి.

**ధనుస్సు:** కళా, సాంస్కృతిక రంగాలలోని వారికి పోటీ ఎదురవుతుంది. వృద్ధాశ్రమాలను సందర్శిస్తారు. వస్త్రలాభం.

**మకరం:** అనేకాంశాలు అనుకూలంగా వుంటాయి. ప్రతిభాపాటవాలతో మంచి ఫలితాలు సాధిస్తారు. బంధువుల కలయిక.

**కుంభం:** నేర్పుగా కుటుంబ వ్యవహారాలను సరిదిద్దుకుంటారు. వ్యాపారాలలో లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి.

**మీనం:** ఆర్థికంగా అనుకూల ఫలితాలు ఉండటం వలన పొదుపు పథకాలను అవలంభిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం తమిళనాడు ఎన్నికల్లో ఓటు వేసిన సిఎం స్టాలిన్, రజనీకాంత్, కమల్ హాసన్, అజిత్, ధనుష్

# పోలింగ్‌లో ఓటు వేసిన ప్రముఖులు, సినీనటులు!

**చెన్నై, ఏప్రిల్ 23:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు పోలింగ్ కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు), వీవీప్యాట్‌లలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఓటింగ్ ప్రక్రియ ఆలస్యంగా మొదలైంది. సమస్యలను గుర్తించిన ఎన్నికల అధికారులు వెంటనే రంగంలోకి దిగి, మరమ్మతులు చేపట్టి పోలింగ్‌ను తిరిగి ప్రారంభించారు. ప్రారంభంలో కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ, ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ప్రజాస్వామ్య పండుగలోపాల్గొనేందుకు ప్రజలు ఉత్సాహం కనబరిచారు. సేలంలోని సిలువంపాలయం పంచాయతీ పాఠశాలలో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తన కుటుంబంతో కలిసి ఓటు వేశారు. మరోవైపు, తిరుచ్చిలోని తిల్లియనగర్‌లో వీవీప్యాట్ మొరాయించడంతో మంత్రి కేఎన్ నెహ్రూ కాసేపు పోలింగ్ బూత్ వద్ద వేచి చూడాల్సి వచ్చింది. నామ్ తమిలర్ కట్చి చీఫ్ కోఆర్డినేటర్ సీమాన్, బీజేపీ రాష్ట్రఉపాధ్యక్షురాలు ఖుష్బూసుందర్ కూడా తమఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రముఖ సినీ నటుడు అజిత్ కుమార్ రాష్ట్రంలో తొలి ఓటర్లలో ఒకరిగా నిలిచారు. భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు ఆయనను ముందుగా బూత్‌లోకి అనుమతించారు. ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపిస్తూ బయటకు రాగా, ఆయన్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు కేరింతలు కొట్టారు. దీంతో అక్కడ కాసేపు సందడి వాతావరణం నెలకొంది. సినీ నటులు రజనికాంత్,కమల్‌హాసన్,అజిత్, శివకార్తికేయన్ దంపతులు,నటుడు విశాల్, అలాగే త్రిష కుటుంబ సభ్యులతోకలిసి వచ్చి ఓట్లువేసారు. అలాగే సినీ నటుడు ప్రభు కూడా కుటుంబంతో కలిసి వచ్చి ఓటు వేయడం ఓటర్లకు ఆసక్తిని పెంచింది.

## సిఎం చంద్రబాబుతో బిట్స్ పిలాని ప్రతినిధుల భేటీ

**విజయవాడ,ఏప్రిల్ 23, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని ప్రాంతంలో క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమైన బిట్స్ పిలాని ప్రతినిధులు.. రాజధాని ప్రాతంలో నిర్మితం అవుతున్న బిట్స్ పిలాని క్యాంపస్ పురోగతిపై ముఖ్యమంత్రికి వివరించిన ఆ సంస్థ ప్రతినిధులు రాజధానిలో నిర్మిస్తున్న క్యాంపస్ లో క్వాంటం, ఏఐ విభాగాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రికి తెలిపిన బిట్స్ పిలాని ప్రతినిధులు క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించానేజ ఐకానిక్, ఏఐ క్యాంపస్ గా అమరావతి బిట్స్ పిలాని క్యాంపస్ ను నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. 2027 నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తామని బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. రాజధాని ప్రాంతంలోని క్యాంపస్ సహా సంస్థ విస్తరణ కోసం రూ.250 కోట్ల మేర వ్యయం చేయనున్నట్టు తెలిపిన బిట్స్ పిలాని ప్రతినిధులు మూడు దశల్లో బిట్స్ పిలాని అమరావతి క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపిన ఆ సంస్థ ప్రతినిధులు. మొత్తం 10 వేల మంది విద్యార్థులు చదువుకునేలా క్యాంపస్ నిర్మిస్తున్నట్టు వెల్లడించారు.

## రేపల్లె జైలు సూపరింటెండెంట్‌పై సస్పెన్షన్ వేటు

**గుంటూరు ఏప్రిల్ 23 ప్రభాత వార్త ప్రతినిధి :** గత నెలలో గుంటూరు జి జి హెచ్ నుంచి రిమాండ్ ఖైదీ భీముడు అజిత్ కుమార్ పరారీలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. రేపల్లె జైలులో రిమాండ్ ఖైదీగా వున్న భీముడు అనారోగ్యం పేరుతో గుంటూరు జిజిహెచ్ లో చేరాడు. ఆసుపత్రిలో చేరే విషయంలో జైలు సూపరింటెండెంట్ సహకారం ఉందని అధికారులు విచారణలో గుర్తించారు. భీముడు సోదరి ద్వారా జైలు సూపరిండెంట్ కు ఆన్లైన్లో 60 వేల రూపాయలు జమ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో రేపల్లె జైలు సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు పై సస్పెన్షన్ వేటు పడింది. గతంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విధుల్లో నిరక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఆర్ముడు రిజర్వ్ పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేశారు. తెనాలి వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ కేసులో భీముడు అజిత్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో రేపల్లె సబ్ జైలకు నిందితుడిని తరలించారు. అయితే అనారోగ్య కారణాలతో చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్ కు తరలించగ పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. అయితే భీముడు గతంలో కూడా అనేక సార్లు పోలీసులకు మస్కా కొట్టి పారిపోయిన ఘటనలు వున్నాయని చెబుతున్నారు. అంతర్రాష్ట్ర నేరగాడు భీముడు ఏలూరు జిల్లా పెదవేగి మండలం నాగన్న గూడెం ఆయన స్వగ్రామం. నాలుగు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడగా అతని పై ఏకంగా 32 కేసులు వున్నాయని తెలిసింది.




అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ సోలార్ ఇన్‌గాట్‌వేఫర్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

# వలపు వలలో చేతులు మారిన కోట్లు

>> ముగ్గులోకి లాగి కోట్ల రూపాయలు బాధితుల నుండి గుంజేశారు. బెదిరింపులు, బ్లాక్ మెయిల్ తో నగదు లేకపోతే అప్పు ఉన్నట్లుగా ప్రామిసరీ నోట్లు రాయించుకోవడం కలకలం రేపుతోంది. హనీ ట్రాప్ లో ధన, మాన, ప్రాణాలను కాపాడే పోలీసు అధికారులు, కొందరు సిబ్బంది కీలక పాత్ర పోషించారు. దీంతో వారి ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోయింది. వారు బాధితులతో మాట్లాడిన ఫోన్ సంభాషణ తీరు, ఆడియోతో సహా బట్టబయలైంది. దీంతో తమ పేర్లు బయటకు పొక్కకుండా వారితో కాళ్ళ బేరానికి దిగడం విస్మయానికి గురిచేస్తోంది. అయితే ముఠా మధ్య రేగిన భేదభిప్రాయాలు, వాటా పంపకాల్లో తేడా, ఆధిపత్య పోరుతో హనీ ట్రాప్ దందా ముసుగు తొలిగిపోయింది. సంచలన విషయాలు ఒక్కొక్కటిగా తొంగి చూసి ముఠా సభ్యులను కటకటాల పాలు చేశాయి. అనంతపురం, రూరల్, రాప్తాడు ప్రాంతాలకు చెందిన చిన్ని రంగమ్మ నాయుడు, మల్లీశ్వరి, జయలక్ష్మి, అనంతకుమారి, దుబ్బర రాజేష్ నాయుడు లతో పాటు మరికొందరు ముఠా సభ్యుల్లో వున్నారు. ట్రాప్ కు కథ, దర్శకత్వం, స్క్రీన్ ప్లే అంతా రంగమ్మ నాయుడుదే ..సమాజంలో గౌరవంగా, ఆర్థికంగా, సామాజిక హోదాలు, పరువుతో బతుకుతున్న వారిని లక్ష్యంగా చేసుకొని దందా కొనసాగించాయి. మధురమైన మాటలతో ఆకట్టుకొని ఇంటికి పిలిపించుకుంటారు. ఆ తర్వాత న్యూడ్ వీడియోలు, ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేస్తారు. సినిమాలను తలపించే సన్నివేశాలతో ట్రాప్: సినిమా సన్నివేశాలను మరిపించే పాత్రలు, హావ భావాలతో భర్త, అన్న, పిన్ని, మామ బంధువుల రోల్ తో మంచి సీన్లో ఎంటరవుతారు. న్యూడ్ ఫోటోలు, వీడియోలు చూపించి ఇవన్నీ కుటుంబ సభ్యులకు షేర్ చేస్తామని, పరువు ప్రతిష్టలకు హాని చేస్తామని బెదిరింపులకు పాల్పడి అందిన కాడికి దోచేస్తారు. ఇలా స్థాయిని బట్టి ధన, వస్తు, ఆస్తి రూపేణ రూ.5 నుండి రూ. 25 లక్షలు దోచేసారు. ఉచ్చులో పడిన బాధితులు: గార్లదిన్నెకు చెందిన బాధితుడు రూ.4.50 లక్షలు గుంజడంతో స్టేషన్ మెట్లు ఎక్కాడు అలాగే మరో గ్యాంగ్ కు చెందిన జయలక్ష్మిపై పాపంపేటకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడు 4 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. రిటైర్ అయిన పశు సంవర్ధక శాఖ ఉద్యోగికి రూ.10 లక్షలు డిమాండ్ చేయగా రూ. 3 లక్షలకు డీల్ కుదిరింది. అలాగే నగరానికి చెందిన మరో బాధితుడి నుండి రూ. 28 లక్షల దాకా వాయిదాల పద్ధతిలో లాక్కున్నారు. డొంక కదిలిందిలా: హనీ గ్యాంగ్ వర్గపోరు, అభిప్రాయ బేధాలు పొడజూపాయి. దీంతో రెండు గ్రూప్ లుగా విడిపోయారు. ఆధిపత్యపోరుతో ఫోటోలు, వీడియోలు, ఆడియో సంభాషణలు లీకయ్యాయి. తీగ లాగితే డొంక కదిలినట్లు విస్తు పోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో బాధితులు జిల్లా ఎస్పీకి మొర పెట్టుకోవడంతో ఇప్పటికి 20 మంది బాధితులు సాహసించి స్టేషన్ మెతుకులు ఎక్కారు అనంతపురం జిల్లా ఎస్పీ డీ .జగదీష్ ఈ కేసుపై సీరియస్ గా పరిగణిస్తూ రహస్య విచారణకు ఆదేశించారు. ఐపీఎస్ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది. క్రమశిక్షణకు మారు పేరైన పోలీస్ శాఖ కీలకమైనది. ప్రజలను రక్షించే పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం సర్వ సభ్య సమాజానికి తలవొంపులు తెస్తోంది. అసాంఘిక కార్య కలాపాల్లో కీలకంగా మారి పోలీస్ శాఖకే మాయని మచ్చగా తయారయ్యారు. గ్యాంగ్ తో చేతులు కలిపి బాధితుల జీవితాలతో ఆటలాడుకోవడం సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కొందరు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, నైట్ బీట్ సిబ్బంది వారితో మామూళ్లు వసూళ్లు చేసి ఈ తతంగానికి రక్షణగా నిలుస్తున్నారనే అపవాదులు మూట కట్టుకున్నారు. ఆడియో మాటలు బయటికి పొక్కడంతో తమ పేర్లు వెల్లడించవద్దని బాధితులతో మొరపెట్టుకోవడం పోలీస్ శాఖ పరువు కాస్తా బజారున పడింది. గ్యాంగ్ తో సంబంధాలు కలిగి ఉన్నారనే ఆరోపణల కారణంగా రాప్తాడు సీఐ శ్రీ హర్ష, బాధితుల ఫిర్యాదులపై స్పందించలేదనే కారణాలపై 3 టౌన్ సీఐ రాజేంద్రనాథ్ లను వేకెన్సీ రిజర్వ్‌డ్ కు పంపుతూ అనంతపురం డీఐజీ షిమోషీ ఉత్తర్వులిచ్చారు. మరో 10 మంది పోలీసులపై విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఐదుగురు అరెస్ట్: ఐదుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో గురువారం వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు రంగమ్మ నాయుడు అలియాస్ చిన్ని , బొబ్బర రాజేష్ నాయుడు , మరికొంతమంది మహిళలను అరెస్టు చేసి వారి నుండి రూ. 13 లక్షలు నగదు, రెండు కత్తులు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరో నలుగురితో కూడిన గ్యాంగ్ ను త్వరలో అరెస్టు చేస్తామని, బాధితులు ముందుకొచ్చి తమ ఇబ్బందులు తెలియజేయాలని వెల్లడించారు. దాదాపు కోటి రూపాయలు పైన ఈ ముఠా బాధితుల నుంచి వసూలు చేసినట్లు డీఎస్పీ వివరాలు వెల్లడించారు.



# మనిషి మృగమైతే!

## ఒకే కుటుంబంలో ఐదుగురి ప్రాణాలుబలి

### తిరుపతి జిల్లా నారాయణవనంలో అమానుషం

**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నఫళంగా మనిషిలోని మానవత్వం మృగంగా మారి యమదూతలా ఏకంగా కుటుంబంలోని నలుగురి ప్రాణాలను తీశాడు. ఆపై తానూ రైలుక్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన వెనుక కారణాలు ఏమైనా చిత్తూరు,తిరుపతిజిల్లాల్లోనేగాక రాయలసీమజిల్లాప్రాంత వాసులను కలచివేసింది. చివరకు ఒకే కుటుంబంలో ఐదుగురు తిరిగిరాని లోకాలకు చేరుకున్నారు. గురువారం ఉదయం మృతదేహాలకు పోస్టుమార్టమ్ అనంతరం దహనక్రియలు కూడా కుటుంబసభ్యులు ముగించేశారు. అటు పుత్తూరు ప్రభుత్వ రైల్వేపోలీసులు ఇటు నారాయణవనం పోలీసులు ఈ కేసుపై లోతుగా విచారణ చేస్తున్నారు. తిరుపతి జిల్లా నారాయణవనం మండలం వెంకటకృష్ణపాలెం చాకలి వీధిలో మోహన్ నివాసముంటున్నాడు. సిమెంట్‌దుకాణం నడుపుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మోహన్ తల్లి చంద్రకళ, భార్య హరిత టైలరింగ్ పనిచేసుకుంటుంది. ఆర్థికంగా ఇబ్బందులు లేకపోయినా మానసిక పరిస్థితుల్లో అతను ఈ లోకాన్ని విడిచిపెట్టాని నిర్ణయించుకున్నాడు. ఏకంగా మధ్యాహ్నం దుకాణం నుండి ఇంటికెళ్ళిన మోహన్ ఎంతసేపటికీ తిరిగి రాలేదు. సిమెంట్ దుకాణంలో అతని బావ బాలకృష్ణ ఏకంగా రెండుగంటలపాటు దుకాణంలోనే వేచివున్నాడు. ఎంతసేపు చూసినా మోహన్ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చి ఇంటికి వెళ్ళాడు. అక్కడ బాలకృష్ణకు కనిపించిన విషాదకర ఘటనలు షాక్‌కు గురిచేశాయి.

ఒక్కసారిగా కళ్ళుతిరిగి క్రిందపడ్డాడు. అప్పటికే ఇంట్లో మోహన్ తల్లి చంద్రకళ, భార్య హరిత ప్రాణాలు కోల్పోయారు. తల్లి,భార్య మెడకు చున్నీ బిగించి ప్రాణాలు తీసేసి క్షణాల్లో అక్కడి నుండి పరారయ్యాడని తెలుసుకున్నాడు. మోహన్ ఈ జీవితం వద్దని నిర్ణయించుకున్నాపాఠశాలకు వెళ్లి 9వ తరగతి చదువుతున్న కొడుకును, 7వ తరగతి చదువుతున్న కూతురినిమోటార్‌సైకిల్‌పై ఎక్కించుకున్నాడు. ఊరంతా గాలిస్తున్న పోలీసుల కళ్లు గప్పి, ఆ ఇద్దరు పసిపిల్లలతో కలిసి గంటల తరబడి రోడ్లపై తిరుగుతూనే ఉన్నాడు. ఆ చిన్నారులకు అప్పటికి తెలీదు. తమ ఇంట్లో అమ్మా, నానమ్మ శవాలై పడి ఉన్నారని, తమని తీసుకెళ్తున్న తండ్రే యమదూతగా మారిపోయాడని తెలుసుకోలేకపోయారు. పిల్లలతో కలసి మోహన్ చివరగా వేపగుంట రైల్వే ట్రాక్ వద్ద కు చేరుకున్నాడు. తన వాహనాన్ని పార్కుచేసి ఒక్కసారిగా పట్టాలపై తలపెట్టి ఆత్మహత్యకు సిద్ధమయ్యాడు. తండ్రి చేస్తున్న పని చూసి షాకైన పిల్లలు "నాన్నా వద్దు.. మాకోసం బ్రతుకు" అంటూ ఏడుస్తూ ఆయన్ను పక్కకు లాగే ప్రయత్నం చేశారు. అప్పటికే అదే సమయంలో ఎగ్మోర్ కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలు దూసుకొచ్చింది. తనను కాపాడబోయిన బిడ్డలను కూడా మృత్యువు రూపంలో ప్రాణాలు బలిగొంది. తీరా ఒకే కుటుంబంలో విషాదం అలముకుంది. ఐదుగురు ప్రాణాలు తీసుకోవడం వెనుక అసలు కారణాలను పోలీసులు విచారణ చేస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే మోహన్ ఎందుకు ఇలా చేశాడనేది అంతుబట్టడంలేదు. తల్లిని, భార్యను హత మార్చి ఆపై కన్నబిడ్డల ప్రాణాలను కూడా బలి తీసుకున్న ఈ ఘటన వెనుక ఉన్నఅసలు మిస్టరీనితేల్చేందుకు నారాయణ వనం పోలీసులు ,రైల్వేపోలీసులు రంగంలోకి దిగారు.

## మరోసారి పోలీసు కస్టడీకి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌శాంతి

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె. శాంతిని ఏసీబీ న్యాయస్థానం రెండోసారి రెండు రోజులు పాటు కస్టడీకి ఇచ్చింది. ఏప్రిల్ 24 ,25 రెండు రోజులు శాంతిని ఏసీబీ అధికారులు విచారించేందుకు న్యాయస్థానం అనుమతించింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని ఆరోపణలపై నమోదైన కేసులో శాంతి విజయవాడ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

ఇప్పటికే ఏసిబి అధికారులు గతంలో రెండు రోజు కస్టడీకి తీసుకుని విచారించారు. విచారణలో సహకరించకపోవడంతో రెండోసారి విచారించేందుకు ఏసీబీ అధికారులు పిటిషన్ దాఖలు చేసారు. పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం రెండు రోజులు కస్టడీకిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## తిరుమల సమాచారం



## అన్నదానానికి మాజీ మంత్రి శిద్దా విరాళం - రూ.41 లక్షలు చెక్కు అందజేత

**ఒంగోలు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శిద్దా రాఘవ రావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకొన్న అనంతరం స్వామి వారి తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన పథకానికి విరాళం అందించారు. ఈ మేరకు శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు అన్నదాన విరాళం రూ 41 లక్షలు చెక్కు టీటీడీ అధికారులకు అందచేశారు. అనంతరం శిద్దా రాఘవ రావు దంపతులు తరిగొండ వెంగమాంబ అన్నదాన భవన్ లో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు.

**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి శిద్దా కుటుంబం:** తిరుమల తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శిద్దా రాఘవ రావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, శిద్దా లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు గురువారం ఉదయం వి.ఐ.పి బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు, అర్చకులు శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు రంగనాయక మండపంలో వేద ఆశీర్వాదంతో పాటుగా స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు అందచేశారు.



## అలనాటి వివాహ ఘట్టాన్ని తలపించేలా...

### తిరుమల నారాయణగిరిలో అద్భుతంగా పరిణయ వేదిక



**తిరుమల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకుంఠం వదలి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడి (శ్రీవేంకటేశ్వరుడుగా) అవతారంలో భూలోకం చేరిన సమయంలో నారాయణపురంలో పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపించేలా పరిణయోత్సవాలు జరిపించడం పరిపాటి. సాక్షాత్తు అలనాటి నారాయణ పురాన్ని కళ్ళకుకట్టినట్లు ఈనాటి తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో పద్మావతి శ్రీనివాసుల పరిణయవేదికను తీర్చిదిద్దుతారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, ఉద్యానవనవిభాగం ప్రతి ఏటా ఎంతో అద్భుతంగా కల్యాణఘట్టం జరిపిస్తారు. ఇందుకు నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపం రంగురంగుల దీపకాంతులతో, సువాసనల పుష్పాలు, పండ్లతో అలంకరిస్తున్నారు. ఇక్కడ నారాయణగిరి ఉద్యానవనాల్లో రేపటి నుండి 27వతేదీ వరకు మూడు రోజుల పాటు జరుగనున్న పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలకు టిటిడి ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో పరిణయోత్సవ మండపాన్ని దశావతారం, అష్టలక్ష్మల వంటి ఆధ్యాత్మిక రూపాలతో దాదాపు వంద మంది నిపుణులు అలంకరిస్తున్నారు. ఈ పనులు పూర్తిగా టిటిడి ఉద్యానవన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో జరుగుతున్నాయి. పుణెకు చెందిన వేంకటేశ్వర రిలీజియస్ చారిటబుల్ ట్రస్ట్ రూ.30 లక్షలతో వేదికను వైభవంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. మూడురోజులపాటు జరుగనున్న ఈ వేడుకలో తొలిరోజు మలయప్పస్వామి గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై, చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారు. మరోపక్క ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణమహోత్సవం కన్నులపండుగగా నిర్వహిస్తారు.



పులివెందులలో జగన్‌కు వేద ఆశీర్వచనం చేస్తున్న టిటిడి అర్చకులు

## స్వాములూ ఇదేమి పద్ధతి!

### పులివెందులకు వెళ్లి వేద ఆశీర్వచనమా?

- ఒంటిమిట్ట కోదండ రామాలయ అర్చకులకు టిటిడి షోకాజ్ నోటీసులు

**రాజంపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించే ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పనిచేసే టిటిడి అర్చకులు కొత్త సంస్కృతికి నాంది పలికారు. బ్రహ్మోత్సవాలకు ముందు టిటిడి తరఫున చైర్మన్, ఇఒ లేదా వేద పండితులు వెళ్లి ముఖ్యమంత్రికి సాంప్రదాయబద్ధంగా ఆహ్వాన పత్రిక అందజేసి ప్రసాదం అందజేయడం ఆనవాయితీ. బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత ఎప్పుడూ టిటిడి ఎక్కడికీ వెళ్లి వేద ఆశీర్వచనం, ప్రసాదాన్ని అందజేసే సంస్కృతి లేదు. కొత్త సాంప్రదాయానికి ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పనిచేసే అర్చకులు తెరలేపారు. కడప జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం పులివెందులకు వెళ్లి అక్కడ టిటిడి ప్రసాదం అందజేసి, వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ప్రభుత్వం, టిటిడి పాలకమండలి దృష్టికి వెళ్ళింది. టిటిడి ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా అర్చకుల అత్యుత్సాహం ప్రవచించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. పులివెందులకు వెళ్లి జగన్‌కు వేద ఆశీర్వచనంతో పాటు, శేష వస్త్రం, రాములోరి తోమాల, ముత్యాల తలంబ్రాలు ఒంటిమిట్ట ఆలయ అర్చకులు అందజేయడంపై టిటిడి సీరియస్‌గా పరిగణించింది. వైఎస్ జగన్ సేవలో తరించిన ఒంటిమిట్ట కోదండ రామాలయ అర్చకులు ఎ.శ్రావణ్‌కుమార్, వీణా మనోజ్‌కుమార్, కె.పార్థసారథికి గురువారం ఉప కార్యనిర్వహణాధికారి ఎ.ప్రశాంతి షోకాజ్ నోటీసులు జారీ చేసి రెండు రోజుల్లో సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు. కాగా ఇదే అర్చకులు మరికొందరు కలిసి కూడా రాజంపేటలో ఇద్దరు నేతలకు కూడా ఇదే విధంగా వేద ఆశీర్వచనం చేసి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

# జూన్‌లో కొత్త పింఛన్లు

- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- లక్షా 53 వేల మంది అర్హులైన వితంతువులకు పెన్షన్



**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త పింఛన్ల మంజూరుపై ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్ రాని వితంతువులకు ప్రభుత్వం జూన్ నుంచి ఇవ్వాలని నిశ్చయించింది. దీనివలన దాదాపు లక్షా 53 వేల మంది అర్హులకు పింఛన్ అందనున్నది. సంకీర్ణ ప్రభుత్వం పాలన రెండేళ్ళు పూర్తయి మూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న క్రమంలో సుమారు 1,53,000 మంది అర్హులైన వ్యక్తులకు పింఛన్లు అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి సంకీర్ణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా అర్హులైన వితంతువులకు పింఛన్ల పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. జూన్ 12 నాటికి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలోకి ప్రవేశిస్తుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ పింఛన్లను మంజూరు చేయడానికి ఒక ప్రాథమిక నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 1,53,000 మంది అర్హులైన వితంతువులు ఉన్నారని సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) అంచనా వేస్తోంది. వారందరికీ పింఛన్లు అందించాలని నిర్ణయించారు. ఈ వర్గానికి ఒక్కొక్కరికి రూ. 4,000 చొప్పున పింఛన్ మంజూరు చేయడం వల్ల నెలకు రూ.61 కోట్లు అదనపు వ్యయం అవుతుంది. క్షేత్రస్థాయి తనిఖీల ద్వారా వెల్లడైన వివరాల ప్రకారం 2019 నుంచి 2024 నడుమ 5,50,000 మంది మహిళలు వితంతువులయ్యారు. వారిలో అర్హత లేని దరఖాస్తుదారులను వడపోసిన తర్వాత కూడా, సుమారు 2,00,000 మంది వ్యక్తులకు పింఛన్లు నిరాకరించారు. ఈ వ్యక్తులందరూ గత ప్రభుత్వం అమలు చేసిన 'ఆరు దశల ధ్రువీకరణ ప్రక్రియ' కింద పింఛన్లకు అర్హత సాధించారు. అయినప్పటికీ వారికి ఆ ప్రయోజనం కల్పించబడలేదు. ఈ వర్గానికి పింఛన్లు అందించేందుకు వీలుగా సంకీర్ణ ప్రభుత్వం ఆ వివరాలను తిరిగి ధ్రువీకరించే ప్రక్రియను చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా కొంతమంది దరఖాస్తుదారులు మరణించినట్లు గుర్తించారు. మిగిలిన అర్హులైన వ్యక్తులకు జూన్ నెలలో పింఛన్లు మంజూరు చేయడానికి ఇప్పుడు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పేదరిక రేఖకు దిగువన నివసించే వ్యక్తులు తమ జీవిత భాగస్వామి మరణాన్ని ధ్రువీకరిస్తూ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించిన వెంటనే వారికి పింఛన్లు అందించారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా సుమారు 2,30,000 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేశారు. దీనికి భిన్నంగా ఒకవేళ పెన్షన్ పొందని భర్త మరణిస్తే అతని భార్యకు వెంటనే 'వితంతువుల విభాగం' కింద పెన్షన్ రావడం ప్రారంభం కాదు. తత్ఫలితంగా తమకు కూడా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అటువంటి మహిళల నుంచి ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెరుగుతూ వచ్చింది. దీనికి స్పందనగా వితంతువుల విభాగం కింద అర్హులైన వారందరికీ పెన్షన్లను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వితంతువులకు పెన్షన్ల అమలు తర్వాత దివ్యాంగుల విభాగంలో అర్హులైన వారికి కూడా కొత్త పెన్షన్లను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విభాగం కింద 1,00,000 దరఖాస్తులు అందాయి. అయితే ఈ దరఖాస్తుదారులలో గణనీయమైన సంఖ్యలో ఉన్నవారు అర్హులు కాదని సూచిస్తూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అర్హత లేని ఈ దరఖాస్తుదారులను గుర్తించి వారిని వడపోసే వ్యూహాలపై అధికారులు ప్రస్తుతం పనిచేస్తున్నారు. అంతేకాకుండా దివ్యాంగుల విభాగం కింద ప్రస్తుతం పెన్షన్లు పొందుతున్న 6,50,000 మందిలో 1,00,000 మందికి పైగా అర్హులు కాదని వైద్య పరీక్షల ద్వారా వెల్లడైంది. ఈ కొత్త పెన్షన్ల కోసం సుమారు పది లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యక్తులందరికీ పెన్షన్లు అందించడం వల్ల నెలకు రూ.400 కోట్ల వ్యయం అవుతుందని తద్వారా వార్షికంగా రూ.4,800 కోట్ల ఖర్చు అవుతుందని వారు ప్రభుత్వానికి నివేదించారు.

## జీవితంలో విలువలు, సంస్కారం ఎంతో ప్రధానం

- సామ్రాజ్య కాంక్షతో యుద్ధాలు వస్తున్నాయి
- ప్రపంచ శాంతిని కాంక్షి ంచేది భారత్
- మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు




**విశాఖపట్నం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** విద్యతో పాటు జీవితంలో విలువలు, సంస్కారం ఎంతో ప్రధానమని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. గురువారం బీచ్‌రోడ్డు నందు గల ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా న్యాయ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సాంకేతికత అభివృద్ధి చెందినా మానవీయ స్పర్శ మరువరాదన్నారు. పేదల పక్షాన నిలచే ప్రయత్నం యువ న్యాయవాదులు చేయాలని సూచించారు. జ్ఞాన సముపార్జన, సేవా నిరతి కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు, మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, వీటిని నిరోధించడం, ప్రకృతి పర్యావరణ పరిక్షణకు బాసటగా నిలవాలన్నారు. మహిళా రిజర్వేషన్ ఎవరు అడ్డుకున్నా ఆగదని, జనాభాలో సగం ఉన్న వారికి తగిన న్యాయం జరగాలన్నారు. భారతీయ ధర్మాన్ని గుర్తుచేసుకోవడం, సత్యం వైపు నిలవడం ఎంతో ప్రధానమన్నారు. భారతీయులు సర్వజనహితాన్ని కోరుకుంటారని, ప్రపంచ శాంతిని కాంక్షి ంచేది భారత దేశమన్నారు. నేడు సామ్రాజ్య కాంక్షతో యుద్ధాలు వస్తున్నాయన్నారు. ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకోవాలని, అదే సమయంలో అంతర్జాతీయ న్యాయ పరిణామా లను తెలుసుకోవాలని సూచించారు. కళాశాలల వారీగా వేడుకలను నిర్వహించడం పట్ల వీసీ ఆచార్య రాజశేఖర్‌ను అభినందించారు.

ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ న్యాయ కళాశాల ఎందరో విశిష్ట వ్యక్తులను సమాజానికి అందించిందన్నారు. సమాజంతో న్యాయవాదులు ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటారన్నారు. కళాశాల నుంచి ఉన్నతంగా ఎదిగిన వ్యక్తులు నేటితరానికి స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. యువతను విద్యావంతులుగా చేసి సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలు సాకారం అవుతాయన్నారు. కార్యక్రమంలో భాగంగా న్యాయ కళాశాల శతాబ్ది సంచికను ఆవిష్కరించారు. వర్సిటీ తరపున పూర్వ ఉపరాష్ట్రపతిని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. అనంతరం వేదికపై ఉన్న అతిధులను, విశ్రాంత ప్రిన్సిపాల్స్, ఆచార్యులను సత్కరించి శతాబ్ది జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా నల్సార్‌తో పాటు పలు సంస్థలతో అవగాహన ఒప్పంద పత్రాలను అతిధుల సమక్షంలో మార్చుకున్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసఫ్ మాట్లాడుతూ మంచి చట్టాలతో మెరుగైన పాలన సాధ్యపడుతుందన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రగతికి, వికాసానికి మూలంగా నిలుస్తోందన్నారు. విభిన్న భాషలు, సంస్కృతులు ఉన్న ప్రజలను ఏకం చేస్తున్నది భారత రాజ్యాంగమేనన్నారు. సమాజంలో మంచి క్రమాన్ని నిలపడానికి చట్టం దోహదపడుతుందన్నారు. చట్టం యొక్క

## రేపు బాధ్యతలు స్వీకరించనున్న తొలి మహిళా సిజె లీసా గిల్



**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ నియమితులయ్యారు. ఇప్పటికి సుప్రీం కోర్టు కోలిజియం. కేంద్ర న్యాయసేవల విభాగం నిర్ణయం తీసుకుంది. ఇందుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సిజె)గా జస్టిస్ లీసా గిల్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనుండటంతో, ఏప్రిల్ 25న జస్టిస్ లీసా గిల్ బాధ్యతలు స్వీకరిస్తారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 217 (1) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకాన్ని ఆమోదించారు. సుప్రీంకోర్టు కొలీజియం ఫిబ్రవరి 26న జస్టిస్ లీసా గిల్ పేరును ఎపి హైకోర్టు సిజె పదవికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.

జస్టిస్ లీసా గిల్ గతంలో పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. సుప్రీంకోర్టు కొలీజియం కొత్తగా ప్రవేశపెట్టిన విధానం ప్రకారం, ఆమెను మార్చి నెలలోనే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేశారు. కాబోయే ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించేలోపు అక్కడి కోర్టు పరిపాలన వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ నియామకంతో ఎపి హైకోర్టుకు తొలి మహిళా సీజేగా జస్టిస్ లీసా గిల్ చరిత్ర సృష్టించారు.

## ఆలయం నమూనా ఉట్టిపడేలా ఎస్వీ మ్యూజియం




**తిరుమల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండలపై భక్తులకు కనువిందు చేసేలా శ్రీవేంకటేశ్వర మ్యూజియం ఆధునీకరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. దాదాపుగా తుదిదశకు చేరుకున్నాయి. ఈ ఆధునీకరణ పనులను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి సమీక్షి ంచారు. మ్యూజియం ఆధునీకరణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యలో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాటాడుతూ ఈ ఏడాది శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా మ్యూజియం ప్రారంభించేందుకు వీలుగా నిర్మాణ పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేలా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 1.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న మ్యూజియంలో దాదాపు లక్ష చదరపు అడుగుల మేర పనులు పూర్తయ్యాయని, మొత్తం 14 గ్యాలరీలను అత్యాధునిక సాంకేతికతతో భక్తులకు ప్రత్యేక అనుభూతి కలిగేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. తిరుమల క్షేత్ర వైభవం, ఆలయ చారిత్రక నేపథ్యం, శాసనాలు, అన్నమాచార్య గ్యాలరీ, పల్లవులు, చోళులు, విజయనగర రాజులు వంటి వివిధ రాజవంశీయులకు శ్రీవారితో ఉన్న అనుబంధాన్ని గ్యాలరీలలో ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. మ్యూజియాన్ని దీర్ఘకాలం పాటు పర్యవేక్షి ంచడానికి ఓ ప్రొఫెషనల్ ఏజెన్సీ ద్వారా నిర్వహించడంపై కూడా చర్చించామని, భక్తులకు మెరుగైన అనుభవం కల్పించేలా ప్రవేశ, నిష్క్రమణ సదుపాయాలు, క్యాఫెటీరియా, సావనీర్ షాప్ వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు వెంకయ్య చౌదరి వివరించారు. భక్తుల తిరుమల యాత్రకు ఆధ్యాత్మికతతో పాటు చారిత్రక అనుభూతి కలిగించేలా ఈ మ్యూజియాన్ని స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మ్యూజియంగా అభివృద్ధి చేస్తున్నామని

# సిఎం చొరవతోనే విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

- విద్యుత్ కొనుగోళ్లు గణనీయంగా తగ్గించాం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

**తిరుపతి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 18 మంది లబ్దిదారులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు రాష్ట్ర విద్యుత్ శాఖలో 500కు పైగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కుటుంబాలను ఆదుకోవడం లక్ష్యంగా ఈ కారుణ్య నియామకాలు అమలు చేస్తున్నామని, అర్హులైన వారికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ తాను విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎక్కువ మంది కారుణ్య నియామకాల కోసం తన వద్దకు వచ్చే వారని గుర్తు చేశారు. కొందరికి వయో పరిమితిలో బేధాలు ఉండటంతో ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. సీఎం కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కారుణ్య నియామకాల విషయంలో వయస్సు, ఎక్కువ అయినా తక్కువ అయినా, వయో పరిమితికి సడలింపు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 500పైనే కారుణ్య నియామకాలు చేపట్టగా, అందులో సుమారు 30 మందికి ప్రత్యేక అనుమతులు ఇచ్చామన్నారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పనులు మరింత వేగవంతం కావడానికి అవసరమైన ఉద్యోగుల నియామకం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి తెలిపారు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

**సిఎం చంద్రబాబు ప్రత్యేక అభిమానంతో:** పగలూ, రాత్రీ తేడా లేకుండా విధి నిర్వహణలో పాల్గొనే విద్యుత్ శాఖ ఉద్యోగులన్నా, ఆ శాఖన్నా.., సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభిమానమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అందుకే కారుణ్య నియామకాల విషయంలో ప్రత్యేక అనుమతులు ఇచ్చారని తెలిపారు. విద్యుత్ ప్రమాద బాధితుల విషయంలోనూ తప్పొప్పులను బేరీజు వేసుకోకుండా ఎంతో సానుకూల దృక్పథంతో పరిహారం అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు పాలన



అనుభంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కూడా గణనీయంగా పెరిగిందన్నారు. డిమాండ్ కు తగినట్టుగా విద్యుత్ శాఖ కూడా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి నమోదు చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి సూచనలతోనే విద్యుత్ కొనుగోళ్లను కూడా తగ్గించామన్నారు. ప్రజల్లో 94 శాతం సంతృప్త స్థాయి ఉండేలా విద్యుత్ శాఖ పనితీరు ఉండాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిన వైసీపీ ప్రభుత్వం ఆ ఛార్జీలను ప్రజలతో కట్టించారని మంత్రి విమర్శించారు. లాభాల్లో ఉన్న విద్యుత్ శాఖను విధ్వంసం చేసిన వైసీపీకి విద్యుత్ శాఖ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తేల్చి చెప్పారు.

## అధికార లాంఛనాలతో 'నాదెండ్ల' అంత్యక్రియలు

- పలువురు ప్రముఖుల, రాజకీయ నేతల సంతాపం
- నివాళులర్పించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, కోమటిరెడ్డి, చిరంజీవి తదితరులు
- ఫోన్‌లో పరామర్శించిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు(91)కు గురువారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పంజాగుట్టలోని వైకుంఠ ధామంలో కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య ఆయన పెద్ద కుమారుడు నాదెండ్ల మురళీ అంత్యక్రియలను చేపట్టారు. మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేవీపీ రాంచందర్ రావులు అక్కడికి చేరుకొని నాదెండ్ల మనోహర్‌తోపాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోలీసుల గౌరవవందనం మధ్య అంత్యక్రియలు ముగించారు. అంతకముందు జూబ్లీహిల్స్‌లోని నివాసంలో భౌతికకాయం వద్ద కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహా, సినీనటుడు చిరంజీవి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, నేతలు తోట చంద్రశేఖర్, ధర్మపురి సంజయ్, డాక్టర్ భాస్కర్ యారమాల, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, సినీనిర్మాత అల్లు అరవింద్, బన్నీ వాసు, రఘురామ కృష్ణంరాజు, సుజనాచౌదరి, సుబ్బిరామిరెడ్డి, నామనాగేశ్వర్ రావు, పుట్ట మహేష్, ఏపీ మంత్రి కందుల దుర్గేష్ అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామినాయుడు తదితరులు నివాళులు అర్పించారు. నాదెండ్ల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాదెండ్ల మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. అంత్యక్రియలకు



పంజాగుట్ట స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్న నాదెండ్ల మురళీ, చిత్రంలో నాదెండ్ల మనోహర్

హాజరుకాలేకపోతున్నట్లు ఆయన తన బాధను వ్యక్తం చేశారు. విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలువురు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం నాదెండ్ల భాస్కర్‌రావుకు నివాళులర్పించేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ పోలీసులు ఇక్కడ బందోబస్తు ఏర్పాటుచేశారు.

## మహిళా హక్కులను విపక్షాలు కాలరాయలేవు

### కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇటీవల మహిళా బిల్లును అడ్డుకున్నాయని, కానీ, మహిళా హక్కులను అవి కాలరాయలేవని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ విపక్షాలు పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడాన్ని ఖండించారు. రానున్న రోజుల్లో ప్రధాని మోదీ హయాంలోనే మరోసారి బిల్లును ప్రవేశపెట్టి మహిళలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని సదుద్దేశంతో ఇటీవల బిల్లు ప్రవేశపెట్టాం. కానీ పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యతిరేకించాయి. ఈ పార్టీల నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పేలా ముఖ్యంగా మహిళా లోకానికి తెలిసేలా దేశవ్యాప్తంగా జన ఆక్రోశ ర్యాలీలు, సభలు నిర్వహించనున్నాం. మహిళా రిజర్వేషన్ విషయంలో ఎన్డీయే కూటమికి చిత్తశుద్ధి ఉంది అని తెలిపారు.

మాలవియా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జైపూర్
జవహర్‌లాల్ నెహ్రూ మార్గ్, జైపూర్ 302017
2026-27 Ph.D. మరియు మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్స్ ప్రవేశం
F.4/A-I-I/2026-27/Acad/Ph.D/01
Odd సెమిస్టర్ 2026-27 (జూలై-2026) కొరకు అన్ని డిపార్ట్‌మెంట్స్/సెంటర్‌లలో (స్పాన్సర్డ్ (ఫుల్ టైమ్/పార్ట్ టైమ్) & ఫుల్ టైమ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్) Ph.D. మరియు M.Tech./M.Plan. ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానింపబడుతున్నవి. మరింత ఎక్కువ సమాచారానికి www.mnit.ac.in వీక్షించండి. ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు చివరి తేదీ 07వ మే 2026.
CBC 21312/11/0003/2627 రిజిస్ట్రార్

వార్త


స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.

న- జాన్ స్టూవర్డ్ మిల్

# అడుగంటుతున్న భూగర్భజలాలు!


జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే జీవం అక్కడ ఉంటుంది. ఒకప్పుడు బావి తవ్వితే కాని పాడి సంగతి తెలియదంటారు. అలానే బావి ఎండిపోతే కానీ నీటివిలువ తెలియదంటారు. వేసవిలో మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులు ప్రజలు ఎదుర్కోవడం సర్వసాధారణమైపోయింది. పాలకుల అసమర్థత, కొందరి అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతోపాటు ప్రకృతి సహాయ నిరాకరణ కూడా తోడు కావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీరు తాగి కొట్టాది మంది దేశవ్యాప్తంగా రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా ఎంతో సాధించుకున్నామని గర్వంగా చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. అలాగే నీటి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని చెప్పడం లేదు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు, పెడుతున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్రస్థాయివరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నదే ప్రశ్న. కరువుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా నూటయాభైకిపైగా ప్రధాన జలాశయాల్లో నీరు అడుగంటి ప్రమాదకర పరిస్థితులు ఉన్నట్లు చెప్తున్నారు. గత దశాబ్దకాలంలో సగటు నిల్వలతో పోలిస్తే నలభైశాతం లోటు ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. మొన్న ఖరీఫ్‌లో వర్షాలు బాగా కురిసినా, జనవరి నుండి అకాల వర్షాలు కురుస్తున్నా అవి పంటలనో, రైతులనో, సామాన్యులనో ఇబ్బందిపెట్టేందుకే కానీ ఏమాత్రం ప్రయోజనం చేకూర్చలేకపోతున్నాయి. దేశవ్యాప్తంగా నీటి వినియోగం రోజురోజుకు పెరిగిపోతున్నది. బోరుబావుల తవ్వకం ఊహకందని విస్తరిస్తున్నది. అందుకు తగినట్లుగా విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. అదే స్థాయిలో నీటి వృధా కూడా ఏమాత్రం తక్కువ లేదు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచిత విద్యుత్ నీటి వృధాను పెంచుతుందని చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో భూగర్భజలమట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లో యేటా రెండు వందల యాభై ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలను వినియోగిస్తున్నారు. బోరుబావుల తవ్వకంపై నిబంధనలున్నా పట్టించుకోవడం లేదు. నిరాటంకంగా తవ్వేస్తున్నారు. వాస్తవంగా భారత్‌లో ఆరువేల ఐదువందల డెబ్బై ఒండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా, అందులో మూడో వంతు బ్లాకుల్లో అవసరానికి మించి వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భజలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోరుబావుల వల్లసన్నకారు, చిన్నకారు, మధ్యతరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాట వాస్తవమే. అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తుంది. భూగర్భజలాల వినియోగం పెరగడం, నీటి నియమాలు గాలిపోతున్నాయనేందుకు సజీవ సాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్‌లో డెబ్బైఐదు శాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటక, తమిళనాడులో నలభై శాతం భూగర్భజలాలు వాడుకుంటున్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌ల్లో ఇప్పటికేసాలం లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. సాగునీరు అందక బోరు బావులు ఫ్లోరైడ్ నీటిలోనే ... తెలంగాణలోని మెట్ట ప్రాంతాల్లో రబీ పంటలు ఎండిపోతున్నాయి. రాత్రింబవళ్లు శ్రమ చేసి పెట్టుబడి అంతా పెట్టి నోటికి అందుతుందనుకున్న దశలో కళ్ల ముందు నీరులేక పంటలు ఎండిపోవడంతో రైతులు జీవంలా కోల్పోతున్నారు. మరోపక్క దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని కేంద్రం గతంలో అంగీకరించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలో రెండు వందల యాభై జిల్లాల్లో ఇనుము, రెండువందల ఎనిమిది జిల్లాల్లో ఫ్లోరైడ్, నూట అరవైతొమ్మిది జిల్లాల్లో క్షారత, ముప్పైతొమ్మిది జిల్లాల్లో భూగర్భజలాల్లో పాషాణంస్థాయి అధికంగా ఉన్నట్లు కేంద్రమే గతంలో వెల్లడించింది. పాతాళంలోకి దిగజారిపోతున్న జలాలను పైకి తోడటానికి ఇటు విద్యుత్ కానీ, అటు డీజిల్ వాడకం కానీ పెరిగిపోతున్నది. మంచినీటి కొరతను అవకాశంగా తీసుకొని కొందరు దళారులు తమ మంచినీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారానికి అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలు, పట్టణాలకే కాక మండల కేంద్రాలకు, గ్రామాలకు, చివరకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. అయితే స్వచ్ఛమైన మంచినీటి పేరుతో సరఫరా అవుతున్న ఆ నీరు ఏమేరకు నాణ్యత ఉందో నిర్ధారించే పరీక్షాకేంద్రాలు కానీ, అధికార గణం కానీ, తనిఖీలు కానీ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఏదిఏమైనా భూగర్భజలాల మట్టాలు తగ్గడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. ఇంకొక పక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టీఎంసీల సాగునీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. ప్రజల్లో అవగాహన లోపం కూడా సమస్య తీవ్రతను పెంచుతున్నది. మంచి నీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరుక్కురళ్

ప్రమాణము అంటే వెనుకంజ వేయని నిశ్చయబుద్ధి, దృఢమైన నిశ్చయం లేకపోతే అభివృద్ధికి అవకాశమే ఉండదు.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



### అంతా మన మంచికే..

కేంద్ర ప్రభుత్వపుమహిళారిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల వాయిదా 'అంతా మన మంచికే' అనే కథలా మనమంతా భావించాలి. ఈబిల్లులు చెప్పేవాళ్ళకి వినేవాళ్లకి బాగానే వున్నా వాస్తవానికి ప్రజలకు మేలు చేయకపోగా వారిపై పన్నుల భారం రెట్టింపుచేస్తుంది. ఇవిరాజకీయ నిరుద్యోగులను సంతృప్తి పరచటానికే. ఇక మహిళా సభ్యుల పెంపుదల విషయానికొస్తే, ఇప్పుడున్న మహిళా సభ్యుల్లో అత్యధిక శాతంమందికి కుర్చీలు వారికైనా పెత్తనం భర్తలదనే మాటలు వింటున్నాము. ఇక పార్లమెంటు, శాసన సభ్యుల సంఖ్య కూడా పెంచాల్సిన పనిలేదు. కేంద్రంలో ప్రధాని, రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి నిర్ణయాలు చట్టాలవుతున్నాయి. సభల్లో తగిన చర్చలు వుండవు. ఏడాదిలో 40 రోజులు హాజరైతే చాలు. వారి భద్రత కోసం వేల కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చవుతుంది. కనుక ఈక్లిష్ట పరిస్థితుల్లో పెరుగుతున్న ఈ వీఐపీ సంస్కృతి, ప్రభుత్వ ఖర్చులు తగ్గించే చర్యలపై పార్లమెంటులో చర్చించాలి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### ఆస్తుల సృష్టిపై దృష్టి పెట్టాలి

ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుతీరు ఇటీవల చర్చనీయాంశమైంది. గత రెండేళ్లలో లేబర్‌బడ్జెట్ తగ్గడం, పని దినాల సంఖ్య క్షీణించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. గతంలో ఈపథకం అమలులో అగ్రగామిగా ఉన్నరాష్ట్రం, ప్రస్తుతంలక్ష్యసాధనలో వెనుకబడటం వల్ల నిరుపేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వ్యవసాయ పనులు లేని కాలంలో వలసలను నిరోధించే ఈ రక్షణ కవచం బలహీనపడటం ఆందోళనకరం. మౌలికసదుపాయాలకల్పన కుంటుపడకుండా సామాజిక ఆస్తుల సృష్టిపై దృష్టి పెట్టాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### యువత డ్రగ్స్ బారిన పడొద్దు

నేటి యువకులు ఏ విషయమైనా చాలా తొందరగా నేర్చుకునే మేధో శక్తిగలవారు. కానీ అవకాశాలను పాత రేస్తూ డ్రగ్స్, శీతలపానియాలు పలు రకాల పనులకు అలవాటు పడి జీవితాన్ని వృథా చేస్తున్నారు. కుటుంబ జీవితాలను రోడ్డున పడేస్తున్నారు. ఇలాంటి విషయాలపై వీలైనంత వరకు అవగాహన కల్పించాలి.

### ఉద్యోగినులపై వేధింపులు

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో పనిచేసే కొందరి ఉద్యోగినులను సంస్థలోని కొంతమంది టీమ్‌లీడర్లు లోబరచుకోవటం, లైంగికంగా, మతపరంగా వేధింపులకు గురిచేయటం అత్యంత బాధాకర విషయం. కెరీర్‌పై ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరే యువతులను టీమ్ లీడర్లు వృత్తిపరంగా అణచివేస్తామని బెదరించి మతమార్పిడులకు పాల్పడటం కార్పొరేట్ రంగంలో పరిపాలనా లోపాలను బయటపెడుతోంది. 1997లో సుప్రీంకోర్టు విశాఖస్టేట్ ఆఫ్ రాజస్థాన్‌కేసులో వెలువరించిన మార్గదర్శకాలను అన్నిరంగాలలో పనిచేసే మహిళలకు వర్తిస్తాయి. వివిధ సంస్థలలో పనిచేసే మహిళలకు ఈ మార్గదర్శకాల వల్ల రక్షణ లభిస్తుంది. పది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థలలో తప్పనిసరిగా ఒకఅంతర్గత కమిటీ ఉండాలి. అందినఫిర్యాదులనునిర్ణీతరోజులలో పరిష్కరించాలి. సుప్రీంకోర్టు ఎంతో ముందుచూపుతో ఈ తీర్పును వెలువరించింది. సుప్రీంకోర్టు తీర్పు దరిమిలా వచ్చిన "పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధిపులు నివారణ, నిషేధం చట్టం, 2013" పై అందరికీ అవగాహన కలిగేలా ప్రచారం చేయాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టాలి

ఇటీవల భారతీయ రైల్వే అన్ని జోన్లాల్లో ప్రయాణీకుల రద్దీని తట్టుకునేందుకు వివిధ రకాల ప్రత్యేక రైళ్లను ప్రవేశ పెట్టడం, వాటి అవసరం తగ్గినతర్వాత రద్దు చేయడం సహజమే. గానీ ఈమధ్య కొన్నిమార్గాలలో అవి దాదాపు పదిగంటలకు పైబడి ఆలస్యంచూసి రిజర్వేషన్‌చేసుకొన్న కుటుంబాలు వేరే ప్రత్యామ్నాయం లేక సాధారణ బోగీల్లో నిల్చుని ప్రయాణం తప్పడం లేదు. వాటిని రద్దుచేస్తేప్రయాణీకులకు డబ్బు ఏ మాత్రం రాదు. రైలు ఆలస్యానికి ఎన్నో కారణాలు ఉంటాయి కావున సదరుఈవిషయం ప్రయాణీకులకుతెలియచేయడం న్యాయం.

- బొల్లోజు మేఘనాదాం, విశాఖపట్నం

### ఆహార కల్తీపై అవగాహన

నేటి కాలంలో ఆహార కల్తీ ఒక పెద్ద సమస్యగా మారింది. కల్తీ ఆహారం వల్ల జీర్ణ సమస్యలు, అలర్జీలు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చేఅవకాశముంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. మనం కొనుగోలు చేసే ఆహార పదార్థాల గడువుతేదీ, నాణ్యతగుర్తులు తప్పనిసరిగా పరిశీలించాలి. వీలైనంత వరకు స్వచ్ఛమైన, ఇంటి వద్ద తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలి. బయట ఆహారం ఎక్కువగా తినకుండా ఉండటం మంచిది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# యుద్ధాల వల్ల సాధించేదేమిటి?

**ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే కర్బన ఉద్గారాల్లో 5.5శాతం సైనిక కార్యకలాపాలే కారణమని యు.ఎన్.ఒ అంచనా వేసింది. ఇజ్రాయిల్ హమాస్ పోరువల్ల గాజాలో 95శాతం నీటివనరులు కలుషితమయ్యాయి. ఇలాంటి గణాంకాలు ఎన్నో ఉదాహరణగా ఇవ్వొచ్చు. ఐతే యుద్ధాలవల్ల లాభం పొందేవాళ్ళున్నారా? అనే ప్రశ్నకు జవాబుగా, ఆయుధ తయారీ కంపెనీలు లాభపడడం, చిన్న చిన్న దేశాల చమురు తయారీ కేంద్రాలపై సామ్రాజ్యవాదులు ఆధిపత్యం చెలాయించడం, చమురు ఉత్పత్తి బేరల్ రేట్లు గణనీయంగా పెంచి అమ్ముకోవడం, యుద్ధవిజేతలు సరిహద్దు భూభాగాలలోకి చొచ్చుకుపోవడం, సహజవనరులను ఆక్రమించుకోవడం, ఇవన్నీ ఒకటికొకటి వచ్చిచేరతాయి.**



పిల్లా తిరుపతిరావు

మధ్యప్రాచ్యమంతా యుద్ధ దావాగ్నిలో పడి బూడిదైపోతున్నది. ఒకవైపు ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడి చేసింది. మరోవైపు లెబనాన్‌పై ఇంకా దాడులు చేస్తూనే ఉన్నది. అమెరికా ఇరాన్‌పై రణభేరి మోగించింది. ఈ ఇరుదేశాల మధ్య భీకరపోరు జరుగుతున్నది. దీని ఫలితంగా గల్ఫ్‌దేశాలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయి. గతంలో రష్యా, ఉక్రెయిన్‌పై దాడి చేసింది. ఈ రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు ఇంకా చల్లారనేలేదు. ఇలా పలు దేశాలు శత్రుదేశాల దాడులకు ఆహుతి అవుతున్నాయి. దీంతో మూడో ప్రపంచయుద్ధం వస్తుందన్న భయంతో యావత్తు ప్రపంచం బెంబేలెత్తిపోతున్నది. అగ్రరాజ్యాలు, పెద్దదేశాలు తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి, భూ ఆక్రమణలు చేయడానికి, విలువైన సహజ వనరులను కొల్లగొట్టడానికి చిన్నచిన్న దేశాలపై, ప్రక్క దేశాలపై ఏకపక్ష దాడులకు దిగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి లాంటి శాంతిని నెలకొల్పే సంస్థలు ఏమీచేయలేక చేతులెత్తేస్తున్నాయి. పలుదేశాలు శాంతికోసం చేసే కార్యాచరణ అంతంత మాత్రంగానే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో యుద్ధాలనే నివారించకపోతే ప్రపంచం గడ్డుపరిస్థితిని ఎదుర్కొనక తప్పదు. అసలు ఈ యుద్ధాలు వల్ల సాధించేదేమిటి? అన్న ప్రశ్నకు బోలెడన్ని జవాబులు తెరమీదకు వస్తాయి. యుద్ధం అశేష జనవాహినిలో అశాంతిని రేపుతోంది. అలజడిని సృష్టిస్తోంది. యుద్ధం ప్రాణ, ఆస్తి నష్టాల వరకే పరిమితం కాదు. అనేక అంకురాలను నాశనం చేస్తోంది. అవి సజీవమైనవి, నిర్జీవమైనవి ఏవైనా కావొచ్చు. వీటి వినాశనం వల్ల భవిష్యత్తు తరాల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. ఆయా తరాల అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతోంది. యుద్ధాల వలన బాగుపడిన రాజుగానీ, రాజ్యంగానీ ఈ లోకంలో ఎక్కడా లేదు. యుద్ధాల వల్ల వ్యక్తుల మధ్యగానీ, దేశాల మధ్యగానీ ఐక్యత పొడచూపిన సందర్భాలైతే ఉండవు. ఒకరికొకరు ప్రక్కలో బల్లెంలానే వ్యవహరిస్తారు. యుద్ధాలు ప్రకృతి వైపరీత్యాల వలె జనజీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అందుకే యుద్ధాన్ని మనిషి తనకు తానుగా తెచ్చిపెట్టుకునే ప్రకృతి వైపరీత్యంగా పేర్కొనవచ్చు. సాధారణంగా ప్రకృతి వైపరీత్యాలు వాతావరణ మార్పుల వల్ల సంభవిస్తాయి. కానీ యుద్ధాలు మానవ మస్తిష్కాలలో మాలిన్యాలు చేరడంవల్ల సంభవిస్తున్నాయి. ఆ మాలిన్యాలకు అహంభావం, ఆధిపత్య భావజాలం, జాత్యహంకారం, సామ్రాజ్యవాదం అని పేర్లు పెట్టుకోవచ్చు. అనాది నుంచి చూస్తే యుద్ధాలు భూమి, సంపద, స్త్రీల కోసం జరిగాయి. ఇవన్నీ వివిధ జాతుల మధ్య, తెగల మధ్య భీకరంగా జరిగాయి. పురాణాల ప్రకారం చూస్తే దేవాసుర యుద్ధం, రామరావణ యుద్ధం, కురుక్షేత్ర యుద్ధం మొదలగు యుద్ధాలు వినాశనం తప్ప, చివరకు సాధించినదేదీ లేదు. చారిత్రకంగా చూస్తే కళింగ యుద్ధం, రాక్షసి తంగడియుద్ధం లాంటివి అప్పటి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఆనాటి అందమైన కట్టడాలను, నిర్మాణాలను ధ్వంసం చేశాయి. తద్వారా అలనాటి అపురూప సంస్కృతిని చెరిపేసాయి. ఉదా: ఈ చెరిపిన ఆనవాళ్లు హంపి విజయనగర ప్రాంతంలో ఇప్పటికీ దర్శనమిస్తూనే ఉంటాయి. నేడు ప్రపంచంలో అణుయుద్ధాలు జరుగుతున్నాయి. నాగరిక సమాజమే యుద్ధాలకు పురిగొల్పుతోంది. పోరు సలపడం అన్నివిధాలా నష్టం అని తెలిసిన ఆధునిక విద్యావంతులే ఆగ్రహావేశాలకులోనై రణభేరి మ్రోగించడం జరుగుతున్నది. మానవ పరిణామక్రమంలో తొలుత వేట, ఆహారాన్వేషణలో భాగంగా అనేక యుద్ధాలు జరిగాయి. స్థిరనివాసం ఏర్పరచుకున్న



తర్వాత మానవుడు వ్యవసాయం చేయడంప్రారంభించాడు. ఈ వ్యవసాయమే భూమిపై ఆలోచనను, ఆసక్తిని రేపింది. భూమిపై మనిషి సర్వహక్కులను పొందాలనుకున్నాడు. క్రమేపి ఆధిపత్య ధోరణిని తలకెత్తుకుని విచక్షణారహితంగా దిగువ వర్గాల ప్రజా సమూహాలపై విరుచుకుపడ్డాడు. తోటి మానవులను బానిసలను చేసుకున్నాడు. వారి ఆస్తులను బలవంతంగా లాక్కున్నాడు. వారి వ్యక్తిగత జీవితాలపై కూడా తన దౌర్జన్యాన్ని ప్రదర్శించాడు. భూమిని ఆక్రమించుకొని రాజ్యాలను ఏర్పరచుకున్నాడు. అంతటితో ఆగలేదు రాజ్య కాంక్షతో యుద్ధనీతిని సృష్టించుకున్నాడు. బలవంతుడు బలహీనులపై యుద్ధం చేసే ధర్మాన్ని కూడగట్టుకున్నాడు. అంతే రెచ్చిపోయాడు. దైవం ఏదైనా చేయొచ్చు, ఎవరినైనా శిక్షించొచ్చు అనే న్యాయసూత్రాలను నిర్మించుకున్నాడు. ఈ శిక్షలు బలవంతులకు ఒకలాగా, బలహీనులకు ఒకలాగా పొడచూపాయి. ఈ ద్వంద్వ విధానాలే కొన్నేండ్లకు పీడిత వర్గాల ఐక్యతకు దారితీసాయి. వారంతా విప్లవం పేరిట తిరుగుబాట్లు చేశారు. సమసమాజ స్థాపనకు నడుంబిగించారు. కాలక్రమంలో ఈ పరిస్థితులే ఆధిపత్య వర్గాలకు కన్ను కుట్టాయి. దాంతో జాత్యహంకారంతో సామ్రాజ్యవాదంపేరిట మరలా పేద, మైనారిటీ వర్గాలపై దాడులకు పూనుకుంటు న్నారు. ఇవే నేడు ప్రత్యక్ష యుద్ధాలుగా పరిణమిస్తున్నాయి. దశాబ్దాల క్రితం జపాన్‌లోని హీరోషిమా, నాగసాకి పట్టణాలపై అమెరికా జరిపిన బాంబుదాడి ఈ కోవకు చెందినదే. ఈ దాడివల్ల ఆ నగరాలు నేటికీ కల్లోల భరితంగానే ఉన్నాయి. ఇప్పటికీ ఆ దాడి అక్కడ భవిష్యత్తు తరాల జీవన గమనాలపై ప్రభావం చూపుతూనే ఉంది. ఒకప్పటిలా నేటి యుద్ధం కర్రకు కర్ర, కత్తికి కత్తి, బల్లెంకు బల్లెం ఒరిగేది కాదు. ఆయుధానికి తనామనా ఉండదు. ఎవరికైనా మరణశాసనాన్ని లిఖిస్తుంది. ఎవరి కుత్తుకలైనాకోయగలదు. అణ్వాయుధాలైతే మరీనూ. నేటి అణుయుద్ధాలు యావత్తు ప్రపంచపు మానవ జీవన భౌతిక, రసాయన మూలాలను దహించేస్తాయి. నేటి యుద్ధాల వల్ల ప్రకృతి వినాశనానికి పరిమితులే ఉండవు. బాంబు పేలుళ్లు, విష రసాయనాల వల్ల గాలి, నీరు, ఆహారంతో పాటు అశేష సహజ వనరుల నాశనం తప్పడం లేదు. దీనివల్ల భూమిపై నివసించే సకల జీవరాసుల మనుగడ ప్రమాదంలోకి నెట్టబడుతుంది. తద్వారా జీవవైవిధ్యం తీవ్రంగాదెబ్బతింటున్నది. ఇంకా మిలియన్ల కొద్దీ సైనికులు, పౌరులు మరణించడం, వైకల్యానికి గురి కావడం చూస్తున్నాం. దాంతో ప్రజలు నిరాశ్రయులై కుటుంబాలకు కుటుంబాలు విడిపోయిమానసిక వేదనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారు. దాంతో వారి భవిష్యత్తు అంధకారం అవుతున్నది. ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు పూర్తిగాదెబ్బతినడంతో దేశాభివృద్ధి కుంటుపడుతుంది. ఇండ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, రవాణా వ్యవస్థ ధ్వంసం కావడంతో ప్రజాధనం వృధా అవుతున్నది. దేశ వనరులన్నీ ఆయుధాలు కొనుగోలుకే ఖర్చు కావడంతో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతున్నది. దాంతో సంబంధిత దేశాలు తీవ్ర దారిద్ర్యంలోకి కూరుకుపోతాయి. యుద్ధంలో అణ్వాయుధాలు ఉపయోగించడంతో తరతరాల వరకు భూమి నివాసయోగ్యం కాకుండాపోయే ప్రమాదముంది. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం 2010-20మధ్య కాలంలో ఉష్ణ మండల అరణ్యాలు అంతరించిన ప్రదేశాల్లో 43శాతంఅటవీ భూములు యుద్ధ ప్రభావ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ప్రపంచంలో విలువైన జీవవైవిధ్య సంపద ఉన్న 200 ప్రదేశాల్లో 90శాతం ప్రాంతాలపై యుద్ధాలు, సాయుధ ఘర్షణలే తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే కర్బన ఉద్గారాల్లో 5.5శాతం సైనిక కార్యకలాపాలే కారణమని యు.ఎన్.ఒ అంచనా వేసింది. ఇజ్రాయిల్ హమాస్ పోరువల్ల గాజాలో 95శాతం నీటివనరులు కలుషితమయ్యాయి. ఇలాంటి గణాంకాలు ఎన్నో ఉదాహరణగా ఇవ్వొచ్చు. ఐతే యుద్ధాలవల్ల లాభం పొందేవాళ్ళున్నారా? అనే ప్రశ్నకు జవాబుగా, ఆయుధ తయారీ కంపెనీలు లాభపడడం, చిన్న చిన్నదేశాల చమురు తయారీ కేంద్రాలపై సామ్రాజ్యవాదులు ఆధిపత్యం చెలాయించడం, చమురు ఉత్పత్తిబేరల్ రేట్లు గణనీయంగా పెంచి అమ్ముకోవడం, యుద్ధవిజేతలు సరిహద్దు భూభాగాలలోకి చొచ్చుకుపోవడం, సహజవనరులను ఆక్రమించుకోవడం, ఇవన్నీ ఒకటికొకటి వచ్చిచేరతాయి. ఐతే ఇది మొత్తం సమాజానికి ఉపయోగపడేదికాదు. కాబట్టి ఇలాంటి

# నిధుల్లేని పంచాయతీలతో అభివృద్ధి సాధ్యమా?



ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం అనేది కేవలం ఒక తేదీ కాదు. ఇది భారత ప్రజాస్వామ్యానికి నిజమైన మూలాధారమైన గ్రామ పాలన వ్యవస్థను గుర్తు చేసే రోజు. దేశ అభివృద్ధి నగరాల్లో మాత్రమే కాదు, గ్రామాల్లోనే నిజమైన బలాన్ని పొందుతుంది అన్న సత్యాన్ని ఈ రోజు మళ్లీ మన ముందుకు తెస్తుంది. 'గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు' అన్న మహాత్మా గాంధీ మాటలు ఇప్పటికీ ఎంత ప్రాసంగికమో ఈ సందర్భం మనకు స్పష్టంగా చూపిస్తుంది. భారతదేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ 1992లో 73వ రాజ్యాంగ సవరణతో బలమైన స్థాయికి చేరింది. గ్రామస్థాయిలో ప్రజలకు పాలనలో భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ వ్యవస్థ రూపుదిద్దుకుంది. సర్పంచ్ నుండి జిల్లా పరిషత్ వరకు మూడు స్థాయిల్లో ప్రజా ప్రతినిధులు ఎన్నికవుతూ, గ్రామ సమస్యలకు గ్రామంలోనే పరిష్కారం చూపే విధానంఅమలులోకి వచ్చింది. ఇది ప్రజాస్వామ్యాన్ని 'బాల్కనీ నుంచి బాటలోకి' తీసుకువచ్చిన పెద్ద మార్పుగా చెప్పవచ్చు. అయితే, నేటి పరిస్థితులు చూస్తే ఈ వ్యవస్థ తన అసలు లక్ష్యానికి ఎంతవరకు చేరుకుందన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అనేక గ్రామాల్లో పంచాయతీలు ఇంకా నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడుతున్నాయి. నిర్ణయాధికారం పూర్తిగా స్థానిక సంస్థల చేతిలో లేకపోవడం, రాజకీయ జోక్యం, అభివృద్ధి పనుల్లో పారదర్శకత లోపం వంటి సమస్యలు గ్రామ పాలనను కొంత మేర బలహీనపరుస్తున్నాయి. మరోవైపు, సానుకూల మార్పులు కూడా కనిపిస్తున్నాయి. డిజిటల్ ఇండియా కార్యక్రమం వల్ల గ్రామ పంచాయతీల్లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభమయ్యాయి. జనన, మరణ ధృవపత్రాలు, ఆస్తి పన్ను చెల్లింపులు వంటి సేవలు గ్రామస్థాయిలోనే అందుబాటులోకి రావడం ప్రజలకు పెద్ద ఉపశమనం. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు




చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నాయి. ప్రత్యేకంగా మహిళల భాగస్వామ్యం పంచాయతీ రాజ్ వ్యవస్థలో గణనీయంగా పెరిగింది. మహిళా రిజర్వేషన్ల కారణంగా అనేక గ్రామాల్లో మహిళలు సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా బాధ్యతలు తీసుకుంటున్నారు. ఇదిగ్రామపాలనలో కొత్త దృక్పథాన్ని తీసుకువచ్చింది. కానీ కొన్ని చోట్ల 'ప్రాక్సీ పాలన" సమస్య ఇంకా కొనసాగుతోంది. మహిళా ప్రతినిధుల స్థానంలో కుటుంబ సభ్యులు నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, నీరు, విద్యుత్ మాత్రమే కాదు. ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు కూడా సమానంగా అభివృద్ధి చెందాలి. కానీ ఇప్పటికీఅనేక గ్రామాల్లో ప్రాథమిక వైద్య సదుపాయాలు తక్కువగానే ఉన్నాయి. యువత ఉద్యోగాల కోసం పట్టణాలకు వలస వెళ్తుండటం గ్రామ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. ఇది గ్రామాలు బలపడాల్సిన అవసరాన్ని మరింత స్పష్టం చేస్తుంది. ఇక పంచాయతీ రాజ్‌వ్యవస్థను బలోపేతంచేయడానికి స్థానిక నాయకత్వం కీలకం. సర్పంచ్‌లు కేవలం పదవులుగా కాకుండా బాధ్యతగా వ్యవహరించాలి. గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజల అభిప్రాయాలను నిర్ణయాల్లో ప్రతిబింబించడం, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించడం ఇవన్నీ అత్యంత అవసరం. ప్రజల భాగస్వామ్యంలేకుండా గ్రామపాలన బలపడదు. ఓటు వేసిన తరువాత బాధ్యత ముగిసిపోదు. గ్రామ అభివృద్ధిలో ప్రతి పౌరుడు ఒక భాగస్వామి కావాలి. ప్రశ్నించడం, సూచించడం, పర్యవేక్షించడం ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని జీవం కలిగించే అంశాలు. నేటి టెక్నాలజీ యుగంలో గ్రామాలు కూడా స్మార్ట్ గ్రామాలుగా మారే అవకాశంఉంది. ఇంటర్నెట్, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ విద్యా వనరులు గ్రామాలకు చేరితే వలసల సమస్య తగ్గుతుంది. గ్రామాల్లోనే అవకాశాలు ఏర్పడితే దేశసమతుల అభివృద్ధి సాధ్యం అవు తుంది. పంచాయతీ రాజ్ వ్యవస్థ కేవలం ఒక పరిపాలనా నిర్మాణం కాదు. అది భారత ప్రజాస్వామ్యానికి మూలస్థంభం. గ్రామాలు బలపడితేనే దేశం బలపడుతుంది. గ్రామాల్లో పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం, సమర్థవంతమైన నాయకత్వం కలిస్తే'గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు' అనే

# అభివృద్ధి వెలుగుల్లోనూ మిగిలిన చీకట్లు!

తిప్పర్తి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత దశాబ్దంలో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాల్లో ప్రభుత్వం విశేష ప్రగతిని సాధించిందని అధికార వర్గాలు తరచూ పేర్కొంటున్నాయి. రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, నగరాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ వంటి రంగాల్లో రాష్ట్రం ముందంజలో ఉందనే అభిప్రాయం విస్తృతంగా ప్రచారం పొందుతోంది. ఈ మెరుగైన అభివృద్ధి చిత్రానికి వెనుక దాగిఉన్న అసమానతలు, ముఖ్యంగా అట్టడుగు వర్గాల జీవన పరిస్థితులు, ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. తెలంగాణలోమొత్తం కుటుంబాలలో సుమారు 13శాతం కుటుంబాలకు ఇప్పటికీ మరుగుదొడ్లు లేవు. ఇది కేవలం ఒక సౌకర్యం లోపం మాత్రమే కాదు, ఇది ప్రజల ఆరోగ్యానికి, గౌరవానికి, ముఖ్యంగా మహిళల భద్రతకు సంబంధించిన అంశం. ఓపెన్ డెఫికేషన్ సమస్య ఇంకా పూర్తిగా నిర్మూలించబడలేదని ఈ గణాంకం తెలియజేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉండడం గమనార్హం. ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేసినప్పటికీ, వాటి ఫలితాలు సమానంగా అందరికి చేరలేదనే విషయం స్పష్టమవుతోంది. అదే విధంగా, రాష్ట్రంలో 6.56 లక్షల కుటుంబాలకు, అంటే దాదాపు 5.8 శాతం కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం లేదు. విద్యుత్ లేకపోవడం అనేది కేవలం దీపం వెలగకపోవడమే కాదు, ఇది విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలపై నేరుగా ప్రభావం చూపుతుంది. విద్యుత్ లేకుండా పిల్లలు చదువు కొనసాగించడం కష్టతరం అవుతుంది. చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు కూడా తగ్గిపోతాయి. ఇంకా ఆందోళన కలిగించే అంశం తాగునీటి సమస్య. రాష్ట్రంలోని 21.2 శాతం కుటుంబాలకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో లేదు. ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు. నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు, పిల్లల పోషకాహార లోపం వంటి సమస్యలు ఈ లోపం వల్ల మరింత పెరుగుతాయి. మిషన్ భగీరథ వంటి భారీ పథకాలు అమలులో ఉన్నప్పటికీ, వాటి లాభాలు ప్రతి ఇంటికి చేరడం లేదనే అనుమానం కలుగుతోంది. ఆర్థిక పరిస్థితుల విషయానికి వస్తే, సుమారు 6.8 శాతం కుటుంబాలు అప్పులు



కోసం ఇంకా మని లెండర్లపై ఆధారపడుతున్నాయి. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఇంకా అనధికార రుణ వ్యవస్థ బలంగా కొనసాగుతోందని సూచిస్తుంది. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, అట్టడుగు వర్గాలకు అవి సులభంగా చేరడం లేదనే విషయం దీనివల్ల తెలుస్తోంది. ఇంకా 7శాతం కుటుంబాలు వివాహాలు లేదా వైద్య అవసరాల కోసం అప్పులు తీసుకుంటున్నాయి. ఇది సామాజిక ఒత్తిళ్లు, ఆరోగ్య ఖర్చులు కుటుంబాలపై ఎంత భారంగా ఉన్నాయో తెలియజేస్తోంది. ఇంటి పరిస్థితులు కూడా అసమానతలను ప్రతిబింబిస్తున్నాయి. రాష్ట్రంలోని 63.5 శాతం కుటుంబాలు రెండు గదులు లేదా అంతకంటే తక్కువ గదులు ఉన్న ఇళ్లలో నివసిస్తున్నాయి. కేవలం 27.5 శాతం కుటుంబాలు మాత్రమే మూడు లేదా అంతకంటే ఎక్కువ గదులు ఉన్న ఇళ్లలో నివసిస్తున్నాయి. ఇది జీవన ప్రమాణాల్లోని తేడాలను స్పష్టంగా చూపిస్తుంది. పెద్ద కుటుంబాలు చిన్నఇళ్లలో నివసించడంవల్ల ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత గోప్యత లోపం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ అన్ని సమస్యలలో ముఖ్యంగా ప్రభావితమవుతున్నవారు ఎస్సీలు, ఎస్టీలు, ఇతర అట్టడుగు వర్గాల ప్రజలు. ఆధునిక సమాజంలో అవసరమైన మౌలిక వసతులు వీరికి ఇంకా అందుబాటులో లేవు. అభివృద్ధి ఫలాలు సమానంగా పంచబడకపోవడం వల్ల ఈ వర్గాలు మరింత వెనుకబడుతున్నాయి. ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్ సమాజానికి చెందిన కుటుంబాలు మరింత తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సమాజంలో అంగీకారం లేకపోవడం, ఉపాధి అవకాశాల కొరత, నివాస స్థలాల లోపం వంటి సమస్యలు వీరిని మరింత పేదరికంలోకి నెట్టేస్తున్నాయి. అభివృద్ధి అనేది కేవలం జిడిపి వృద్ధి లేదా భారీ ప్రాజెక్టుల నిర్మాణం మాత్రమే కాదు. అది ప్రతి కుటుంబం జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో కొలవాలి. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులుఅందించకపోతే, ఆ అభివృద్ధి అసంపూర్ణంగానే మిగులుతుంది. మౌలిక వసతుల పంపిణీలో ప్రాంతీయ, సామాజిక అసమానతలను తగ్గించాలి. అట్టడుగు వర్గాలకు ప్రత్యేకంగా లక్ష్యంగా పెట్టుకుని పథకాలు రూపొందించాలి. బ్యాంకింగ్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తరించాలి. ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలు అందరికీ సమానంగా చేరేలా చర్యలు తీసు కోవాలి. మొత్తానికి తెలంగాణ అభివృద్ధి కథలో ఇంకా పూర్తి కాని అధ్యాయాలు ఉన్నాయి. ఆ అధ్యా యాలు అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాల మెరుగుదల తోనే పూర్తవుతాయి.



# మే 4న స్వీట్లు పంచుతాం

## బెంగాల్ ఎన్నికల్లో బిజెపిదే విజయం

### రెండో విడత ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**కోల్‌కత్తా, ఏప్రిల్ 23:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు తమదేనని ప్రధాని నరేంద్రమోదీ ధీమా వ్యక్తంచేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడగా తాము స్వీట్లు పంచుతామని చెప్పారు. బెంగాల్‌లో రెండు విడతల ఎన్నికల పోలింగ్‌లో భాగంగా ఇవాళ తొలి విడత పోలింగ్ జరుగుతోంది. ఈ నెల 29న రెండో విడత పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో రెండో విడత పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రధాని ప్రచారం చేస్తున్నారు. ఇవాళ నదియా జిల్లా లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీపై ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ భారీగా జరిగిన ప్రాంతాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని అన్నారు. ఈసారి భారీగా పోలింగ్ జరుగుతున్నదని, బీజేపీ గెలుపు ఖాయమని చెప్పారు. మే 4న బీజేపీ చరిత్ర సృష్టించనుందని అన్నారు. ఆ తర్వాత రాష్ట్రమంతటా మిఠాయిలు పంచి వేడుక చేసుకుంటామని సభకు వచ్చిన జనాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మమతా బెనర్జీని ఓటర్లు సాగనంపబోతున్నారని అన్నారు. మే 4న ఎన్నికల ఫలితాల తర్వాత స్వీట్లతోపాటు ఝాల్‌ముడి కూడా పంచుతామని ప్రధాని అన్నారు. బెంగాల్‌లో నేను ఝాల్‌ముడి తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఎన్నికల ప్రచార సభకు బెంగాల్ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీఎంసీ, కాంగ్రెస్ కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్‌ను అడ్డుకున్న టీఎంసీకి శిక్ష విధించాలని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తున్న ఈసీకి అభినందనలని మోదీ పేర్కొన్నారు. బెంగాల్‌లో టీఎంసీ జంగిల్ రాజ్ ముగిస్తున్నాం. మమత పాలనలో ఫ్యాక్టరీలు మూతపడ్డాయి.

మమత చేసిన దుర్మార్గాలపై విచారణ చేస్తాం. బెంగాల్‌లోకి చొరబాటు దారులను టీఎంసీ ప్రోత్సహిస్తుంది. సరిహద్దు భద్రతను, ప్రమాదంలో పడేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీఎంసీ అవినీతిని కక్కిస్తా అని మోదీ అన్నారు. మలివిడత పోలింగ్ కోసం ఈనెల 29న ఓటింగ్ జరుగుతుంది. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ బెంగాల్‌లో పర్యటించారు. ఈ ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

**ప్రజలు మమతను బెనర్జీని తుడిచిపెట్టేస్తారు:సువేందు**

పశ్చిమబెంగాల్ ప్రజలు మమత బెనర్జీని తుడిచిపెట్టేస్తారని ఆ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, బీజేపీ నేత సువేందు అధికారి ధీమా వ్యక్తం చేసారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి మమతా బెనర్జి పోటీ చేస్తున్న భవానీపూర్, నందిగ్రామ్ రెండు నియోజకవర్గాల నుంచి బరిలో దిగారు. బెంగాల్ రెండు విడతల పోలింగ్‌లో భాగంగా ఇవాళ తొలివిడత పోలింగ్ జరుగుతోంది. ఈ నెల 29న రెండో విడత పోలింగ్ జరగనుంది. నందిగ్రామ్‌లో తొలి విడతలోనే పోలింగ్ జరుగుతోంది.

సువేందు అధికారి ఓటు నందిగ్రామ్‌లో ఉండటంతో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. ఇవాళ తాను పోలింగ్ కేంద్రం దగ్గరికి రాగానే ఓ వివాహిత మహిళ తనను సమీపించి ఏడ్చిందని, హిందువులను కాపాడాలని కోరిందని చెప్పారు. మళ్లీ మమతాబెనర్జీ అధికారంలోకి వస్తే నందిగ్రామ్ కూడా ముర్షిదాబాద్‌లా అవుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారన్నారు.

అదే విధంగా తాను 65 నుంచి70 ఏళ్ల వయస్సున్న ఓ వృద్ధురాలిని ఓటు ఎవరికి వేస్తున్నావని పలకరించానని, అందుకు ఆమె బదులిస్తూ మమత బెనర్జీకి గుణపాఠం చెబుతానని అన్నారని సువేందు తెలిపారు. ఈ ఎన్నికల్లో బెంగాలీ ప్రజలు మమతబెనర్జీని తుడిచిపెట్టేస్తారని అన్నారు.

# తమిళనాడు, బెంగాల్ పోలింగ్

## ఓటర్లకు స్వాగతం పలికిన రోబోలు



**వేలూరు, ఏప్రిల్ 23:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వేలూరు జిల్లాలో ఒక వినూత్న, ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. కొన్ని ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు రోబోలు స్వాగతం పలికాయి. టెక్నాలజీ, ప్రజాస్వామ్యం మేళవించిన ఈ ప్రయోగం ఓటర్లకు సరికొత్త అనుభూతిని అందించింది. వేలూరు జిల్లాలోని గుడియాట్టం, వేలూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టారు. గుడియాట్టంలోని ప్రభుత్వ మున్సిపల్ హయ్యర్ సెకండరీ పాఠశాల కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు ఆశ్చర్యపోయారు. అక్కడ చీరకట్టులో అలంకరించిన ఒక రోబో, చేతిలో పువ్వులు, చాక్లెట్లతో నిలబడి ఓటర్లను తమిళంలో మర్యాదపూర్వకంగా పలకరించింది. ఎండ తీవ్రత నుంచి ఎలా సురక్షితంగా ఉండాలో సూచనలు కూడా ఇచ్చింది. ఇదే తరహాలో వేలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రభుత్వ ముస్లిం హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన రోబో మరింత ప్రత్యేకం. ఇది తనలో అమర్చిన సెన్సర్ల సహాయంతో ఓటర్లకు షేక్‌హ్యాండ్ ఇచ్చి పలకరించింది. పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ముందు మొబైల్ ఫోన్లను నిర్దేశిత కౌంటర్లలో జమ చేయాలని స్పష్టమైన సూచనలు చేసింది ఈ రోబోలు కేవలం స్వాగతం పలకడానికే పరిమితం కాలేదు. ఓటర్లకు అవగాహన కల్పించడంలోనూ కీలక పాత్ర పోషించాయి. వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా వారి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ లైన్లను ఉపయోగించుకోవాలని నిరంతరం ప్రకటనలు చేశాయి. అలాగే, పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్ సౌకర్యం అందుబాటులో ఉందని కూడా తెలియజేశాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,427 పోలింగ్ కేంద్రాల్లో రెండింటిలో ఈ ప్రయోగాన్ని చేపట్టామని అధికారులు తెలిపారు. ఓటింగ్ ప్రక్రియను మరింత సులభతరం చేయడం, ప్రజలకు టెక్నాలజీని చేరువ చేయాలన్న లక్ష్యంతో ఎన్నికల అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## పోలింగ్ కేంద్రానికి నూతన వధూవరులు!

**కాంచీపురం, ఏప్రిల్ 23:** ఓటు హక్కు వినియోగంపై చాలా మంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న తరుణంలో ఓ నవ వరుడు ప్రజాస్వామ్యంపై తనకున్న బాధ్యతను చాటి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. పెళ్లి పీటల మీద నుంచి నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. ఈ స్ఫూర్తిదాయక ఘటన తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో చోటుచేసుకుంది. కాంచీపురం జిల్లాకు చెందిన ఓ యువకుడికి ఈరోజే వివాహం జరిగింది. పెళ్లి తంతు పూర్తయిన వెంటనే, అతను తన నవ వధువుతో కలిసి సమీపంలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్నాడు. పెళ్లి దుస్తుల్లోనే క్యూలో నిల్చొని ఓటు వేశాడు. వ్యక్తిగత వేడుక ఎంత ముఖ్యమో, దేశ పౌరుడిగా ప్రజాస్వామ్య బాధ్యత కూడా అంతే ముఖ్యమని అతను నిరూపించాడు. ఈ రోజుల్లో పార్టీలు, సినిమాలు వంటి సాకులతో యువత ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నారని విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఈ పెళ్లికొడుకు చూపిన చొరవను పలువురు అభినందించారు. పోలింగ్ కేంద్రంలోని అధికారులు, సిబ్బంది అతడిని చూసి శభాష్ అని ప్రశంసించారు. ఈ ఘటనతో పెళ్లికి వచ్చిన బంధుమిత్రులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

## ఓటర్ల కంటే ముందే వచ్చిన ఏనుగు!

**ఝార్‌గ్రామ్, ఏప్రిల్ 23:** పశ్చిమ బెంగాల్‌లోని జార్‌గ్రామ్ అడవుల్లో రామ్‌లాల్ ఏనుగు అంటే అందరికీ సుపరిచతమే. గురువారం ఆ ఐరావతం అందర్నీ విస్మయా నికి గురి చేసింది. ఓటర్ల కన్నా ముందే పోలింగ్ బూత్ చేరుకుని అందరినీ పలకరించింది. గురువారం బెంగాల్‌లో తొలి విడత పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. జార్‌గ్రామ్‌లోని జిట్‌సోల్ ప్రైమరీ స్కూల్ వద్దకు రామ్‌లాల్ ఏనుగు వచ్చింది. తెల్లవారుజామున పోలింగ్ సిబ్బంది బూత్‌లో సెటిల్ అవుతున్న సమయంలో ఇంకా అక్కడికి పెద్దగా ఓటర్లు రాక ముందే రామ్‌లాల్ చేరుకున్నది. ఆ బూత్ ముందున్న ఎన్నికల వాహనాన్ని కూడా అది తనిఖీ చేసింది. అయితే ఓటింగ్ కోసం బూత్‌కు వచ్చే ఓటర్లు అంతా రామ్‌లాల్‌ను చూసి షాకయ్యారు. జంగల్‌మహల్ అడవుల్లో తిరిగే రామ్‌లాల్ తెల్లవారగానే పోలింగ్ బూత్ వద్దకు రావడంతో కొంత ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న లోధాశులి అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని ఆ టస్కర్‌ను సైలెంట్‌గా పంపించేశారు.

రామ్‌లాల్ ఏనుగు అక్కడ నుంచి వెళ్లిపోగానే మళ్లీ పోలింగ్ సజావుగా సాగింది. జంగల్‌మహల్ ఏరియాలో ఏనుగుల సంచారం ఎక్కువే. ఆ సమస్యను గుర్తించే అధికారులు వివిధ రకాల ఏర్పాట్లు చేశారు. ఎలిఫెంట్ ట్రాకర్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఐరావత్ వెహికల్ సర్వీస్ కూడా సిద్ధం చేశారు. ఇక రామ్‌లాల్ ఏనుగు స్థానికులకు సుపరిచితమే.

# అమెరికాను వదిలేస్తాం!

### 40శాతం అమెరికన్ భారతీయుల్లో పెరుగుతున్న విముఖత

**వాషింగ్టన్, ఏప్రిల్ 23:** చాలామంది భారతీయులకు, నిన్నటి వరకు అమెరికా అంతిమ గమ్యస్థానంగా ఉండేది. కానీ ఇప్పుడు ఎంతోమంది మది నుంచి అమెరికా కల నెమ్మదిగా కనుమరుగవుతోంది. అమెరికాలో స్థిరపడాలని కలలు కనేవారి సంఖ్య క్రమేపీ తగ్గుముఖం పడుతోంది. అక్రమవలసల కట్టడిపేరుతో హోంల్యాండ్ సెక్యూరిటీ అధికారుల కఠిన కార్యాచరణమరింతగా అమెరికా పట్ల విముఖతను పెంచుతోంది. అంతర్జాతీయ సంస్థ కార్నెగీ ఎండోమెంట్ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం, భారతీయ అమెరికన్ సమాజంలో రోజురోజుకీ ఆందోళన పెరుగుతోంది. ఎంతోమంది ఇప్పుడు అమెరికాను విడిచి వెళ్లాలనుకుంటున్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక ఒత్తిళ్ల కారణంగా 40 శాతం మంది భారతీయ అమెరికన్లు అగ్రరాజ్యం నుంచి శాశ్వతంగా వెళ్లిపోవాలని ఆలోచిస్తున్నారని సర్వేలో వెల్లడైంది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఆయన అనుసరిస్తున్న విధానాలు వలసదారులను ఇబ్బంది పెడుతున్నాయి. ముఖ్యంగా అమెరికా అమెరికన్లకు మాత్రమే అనే నినాదం పట్ల వారు ఆందోళన చెందుతున్నారు. అమెరికాలో జీవన విధానాలు, ట్రంప్ ప్రభుత్వం తీరుపై యూగోవ్‌తో కలిసి కార్నెగీ ఎండోమెంట్ నిర్వహించిన సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. వివిధ కారణాల వల్ల, ప్రతి 10 మందిలో నలుగురు భారతీయులు అమెరికాను వీడాలనుకుంటున్నారు. రాజకీయ అస్థిరత కారణంగా తాము వెళ్లాలనుకుంటున్న వారు 58 శాతం మంది ఉన్నారు. జీవన వ్యయం కారణంగా 54 శాతం, వ్యక్తిగత భద్రత ఆందోళనతో 41 శాతం మంది అమెరికాను వీడాలని భావిస్తున్నారు. రెండోసారి ట్రంప్ పాలనపై తాము అసంతృప్తితో ఉన్నట్లు 71 శాతం మంది తెలిపారు. 2024-25 గణాంకాల ప్రకారం, అమెరికాలో 54 లక్షల మందికి పైగా భారతీయులు ఉన్నారు. అమెరికాలో వీరి వాటా 1.5 శాతంగా ఉంది.

ట్రంప్ అధికారంలోకి రాకముందు నుంచే అమెరికాకు అక్రమ వలసలు తగ్గుముఖం పట్టాయని ఈ సర్వే తెలిపింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక చట్టబద్ధ వలసలు భారీగా తగ్గినట్లు ఈ సర్వే తెలిపింది. అత్యధికంగా హెచ్1బీ వీసాలపై ఈ ప్రభావం కనిపించింది. గత సంవత్సరంలో ఈ వీసాల జారీ 25 శాతం మేర తగ్గిందని తెలిపింది. లక్ష డాలర్ల ఫీజు అమల్లోకి వచ్చాక వీసాల కోసం కంపెనీల నుంచి పిటిషన్లు 87 శాతం తగ్గుముఖం పట్టినట్లు ఈ సర్వే తన నివేదికలో తెలిపింది.



# భారత్, చైనాలు నరక కూపాలు!

### ట్రంప్ ట్రూత్‌పోస్టులో వెళ్లగక్కిన విద్వేషం

**వాషింగ్టన్, ఏప్రిల్ 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. భారత్, చైనా వంటి దేశాలను నరక కూపాలు అని సంబోధిస్తూ, అక్కడి వలసదారులపై జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన ఒక పోస్టును ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో రీపోస్ట్ చేశారు. ఈ చర్యతో ఆయనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సావేజ్ రాసిన ఈ పోస్టులో అమెరికాలో పుట్టుకతో పౌరసత్వం కల్పించే చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరిచారు. భారత్, చైనా వంటి దేశాల నుంచి ప్రజలు గర్భంతో ఉన్న తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి పిల్లల్ని కంటున్నారని, తద్వారా ఆ పిల్లలు తక్షణమే అమెరికా పౌరులుగా మారుతున్నారని ఆయన ఆరోపించారు. ఇక్కడ పుట్టిన బిడ్డ తక్షణమే పౌరుడు అవుతాడు. ఆ తర్వాత వాళ్లు చైనా, భారత్ లేదా భూమిపై ఉన్న మరో నరక కూపం నుంచి తమ పూర్తి కుటుంబాన్ని ఇక్కడికి తీసుకొస్తారని సావేజ్ తన లేఖలో రాశారు. అంతటితో ఆగకుండా భారత్, చైనా నుంచి వచ్చిన వలసదారులను ల్యాప్‌టాప్‌లతో ఉన్న గ్యాంగ్‌స్టర్లని అభివర్ణించారు. ఈ దేశానికి మాఫియా కుటుంబాలు చేసిన నష్టం కంటే వీరే ఎక్కువ చేశారు. మన జెండాను అవమానించారు. మనల్ని దోచుకున్నారంటూ తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు. కాలిఫోర్నియాలోని టెక్ కంపెనీలలో భారతీయులు, చైనీయుల ఆధిపత్యం పెరిగిపోయిందని, శ్వేతజాతీయులకు ఉద్యోగాలు దొరకడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ట్రంప్ ఈ లేఖను పోస్ట్ చేయడానికి ఒక రోజు ముందు, అమెరికా మినహా ప్రపంచంలో ఏ దేశంలోనూ పుట్టుకతో పౌరసత్వం ఇచ్చే విధానం లేదని ఓ ఇంటర్వ్యూలో తప్పుడు ప్రకటన చేశారు. వాస్తవానికి అమెరికా పొరుగు దేశాలైన కెనడా, మెక్సికో సహా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 36 దేశాల్లో ఆ గడ్డపై పుట్టిన వారికి పౌరసత్వం కల్పించే విధానం అమల్లో ఉంది. ఇప్పుడు సావేజ్ రాసిన జాత్యహంకార లేఖను ట్రంప్ స్వయంగా పంచుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది.

## ముస్లిం అనుకుని సిక్కు మహిళను టార్గెట్ చేసా!

### కోర్టులో స్వయంగా వెల్లడించిన నిందితుడు - నేడు శిక్ష ఖరారు

**లండన్, ఏప్రిల్ 23:** ముస్లిం అనుకుని సిక్కు మహిళపై తాను లైంగిక దాడిచేసానని నిందితుడు స్వయంగా కోర్టులో అంగీకరించిన వైనం ఆశ్చర్యం కలిగించింది. ప్రస్తుతం బర్మింగ్‌హామ్ క్రౌన్ కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. ఆ కేసులో శుక్రవారం అతనికి శిక్షను ఖరారు చేయనున్నారు. అత్యాచారం చేసే క్రమంలో మహిళను బూతులు తిట్టాడు. ముస్లిం అనుకుని ఆమెను వేధించినట్లు అంగీకరించాడు. 2025 అక్టోబర్‌లో వాల్‌సాల్ ఏరియాలో దాడి ఘటన జరిగింది. అత్యాచారం, దొంగతనం, బెదిరింపులు, దాడికి పాల్పడినట్లు అతను ఒప్పుకున్నాడు. దాడి జరగడానికి ముందు బాధిత అమ్మాయికి, నిందితుడికి ఎటువంటి పరిచయం లేదని కోర్టు తేల్చింది. పనిప్రదేశం నుంచి బస్సు దిగి ఇంటికి వెళ్తున్న సమయంలో జాన్ ఆష్బీ ఆమెను వెంబడించాడు. ఓ కర్రతో అతను ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లో శబ్దం రావడంతో ఆ అమ్మాయి బాత్రూం డోర్ వేసుకున్నది. నిందితుడు జాన్ గట్టిగా ఆ డోర్‌ను నెట్టేసి లోపలికి ప్రవేశించాడు. రూమ్‌లో లైట్లు ఆర్పేసి తాను కేవలం సరదా కోసం ఇక్కడకు వచ్చినట్లు చెప్పాడు. ఆ తర్వాత కర్రతో ఆమెను కొట్టాడు. గొంతు నలిమాడు.

బాత్‌టబ్‌లోకి నెట్టేశాడు. హాట్‌వాటర్‌ను ఆన్ చేశాడు. ఆ సమయంలో ఇస్లామోఫోబిక్ మాటలతో ఆ మహిళను తిట్టాడు. ముస్లిం అనుకుని ఆమెను తీవ్రంగా దుర్భాషలాడాడు.

## అధిక ఉష్ణోగ్రతలు మెదడుపైనా ప్రభావం..

### శాస్త్రీయ అధ్యయనంలో ఆసక్తికర అంశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** భారత్‌లో వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మాత్రమే కాదు. వాతావరణంలో అధికమవుతున్న తేమ, వేసవి తాపం ప్రాణాంతకంగా మారుతోంది. శరీరం తనను తాను చల్లబరుచుకునే సహజ ప్రక్రియకు తీవ్ర ఆటంకం కలిగిస్తోందని, ఈ స్థితిని అర్థం చేసుకోవడానికి వెట్‌బల్బ్ ఉష్ణోగ్రత అనే అంశంపై అవగాహన పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం పొడి వేడి మాత్రమే కాకుండా, అధిక తేమతో కూడిన వేడి కూడా ప్రమాదకరమని నేచర్ కమ్యూనికేషన్స్‌లో ప్రచురించిన 2026 నాటి తాజా పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. వెట్‌బల్బ్ ఉష్ణోగ్రత అంటే గాలిలోని వేడి, తేమ రెండింటినీ కలిపి కొలిచే ఒక పద్ధతి. చెమట పట్టడం ద్వారా మానవ శరీరం ఎంత సమర్థవంతంగా చల్లబడుతుందో ఇది సూచిస్తుంది. సాధారణ గాలి ఉష్ణోగ్రతలా కాకుండా, గాలిలోని తేమ ఆవిరి అవ్వడం ద్వారా చేరగల అత్యల్ప ఉష్ణోగ్రతను ఇది తెలియజేస్తుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు, చెమట పట్టే ప్రక్రియ సరిగా పనిచేయదు. దీనివల్ల శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడం చాలా కష్టమవుతుందని నరాల వైద్యనిపుణుడు డాక్టర్ గౌరవ్ బాత్రా వెల్లడించారు. గందరగోళం, తలనొప్పి, అయోమయం వంటివి మెదడుపై వేడి ప్రభావం చూపుతోందనడానికి తొలి సంకేతాలు. తీవ్రమైన సందర్భాల్లో మూర్ఛ రావడం లేదా కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంది. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి అధిక వెట్‌బల్బ్ ఉష్ణోగ్రతలు మరింత ప్రమాదకరం. గతంలో తలకు గాయాలైన వారు, బ్రెయిన్ సర్జరీ జరిగిన వారు, ఇంట్రాక్రానియల్ బ్లీడింగ్ సమస్యలు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇలాంటి వారిలో శరీర ఉష్ణోగ్రత కొద్దిగా పెరిగినా కపాలంలో ఒత్తిడి పెరిగి, మెదడుకు సెకండరీ గాయం అయ్యే ప్రమాదం ఎక్కువ" అని డాక్టర్ బాత్రా వివరించారు. అధిక వేడి వల్ల రక్తపోటులో మార్పులు, డీహైడ్రేషన్‌కు సంబంధించిన రక్తం గడ్డకట్టే సమస్యలు పెరిగి, బ్రెయిన్ స్ట్రోక్ వంటివి సంభవించే అవకాశం ఉంది.

అధిక తేమ ఉన్నప్పుడు డీహైడ్రేషన్ వేగంగా జరుగుతుంది. దీనివల్ల శరీరంలో రక్తం పరిమాణం తగ్గి, మెదడుతో సహా కీలక అవయవాలకు రక్త ప్రసరణ మందగిస్తుంది. ఈ కారణంగా ఆరోగ్యవంతుల్లో సైతం తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు. అందుకే వాతావరణంలో మార్పుల నేపథ్యంలో కేవలం ఉష్ణోగ్రతను మాత్రమే కాకుండా వెట్‌బల్బ్ ఉష్ణోగ్రతపై కూడా అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. తల తిరగడం, గందరగోళం, అధిక అలసట వంటి ప్రారంభ లక్షణాలను గుర్తించి, వెంటనే జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా తీవ్ర ప్రమాదాలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

### - సోషల్ మీడియాలో ఆ విడియోలు తొలగించాలని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మను విచారణ నుండి తప్పించాలని కేజ్రీవాల్, ఇతరులు కోరిన కోర్టు విచారణల వీడియోలు ఉన్న సోషల్ మీడియా పోస్టులను తొలగించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఎదుట జరుగుతున్న విచారణల వీడియోలను "అనధికారికంగా" రికార్డ్ చేసి, సోషల్ మీడియాలో ప్రచారం చేసినందుకు కేజ్రీవాల్, పార్టీలోని ఇతర నాయకులు, అలాగే జర్నలిస్ట్ రవిష్ కుమార్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్)పై కోర్టు ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది. కోర్టు ప్రొసీడింగ్స్‌కు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# మంటల్లో పశ్చిమాసియా

## హర్మూజ్ నుంచి తొలి ఆదాయం.. ఇరాన్ వెల్లడి



**టెహ్రాన్, ఏప్రిల్ 23:** హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల నుంచి ఇరాన్ తొలిసారిగా టోల్ వసూలు చేసింది. ఈ మేరకు ఇరాన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ హమీద్‌రెజా వెల్లడించారు. టోల్ మొత్తం తమ సెంట్రల్ బ్యాంక్ అకౌంట్‌లో జమ అయినట్లు ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే ఈ టోల్‌ను ఏ దేశపు నౌక నుంచి వసూలు చేశారనే దానిపై స్పష్టం లేదు. గతంలోనే ఇరాన్ టోల్ ప్రతిపాదనను తీసుకువచ్చింది. టోల్ నగదును తమ దేశ పునర్నిర్మాణం కోసం వినియోగిస్తామని కూడా పేర్కొంది. ఇరాన్ పెట్టిన కొత్త నిబంధనల ప్రకారం రుసుములు చెల్లిస్తున్న నౌకలను హర్మూజ్‌ను దాటేందుకు అనుమతిస్తోంది. తాజాగా ఒక ట్యాంకర్ జలసంధిని దాటడం కోసం 2 మిలియన్ డాలర్ల నగదు చెల్లించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే టెహ్రాన్ ఈ పన్ను వ్యవస్థను అధికారికం చేసిన సంగతి తెలిసిందే. నౌకల యజమానులు, అందులో ఉన్న సరకు, అవి చేరుకోవాల్సిన గమ్యస్థానాల గురించి పూర్తి సమాచారం టెహ్రాన్ అధికారులకు ముందే అందించాల్సి ఉంటుంది. సాధారణంగా ఒక బ్యారెట్ చమురుకు 1 డాలర్ టోల్ చెల్లించాలి. ఈ లెక్క ప్రకారం ఆ నౌకలో రెండు మిలియన్ బ్యారెళ్ల చమురు ఉంటే.. రెండు మిలియన్ డాలర్లు చెల్లించాల్సి వుంది. ఈ నగదును చైనీస్ యువాన్, క్రిప్టో కరెన్సీ రూపంలోనే అనుమతిస్తారు. ఒకసారి నౌకలకు సంబంధించిన టోల్ చెల్లింపులు పూర్తయ్యాక ఇరాన్ దక్షిణ తీర ప్రాంతాల నుంచి ఐఆర్‌జిసి నౌకలు వాటికి రక్షణగా వెళ్తాయని సమాచారం.

## ఇరాన్ అమెరికన్లు వెంటనే దేశం వీడి వచ్చేయాలి

### అమెరికా పౌరులకు ట్రంప్ సర్కార్ అలర్ట్

**టెహ్రాన్, ఏప్రిల్ 23:** ఇరాన్‌లో ఉన్న తమ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని అమెరికా ప్రభుత్వం తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్ తన గగనతలాన్ని పాక్షికంగా తెరిచిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ ఈ సూచన చేసింది. సోషల్ మీడియాలో ఈ మేరకు ఓ సందేశం విడుదల చేసింది. స్థానిక మీడియాను నిరంతరం గమనిస్తూ ఉండాలని, విమానాల సమాచారం కోసం కమర్షియల్ ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని అమెరికా పౌరులకు సూచించింది. విమానాలతో పాటు అర్మేనియా, అజర్‌బైజాన్, టర్కీ, తుర్క్‌మెనిస్థాన్ దేశాలకు భూమార్గం ద్వారా కూడా ఇరాన్‌ను వీడవచ్చని తెలిపింది. అయితే, ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్, పాకిస్థాన్‌ఇరాన్ సరిహద్దు ప్రాంతాలకు మాత్రం ప్రయాణించవద్దని స్పష్టం చేసింది. జిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం ఫిబ్రవరి 28న అమెరికా ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు జరిపిన తర్వాత ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. ఇరాన్‌తో కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే సైనిక దాడులను నిలిపివేసినప్పటికీ, ఆర్థికంగా, సముద్ర మార్గంలో ఆంక్షలను మరింత తీవ్రతరం చేస్తున్నట్లు స్పష్టం చేసింది. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ మాట్లాడుతూ సైనిక దాడులపై కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, ఆపరేషన్ ఎకనామిక్ ఫ్యూరీ, నావికాదళ దిగ్బంధం కొనసాగుతున్నాయని తెలిపారు.

## హాలీవుడ్ సినిమాను తలపించిన హర్మూజ్‌లో ఐఆర్జీసి దాడి

**టెహ్రాన్, ఏప్రిల్ 23:** హోర్ముజ్ జలసంధి వద్ద నౌకలపై ఇరాన్ నిర్వహించిన దాడి తీరును ఇరాన్ ఐఆర్‌జీసీ విడియోలు విడుదలచేసింది. కార్గో నౌకలపై కాల్పులు జరిపి, ఆ నౌకల్ని ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ నావికా దళం అదుపులోకి తీసుకున్న తీరు మొత్తం వీడియోను ఇరాన్ విడుదల చేసింది. హోర్ముజ్‌లో మూడు వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడి చేసింది. మొదటగా నౌకలపై కాల్పులు జరిపింది. ఆ తర్వాత నౌకలోకి ప్రవేశించిన సైన్యం వాటిని తమ నియంత్రణలోకి తీసుకుంది. అక్రమంగా హోర్ముజ్ దాటేందుకు ప్రయత్నించినందునే తాము ఈ పని చేశామని ఇరాన్ సైన్యం ప్రకటించింది. నౌకను సైన్యం స్వాధీనం చేసుకున్న తీరు హాలీవుడ్ సినిమాను తలపిస్తున్నట్లు ఉంది. సాయుధులైన సైనికులు..

ముసుగులు ధరించి, పడవలో కార్గో షిప్ వద్దకు చేరుకున్నారు. ఆ తర్వాత నిచ్చెన సహాయంతో పడవలోకి చేరుకున్నారు. నౌకను స్వాధీనం చేసుకున్నారు.

# చైనీయులకు పర్యాటక వీసాలు పునరుద్ధరించిన భారత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** చైనీయులకు పర్యాటక వీసాలను భారత్ పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. గల్వాన్ ఘర్షణ తర్వాత ఐదేళ్లుగా భారత్, చైనా మధ్య పర్యాటక వీసాలు నిలిచిపోయాయి. కొద్దికాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఇందులో భాగంగానే పర్యాటక వీసాల పునరుద్ధరణకు భారత్ శ్రీకారం చుట్టింది. చైనా జాతీయులకు ఐదేళ్ల క్రితం నిలిచిపోయిన పర్యాటక వీసాలను పునరుద్ధరిస్తూ కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. పర్యాటక వీసాలపై కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే, చైనా, హాంకాంగ్ పౌరులకు పర్యాటక వీసాలు జారీ చేయడం కోసం ఈ మార్గదర్శకాలను విడుదల చేసిందని తెలుస్తోంది. దౌత్య సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి గత సంవత్సరం నుంచి ఆంక్షల సడలింపు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఇరుదేశాల ఒప్పందంతో విమానాల రాకపోకలను పునరుద్ధరించారు. కైలాస్ మానస సరోవర్ యాత్రను కూడా తిరిగి ప్రారంభించారు. 2020లో భారత్‌చైనా సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణలు జరిగాయి. అప్పటి నుంచి చైనా జాతీయులకు భారత్ టూరిస్ట్ వీసాల జారీని నిలిపేసింది. టూరిస్టు వీసాల జారీలో పొరుగుదేశంతో ఉన్న సంబంధాలను సాధారణస్థితికి తీసుకురావడమే భారత ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉన్నందున వాటిని పునరుద్ధరిస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. చైనా, హాంకాంగ్ పౌరులకు పర్యాటక వీసాలను జారీ చేయడం కోసం కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. దౌత్య సంబంధాలను మెరుగుపరుచుకొంది.

# యోగి నాయకత్వంలోనే ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికలు



### - రానున్న ఎన్నికల్లో మహిళా ఓటర్ల పాత్ర అత్యంత కీలకం

### - బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టీకరణ

**కోల్‌కతా, ఏప్రిల్ 23:** వచ్చే ఏడాది జరగబోయే ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలో మరో ప్రజాశీర్వాదం కోసం వెళ్తామని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వారసుడిగా యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ పేరు రాజకీయ వర్గాల్లో తీవ్ర జరుగుతున్న నేపథ్యంలో నబిన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. వచ్చే ఏడాది జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు? అనే ప్రశ్నకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. యోగి నాయకత్వంలోనే ఎన్నికల రణక్షేత్రంలోకి వెళతామని ఆయన స్పష్టం చేశారు. "ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథే మా ముఖచిత్రం. ప్రస్తుతం ఆయన నాయకత్వంలోనే ప్రభుత్వం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే మా సారథి" అని అన్నారు. 2017, 2022 విజయాల తర్వాత 2027లో కూడా ఘనవిజయం సాధించి యుపిలో బిజెపి హ్యాట్రిక్ సృష్టిస్తుంది" అని నితిన్ నబీన్ ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు నేరాలకు నిలయంగా ఉన్న యుపి, ఇప్పుడు ఎక్స్‌ప్రెస్ వేలు, శాంతి భద్ర తలు, పారిశ్రామికాభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పేర్కొన్నారు. మోడీ-యోగి 'డబుల్ ఇంజిన్' సర్కార్ చేసిన పనులే ఓట్లు తెస్తాయన్నారు.



గుడిమల్లం కుంబాభిషేకం తరువాత అనుగ్రహభాషణం చేస్తున్న పుష్పగిరి పీఠాధిపతి, పక్కన ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు, ఎమ్మెల్సీ, చైర్మన్‌లు

## గుడిమల్లంలో మహాకుంభాభిషేకం

### పుష్పగిరి పీఠాధిపతి విద్యానృసింహా భారతి పర్యవేక్షణలో నిర్వహణ

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మహాకుంబాభిషేకంతో భూమి, దేహం, కాలం గంగాఔషధంతో పవిత్రమై జీవుడి మనసు పరమాత్మమయ మౌతుందని సకల శుభాలు చేకూరుతాయని పుష్పగిరి మఠం పీఠాధిపతి శంకరాచార్య విద్యానృసింహ భారతి స్వామి అన్నారు. ఏర్పేడు మండలం గుడిమల్లం ఆలయ మహాకుంబాభిషేకం గురువారం ఉదయం పుష్పగిరి పీఠాధిపతి శంకరాచార్య విద్యానృసింహ భారతిస్వామి పర్యవేక్షణలో ఆయన చేతుల మీదుగా నిర్వహించారు. మహాకుంబాభిషేకంలో స్వామి అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఠాధిపతి భక్తుల నుద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ సృష్టిలో జలానికి మించిన ఔషధం లేదన్నారు. శివుడు అభిషేక ప్రియుడని ఇక్కడ వెలసిన పరశురామేశ్వరాలయంలో వెలసిన స్వామిని గంగాజలంతో అభిషేకిస్తే ఆ జలం గంగామృతం పరమేశ్వరుని చే ప్రసాదించిన అమృతంతో సమానమని వివరించారు. సర్వరోగాలకు వైద్యుడు పరమేశ్వరుడని ఆయనను అభిషేకించే జలం గంగామృతం అని భక్తులకు వివరించారు. మహాకుంబాభిషేకంలో శివాభిషేకంతో శివపార్వతుల అనుగ్రహంతో ఆవని సువర్ణాభారతావనిగా, దేహం వజ్రతుల్య ప్రకాశమయ్యే మనసు మరమాత్మతయయం అవుతుందని పీఠాధిపతి వివరించారు. భూమి దేహం కాలం గంగా ఔషధం, అమృతంతో పునీతమయ్యే మహా ఉత్సవమే కుంబాభిషేకం అన్నారు. 12 సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే మహాకుంబాభిషేకం 12ఏళ్ళలో పుట్టుకొచ్చే విలక్షణ కామ,వికృత కోరికలను తొలగింపజేసి గంగాభిషేకంతో పరమేశ్వర అమృతం జీవులను పరిరక్షిస్తుందని స్వామి భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, బొజ్జల బృందమ్మ, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, ట్రస్టు బోర్డు చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఇఒ రామచంద్రారెడ్డి, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, ఆర్‌డిఒ భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్న సేవలో ఎస్సీ కమీషన్ చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** అష్టాదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలక్షేత్రంను గురువారంనాడు ఎపి ఎస్సి కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఇఓ ఎం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనము వల్లించగా అర్చకస్వాములు తీర్ధప్రసాదములు అందజేసారు. ఆలయ ఈఓ శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసి, శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటంను బహూకరించారు.

## సంక్షేమ కార్యక్రమాలు పారదర్శకంగా అమలు

### • ఒంగోలులో పిఎం రహిత్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**ఒంగోలు కలెక్టరేట్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనపై రవాణా, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఒక మాస్టర్స్ విద్యార్థి ప్రమాదానికి గురైన ఘటనను ఉదాహరణగా పేర్కొంటూ ప్రస్తుత ప్రభుత్వం స్పందన ఎంత వేగంగా ఉందో వివరించారు. కేవలం ఏడురోజుల్లోనే రూ.1,50,000 నేరుగా బాధితుడి ఖాతాలో జమ చేసి చికిత్సకు సహాయం అందించామని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే సంక్షేమ కార్యక్రమాలు వేగంగా, పారదర్శకంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. ఈవీఎంలపై జగన్ ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. అదే ఈవీఎంల ద్వారా 2019లో అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పాలించిన జగన్, ఇప్పుడు ఓడిపోయిన తర్వాత వాటిపై ఆరోపణలు చేయడం విశ్వసనీయంగా లేదన్నారు. ప్రజలు ఇటువంటి వ్యాఖ్యలను నమ్మరని స్పష్టం చేశారు. జగన్ ప్రస్తుతం రాజకీయంగా ప్రాధాన్యం కోల్పోయిన వ్యక్తిగా మారారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంపై వ్యవస్థల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ పోలీసు, న్యాయ వ్యవస్థలు దెబ్బతిన్నాయని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా క్షీణించిందని విమర్శించారు. అన్ని శాఖలు ఒకే వ్యక్తి ఆధీనంలో పనిచేసే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ వ్యవస్థలను పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో కూడా గత ప్రభుత్వం విఫలమైందని మంత్రి అన్నారు. గుంటూరు మిర్చి రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని విమర్శించారు. దీనికి విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు టన్నుకు రూ.5 సబ్సిడీ ఇచ్చి సుమారు 9 లక్షల టన్నులకు మద్దతు ఇచ్చిందన్నారు. గతంలో మామిడి పంటలను రోడ్లపై పడేసి ట్రాక్టర్లతో తొక్కించిన ఘటనలను గుర్తుచేస్తూ రైతుల పట్ల నిర్లక్ష్యాన్ని విమర్శించారు. వరదల సమయంలో కూడా జగన్ కేవలం ప్రదర్శనకే పరిమితమయ్యారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలలో సానుకూల వాతావరణం నెలకొన్నదని మంత్రి తెలిపారు. జర్నలిస్టుల నుంచి వ్యాపారవేత్తల వరకు అందరూ ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని పేర్కొన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఈ సానుకూలతను కొనసాగించేలా నిర్ణయం తీసుకుంటారని అన్నారు. జగన్ చేపట్టే పాదయాత్రకు ప్రజల్లో ఆదరణ ఉండదని, తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని వ్యాఖ్యానించారు. రాయలసీమ ప్రాంతానికి గోదావరి నీటిని తీసుకువచ్చే ప్రణాళికపై ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నాలుగు నుంచి ఐదు నియోజకవర్గాల్లో రెండు లక్షల ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

పరిశ్రమల రంగంలో కూడా పురోగతి కనిపిస్తోందని పేర్కొంటూ, గతంలో పారిపోయిన పెట్టుబడిదారులు ఇప్పుడు అమరావతికి వస్తున్నారని తెలిపారు. హైవేల వెంట కొత్త పరిశ్రమలు స్థాపన జరుగుతుండటం ప్రస్తుత ప్రభుత్వంపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని సూచిస్తోందన్నారు. "బ్రాండ్ చంద్రబాబు"పై ఉన్న విశ్వాసం కారణంగా పరిశ్రమలు రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

## నాణ్యమైన సేవల దిశగా...

### • మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రవాణారంగంలో ప్రజలకు నాణ్యమైన సేవలందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ వాహన ఫిట్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసారు.ఈ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలందించే ప్రక్రియలో ఇక్కడ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో అతి పెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తికి వచ్చే భక్తుల సౌకర్యార్థం శివరాత్రి లోపల అన్ని హంగులతో కూడిన బస్‌స్టాండుతో పాటు రేణిగుంటలో ప్రాపర్ బస్‌షెల్లర్ ఏర్పాటు చేస్తామని మంత్రి వివరించారు. శ్రీకాళహస్తి-తిరుపతి మధ్య ఎసి బస్సులతో పాటు పాత బస్సులను రద్దు చేసి కొత్తగా సాంకేతిక పరిజ్ఞానంతో నడిపే ఎలక్ట్రికల్ బస్సులు నడపాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రతిపాదనపై మంత్రి సానుకూలంగా స్పదించారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసరాల్లో ప్రజల భద్రత తనకు ఎంతో ముఖ్యమన్నారు. నేడు యువత వాహనాలను జెట్ స్పీడ్‌తో నడుపుతున్నారని వారి వాహనాల కండిషన్‌ను పరిక్షించుటకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెటింగ్ కమిటి చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అందుబాటులో విస్తృత వైద్య సేవలు

### - అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో ప్రత్యేక వైద్య కేంద్రాలు





**తిరుమల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** గోవింద నామస్మరణలతో దేశం నలుమూలల నుండి తిరుమలకు శ్రీవారి దర్శనార్థం ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు విచ్చేస్తున్నారు. వేసవిలో భక్తుల ఆరోగ్య భద్రతపై టిటిడి ప్రత్యేక దృష్టి పెట్టింది. భక్తులకు వైద్య సహాయం అవసరమైనప్పుడు నిమిషాల్లో వైద్యం అందేలా విరివిగా వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసింది. తిరుమలలో మొత్తం 16 వైద్య కేంద్రాలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. ఇందులో అశ్వనీ ఆసుపత్రి ప్రధాన వైద్యశాల కాగా, దీనికి అనుబంధంగా అపోలో హార్ట్ సెంటర్ పనిచేస్తోంది. వీటితో పాటు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్మెంట్6 ఎదురుగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ పక్కన, కల్యాణకట్ట, ఏటీసీ సర్కిల్, పీఏసీ5, శ్రీవారి ఆలయం, అలిపిరి నడక మార్గంలోని 1500 మెట్టు, గాలి గోపురం, రద్దీ సమయంలో నారాయణగిరి షెడ్ల వద్ద ఉన్న వైద్య కేంద్రాల్లో 24శ్రీ7 భక్తులకు వైద్య సేవలు అందించబడతాయి. అదేవిధంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం, పీఏసీ2, అలిపిరి పాదాల మండపం, ఏడో మైలు, భాష్యకార్ల సన్నిధి, రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లో శిలాతోరణం, సేవా సదన్ వద్ద వైద్య కేంద్రాల్లో ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు వైద్య సేవలు అందించబడతాయి. శ్రీవారి మెట్టులోని 1200 మెట్టు వద్ద ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సేవలు అందించబడతాయి. బ్రహ్మోత్సవాల సమయంలో రామ్ భగీచా1, పాపవినాశనం వద్ద రెండు అదనపు వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతే కాకుండా మొబైల్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల ద్వారా భక్తులకు వైద్య సేవలు అందించడం జరుగుతోంది.

**అందుబాటులో 9 అంబులెన్సులు:** భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు తిరుమలలో మొత్తం 9 అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 3 అంబులెన్సులు టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తుండగా, ఐదు 108 అంబులెన్సులు, ఒక అపోలో అంబులెన్సు అందుబాటులో ఉన్నాయి. ఇందులో అశ్వనీ ఆసుపత్రి వద్ద 2 అంబులెన్సులు, ఒక అపోలో అంబులెన్సులు అందుబాటులో ఉండగా, వైకుంఠం క్యూ కాంప్లెక్స్2 వైద్య కేంద్రం ఒక అంబులెన్సు, శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న రామ్ భగీచా విశ్రాంతి గృహం వద్ద ఒక అంబులెన్సు, ఏటీసీ వద్ద ఒక అంబులెన్సు, అలిపిరి తనిఖీ కేంద్రం, రెండో ఘాట్ రోడ్డులోని లింకు రోడ్డు, మొదటి ఘాట్ రోడ్డులోని 35వ మలపు వద్ద ఒక్కో అంబులెన్సు అందుబాటులో ఉన్నాయి. అత్యవసరమైన వైద్య సహాయం అవసరమైన భక్తులను ముందుగా అశ్వనీ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తారు. మెరుగైన వైద్యం అవరమైన వారిని ఉచితంగా తిరుపతిలోని రుయా, బర్డ్, స్విమ్స్, ప్రభుత్వ మెటర్నటీ ఆసుపత్రులకు తరలించడం జరుగుతోంది. వీటికి అదనంగా బ్రహ్మోత్సవాలు, రథ సప్తమి వేడుకల సమయంలో వాహన సేవల వెనుక ఒక అంబులెన్సు, నారాయణగిరి షెడ్ల వద్ద ఒక అంబులెన్సును అదనంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**128 మంది సిబ్బందితో నిరంతరాయంగా వైద్య సేవలు:** తిరుమలలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 8 మంది డాక్టర్లు, 120 మంది పారా మెడికల్ సిబ్బందితో నిరంతరాయంగా వైద్య సేవలు అందించడం జరుగుతోంది. తిరుమలలోని అన్ని వైద్య కేంద్రాల్లో రోజుకు సగటున 2400 మంది భక్తులు వైద్య సేవలు పొందుతున్నారు.

## మదనపల్లెలో అమానుష ఘటన

### బిడ్డను ప్రసవించిన పదవ తరగతి విద్యార్థిని

### సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మైనర్ బాలిక గర్భం దాల్చిన అమానుష ఘటన గురువారం మదనపల్లెలో గురువారం వెలుగు చూసింది. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

మదనపల్లె పట్టణంకు చెందిన మైనర్ బాలిక పదవ తరగతి పూర్తిచేసి ఆ విద్యార్థినికి తండ్రి లేకపోవడంతో తల్లి కూలీనాలీ పదో తరగతి చదివించింది. మంత్రం ఏడాదిగా బాలిక ఇంట్లోనే ఉంటోంది. అయితే మైనర్ బాలిక గర్భం దాల్చడంతో గురువారం పురిటి నొప్పులు రావడంతో తల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లింది. పరీక్షి ంచిన వైద్యులు మైనర్ బాలిక కావడంతో తాము కాన్పు చేయమని, ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. దీంతో బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో ఇక్కడ వైద్యులు మైనర్ బాలికకు కాన్పుచేసి బిడ్డను వెలికి తీశారు.

కాగా ఈ విషయం పట్టణంలో దావణంలా వ్యాపించడంతో కలకలం రేపింది. సమాచారం అందుకున్న డీఎస్పీ పావని ఆస్పత్రికి వెళ్లి బాలిక, ఆమె తల్లి నుంచి వివరాలు సేకరించారు. ఇంతటి అఘాయిత్యానికి పాల్పడింది ఎవరో వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. సంఘటనకు సంబంధించి కేసు పెట్టడానికి బాలిక తల్లి ముందుకు రాకపోవడంతో ఐసిడిఎస్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మైనర్ బాలికను తల్లిని చేసిన కీచకుడిని కాపాడే కుట్ర జరుగుతోందని అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

బాలిక, ఆమె తల్లిని ఫిర్యాదు చేయనీయకుండా భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలుస్తోంది. అధికార, రాజకీయ పలుకుబడి ఉపయోగించి కేసును నీరుగార్చే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నట్లు సమాచారం. ఈ విషయమై డీఎస్పీ పావని ని వివరణ కోరగా కేసు నమోదు చేసి క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కూటమి అధినాయకుల ఆదేశాలు పాటించాలి

### ఎమ్మెల్సీ నాగబాబు



**యు.కొత్తపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** కూటమి అధినాయకుల ఆదేశాలు పాటిస్తూ విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో గురువారం ఆయన పర్యటించారు. పిఠాపురం సమీపంలో గోకులం గ్రాండ్ హోటల్లో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. నాయకులు, జనసైనికులు, వార్డు, గ్రామ, మండల ఇంచార్జ్‌లతో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో చిన్న చిన్న సమస్యలు ఫైవ్ మ్యాన్ కమిటీ సత్వరమే సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.

పెద్ద సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జనసైనికులు ఎమ్మెల్సీ నాగబాబును కోరారు. ఫైవ్ మెన్ కమిటీ సక్రమంగా పనిచేయడం లేదని ఓ కార్యకర్త అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇక్కడకు నేను వివాదాలు చేయడానికి రాలేదని, మీతో ప్రేమ పూర్వకంగా మాట్లాడటానికి మాత్రమే వచ్చానని ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు చిరునవ్వుతో బదులిచ్చారు.

### తిరుచానూరు పద్మావతీ ఆలయం వద్ద

## ప్రథమ చికిత్స కేంద్రం



**తిరుమల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తరహాలో తిరుచానూరుకు విచ్చేసే భక్తుల కోసం తిరుచానూరు పద్మావతీ అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స కేంద్రాన్ని గురువారం ప్రత్యేక పూజలతో టిటిడి ప్రారంభిం చింది. ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఆలయ సమీపం లోనే ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రథమ చికిత్స కేంద్రం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వైద్య సేవలు అందిస్తారు. ఈ కేంద్రం ద్వారా భక్తులకు, తిరుచానూరులో పనిచేసే సిబ్బందికి తక్షణ వైద్య సేవలు, ఫస్ట్ ఎయిడ్, సాధారణ చికిత్సలు అందిస్తారు. చిన్నపాటి అనారోగ్యాలు, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి, అవసరమైతే ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించే ముందు రోగులను స్థిరపరిచే సేవలు అందించనుంది.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అధికారులు, సీఎంవో డాక్టర్ బి. కుసుమకుమారి, వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పిజి మెడికల్ విద్యార్థుల పనిగంటలపై హైకోర్టులో పిల్

### - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాస్పత్రుల్లో పిజి మెడికల్ విద్యార్థులకు నిర్దేశించిన పని గంటలు మాత్రమే విధులు నిర్వహించేలా ఉత్తర్వులివ్వాలంటూ దాఖలైన పిల్‌ను హైకోర్టు విచారించింది. వైద్య విద్యార్థులు నిర్దేశిత పని గంటలకు మించి విధులు నిర్వర్తిస్తున్నారని, అత్యవసర పరిస్థితుల్లో మినహా మిగిలిన సమయాల్లో 8 గంటలే పనిచేసేలా ఉత్తర్వులివ్వాలన్న పిల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్య విద్య డైరెక్టర్, ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీలను ఆదేశించింది. విచారణను జూన్ 17కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన బెంచ్ ఆదేశించింది. గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యుడు ఆళ్లా వెంకటేశ్వర్లు ఈ పిల్ దాఖలు చేశారు. పిజి వైద్యులు 36 గంటలు కూడా పనిచేస్తున్నారని న్యాయవాది లకీ హరీష్ తెలిపారు. 12 గంటలు మించి పనిచేయడానికి వీల్లేదన్నారు.

## చంద్రబాబు, పవన్ తప్పు చేస్తున్నారు

### • సిపిఐ సీనియర్ నేత నారాయణ



**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు తమ ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం ఉందని సిపిఐ జాతీయ క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడు, సీనియర్ నేత నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం సీట్ల సంఖ్య పెరగడం వల్ల ప్రయోజనం ఉండదని, అది అభివృద్ధిని కుంటుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా ఒక ప్రకటన చేస్తూ ఎపి సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్ చరిత్ర క్షమించరాని నేరానికి పాల్పడుతున్నారన్నారు.

పునర్విభజన వల్ల పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కబడుతుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతలు గుర్తించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. దక్షిణాదిలో బిజెపికి ఆదరణ లేదన్న ఉద్దేశంతో, ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లను పెంచుకుని పార్లమెంట్‌లో ఏకపక్షంగా బిల్లులను ఆమోదించుకోవాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును సాకుగా చూపి, దాని వెనుక డీలిమిటేషన్‌ను తీసుకురావడం బిజెపి వేస్తున్న పెద్ద ఎత్తుగడ అని నారాయణ విమర్శించారు. మోడీ, అమిత్ షా వంటి నేతలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మద్దతు తెలపడం పులి మీద స్వారీ చేయడమేనని, ఇది భవిష్యత్తులో రాష్ట్రానికి ప్రమాదకరమని హెచ్చరించారు. రాజకీయ అవసరాల కోసం రాష్ట్ర

## విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటాం

### • కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత



**కడవ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో తొండూరు బిసి హాస్టల్‌కు చెందిన విద్యార్థి దుర్మరణం పాలవ్వడంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో ఉజ్వల భవిష్యతు కలిగిన విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వేంపల్లి మండల కేంద్రానికి చెందిన గురు ప్రణీత్ కుమార్(11) తొండూరు బిసి హాస్టల్ ఉంటూ ఆరో తరగతి చదువుతున్నాడన్నారు. వేసవి సెలవులు ఇవ్వడంతో, అదే హాస్టల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్నయ్య, తల్లితో కలిసి ఆటోలో సొంతూరు పయనమయ్యాడు. వాటర్ బాటిల్ కొని తిరిగి వస్తుండగా, టిప్పర్ లారీ గురు ప్రణీత్ కుమార్‌ను ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో బాలుడి కుడికాలు నుజ్జునుజ్జయిందన్నారు. విషయం తెలుసుకున్న బిసి సంక్షేమ శాఖాధికారులు కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యమందించిన వైద్యులు మెరుగైన వైద్యం వెల్లూరులోని రాయల్ ఆసుపత్రికి తరలించాలని సూచించారన్నారు. వైద్యుల సూచన మేరకు అంబులెన్స్‌లో తరలిస్తుండగా, మార్గం మధ్యలోనే విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగిన విద్యార్థి పసిప్రాయంలోనే మృతి చెందడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. తల్లి, అన్నయ్య కళ్లేదుటే ఘోరం జరగడం మరింత బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. బాధిత కుటుంబానికి వెన్నంటే ఉండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. వేసవి సెలవులకు ఇళ్లకు వెళుతున్న విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## వైసిపి నేతలవన్నీ శవరాజకీయాలు

**విజయవాడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజం కోసం మంచి చేసే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం ఇందుకు భిన్నంగా హంతకుల్ని రూపొందించే కర్మాగారం వైసిపి అంటూ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబసభ్యులను, జడ్జిలను కూడా బెదిరించాలని చూడటం జగన్‌కు అలవాటు అంటూ మండిపడ్డారు. జగన్ తరహాలోనే వైసిపి నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తండ్రి శవం పెట్టుకుని రాజకీయం చేయటం, బాబాయ్ గొడ్డలి పోటు ఘటనలను ఇప్పటికే చూశామని మంత్రి తెలిపారు. చంపటం, రౌడీలను, గూండాలను తయారు చేయటమే వైసిపి పనిగా పెట్టుకుందన్నారు మంత్రి. అనంత బాబును జగన్ నెత్తిన పెట్టుకోవటంతోనే దళితుడైన సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సైకో తనానికి పరాకాష్టగా అనంతబాబు వ్యవహారం ఉందన్నారు. సుబ్రహ్మణ్యం హత్య కేసు నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. గతంలో ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ ఇప్పుడు ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. జగన్ వల్ల బలయ్యేవారిలో బిసిలు, దళితులే ఎక్కువ మంది ఉన్నారని మంత్రి సవిత పేర్కొన్నారు. జగన్ వెనకేసుకురావడం ఆయన సైకోతనానికి పరాకాష్ఠ అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఎక్కువగా నష్టపోతున్నది బిసిలు, దళితులేనని ఆమె పేర్కొన్నారు. గతంలో విచారణలో కొంత ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. బాబాయ్ గొడ్డలిపోటు వంటి సంఘటనలను గుర్తు చేస్తూ, చంపడం, రౌడీలను ప్రోత్సహించడమే ఆ పార్టీ అజెండా అని విమర్శించారు.

## విచారణకు రాలేం

### - సిట్ అధికారులకు మాజీ కారుమూరి లేఖ



**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** సిట్ విచారణకు హాజరు కాలేమని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు కారుమూరి సునీల్ లేఖ రాశారు. తన భార్యకు అనారోగ్యంగా ఉందని, విచారణకు వచ్చేందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని లేఖలో కోరినట్లు సమాచారం. మద్యం రవాణా కేసులో నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ ఇవాళ విచారణకు హాజరుకావాలని గతంలో సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. లిక్కర్ ట్రాన్స్‌పోర్ట్ టెండర్ల అక్రమాల కేసులో నాగేశ్వరరావు, సునీల్ నిందితులుగా ఉన్నారు.

ఈ కేసు విచారణ గురువారం జరుగవలసి ఉండగా, హజరు కాలేమని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు, ఆయన కుమారుడు కారుమూరి సునీల్ సిట్ అధికారులకు లేఖ రాసారు.



# అలిపిరిలో గుక్కెడు నీళ్లేవీ గోవిందా!

## - జలప్రసాదం ప్లాంట్‌లో రానినీరు

**తిరుమల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యం తిరుమలకు విచ్చేస్తున్న భక్తులు తొలుత ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి టోల్‌గేట్ (తనిఖీ కేంద్రం) వద్ద భక్తులకు సరైన తాగునీటి సౌకర్యం లేకపోయింది. ఉన్న జలప్రసాదం ఆర్ఒ ప్లాంట్ మరమ్మతుకు గురై నీరురాకపోవడంతో భక్తులు దప్పికతో ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ప్లాస్టిక్ నీళ్ళసీసాలు తిరుమలకు అనుమతించడంలేదు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి వస్తున్న భక్తులు ప్లాస్టిక్ నీళ్ళ సీసాలు ఇక్కడే పడేయాల్సి వస్తోంది. తిరుమలకు అనుమతించడంలేదు. ఈ కారణంగా అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఉన్న జలప్రసాదం ట్యాంక్ కు నీటి సరఫరా నిలిచిపోవడంతో ఆర్వో తాగునీరు రాకపోవడంతో దప్పికతో అల్లాడుతున్నారు. టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు కోసం దిగిన యాత్రికులు తమ దాహార్తిని తీర్చుకోవడానికి జలప్రసాదం ప్లాంట్‌వద్దకు వెళితే నీళ్ళు రాకపోవడంతో వెనుదిరుగుతున్నారు. అసలే వేసవి సెగలు 40 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు భగలు మంటలు ఉన్న సందర్భం ఉపశమనం కలిగించే నీరు అందుబాటులో లేకపోతే భక్తులు అవస్థ పెంచుతుంది. సప్తగిరి టోల్ ప్లాజా వద్ద వెంటనే జలప్రసాదం ప్లాంట్ మరమ్మతుచేసి భక్తులకు తాగునీటిని అందించాలని కోరుతున్నారు.



# దోష నివారణకు దివ్య పుష్పయాగం

**తిరుపతి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతిలోని కోదండ రామస్వామి వారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తి పరవశంలో భక్తులు ఈ దివ్యోత్సవాన్ని దర్శించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ కోదండరామస్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు చేశారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఊంజల్ మండపంలో అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం ఘనంగా జరిగింది. తులసి, చామంతి, మల్లె, గన్నేరు, కనకాంబరాలు, రోజా, తామర, కలువ తదితర 12 రకాల పుష్పాలు, ఆరు రకాల ఆకులతో కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో స్వామివారికి యాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల భక్తులు ఈ పుష్పాలను భక్తి భావంతో విరాళంగా సమర్పించారు. పుష్పాల సుగంధంతో ఆలయం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాల్లో తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం ద్వారా సమస్త దోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు. పుష్పయాగం అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ నాగరత్న, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్ బాబు, హరికృష్ణ, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యం

## - ఎస్‌పిడిసిఎల్‌లో ముగ్గురు ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు

**తిరుపతి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్పిడిసిఎల్ పరిధిలోని కడప సర్కిల్, పులివెందుల డివిజన్ లో విద్యుత్ టవర్ల నిర్మాణ పనుల్లో ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శ్రీనివాసులు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.మురళీ కృష్ణలపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. అంతేగాక పనులను నిర్వహించిన ఎన్‌జెఆర్ కన్స్ట్రక్షన్స్ నుంచి 15.95 లక్షల రూపాయలు రికవరీ చేయాలని ఆదేశిస్తూ ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కడప సర్కిల్, పులివెందుల డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన సందర్భంలో వై.శ్రీనివాసులు (ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాయుడుపేట డివిజన్, తిరుపతి సర్కిల్), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన జె. శ్రీకాంత్ (ప్రస్తుతం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ సబ్‌డివిజన్, మైదుకూరు), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన ఎన్. మురళీ కృష్ణ (ప్రస్తుతం ఎఇఇ/ టెక్నికల్, కన్స్ట్రక్షన్ డివిజన్, అనంతపురం)లు కడప జిల్లా, పులివెందులలో రోడ్డు విస్తరణ కోసం చేపట్టిన పనుల్లో భాగంగా 11కెవి, ఎల్‌టి లైన్లను మార్చేందుకు వీలుగా జిఐ టవర్ల ఏర్పాటులో అవకతవకలు జరిగినట్లు రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ నివేదికలో పేర్కొన్నారు. టవర్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ ఆమోదించిన 3.198 మెట్రిక్ టన్నుల జిఐ టవర్లను వినియోగించాలనే సూచనలను విస్మరించి, తెలికైన 1.84 మెట్రిక్ టన్నుల జిఐ టవర్లను వినియోగించడం జరిగింది. ఈ మొత్తం పనుల్లో 13.58 మెట్రిక్ టన్నుల ఉక్కు వినియోగాన్ని తగ్గించి టవర్ల నిర్మాణాన్ని చేపట్టారు. అయినప్పటికీ పూర్తి బరువును కలిగిన టవర్లను నిర్మించినట్లు బిల్లులను రూపొందించి, బిల్లుల చెల్లింపునకు సిఫార్సు చేశారు. తద్వారా సంస్థకు రూ.15.95 లక్షలు నష్టం వాటిల్లినట్లు నివేదికలో పేర్కొన్నారు.

రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ నివేదిక ఆధారంగా ఈ పనుల్లో ప్రమేయం వున్న ముగ్గురు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిందిగా సిఫార్సు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీకాంత్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. మురళీ కృష్ణలపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా చార్జ్‌షీట్‌ను జారీ చేశారు. అంతేకాకుండా ఈ పనులను చేపట్టిన ఎన్ జెఆర్ కన్స్ట్రక్షన్స్ నుంచి రూ.15.95 లక్షలను రకవరీ చేయాల్సిందిగా ఆదేశిస్తూ సిఎండి ఉత్తర్వులు జారీ చేశారు.

# రెండు దశాబ్దాలుగా వంతెన కోసం అవస్థలు

- నాలుగు జిల్లాలు మారిన కార్యరూపం దాల్చని వైనం
- మన్యంలో పరిష్కారం కాని రహదారి సమస్యలు



**పోలవరం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** పోలవరం జిల్లాలోని చింతూరు మండలం ఏడుగురాళ్ళపల్లి గ్రామములోని జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్న వంతెన కూలిపోయి రెండు దాశాబ్దాలు అవుతుంది. అయినా ఆ వంతెన నిర్మాణం నేటికి కార్యరూపం దాల్చక ఆ ప్రాంతంలో నివసించే దాదాపు 30 గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎక్కడో మారుమూలన అయితే కాస్త కష్టం అయ్యింది ఏమో అనుకోవచ్చు. జాతీయ రహదారి యన్.హెచ్.30కు కూతవేటు దూరంలో ఏడురాళ్ళపల్లి గ్రామములోని సంతపాకలకు ఆనుకోని గంగానమ్మ కాలువ అనే చిన్నవాగు ప్రవహిస్తుంది. ఈ వాగుపై నిర్మంచిన వంతెన 2006లో సంభవించిన భారీ వర్షాలకు తెబ్బతిని వంతెనపై ఉన్న స్లాబు లేచిపోయి భారీ గొయ్యి ఎర్పడి ప్రమాద భరితంగా మారింది. చిన్న వాహనాలకు, ద్విచక్ర వాహనాలకు ప్రాణ సంకటంగా మారటంతో ఆ సమీపంలోని ఏడుగురాళ్లపల్లి ఏటపికి చెందిన కొంతరు పోలీసు అధికారులు కలగజేసుకొని మరో చోట నుండి పెద్ద స్లాబు ముక్కను జేసిబి సహాయంతో వంతెన వద్దకు తరలించి వంతెనపై ఏర్పడ్డ గొయ్యిపై వేసి తాత్కలిక ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. దాదాపు ఇది జరిగి 15సంవత్సరాలు దాటింది. ఆ మార్గం గుండా ధాన్యం లారీలు జాతీయ రహదారిపైకి రావాలంటె లారీ డ్రైవర్ల వెన్నులో వణుకు పుడుతుంది. అయినా వరి కోతలు పూర్తి అయిన తరువాత ఆ ప్రాంతంలో పండించిన వరితో పాటు మిగత ఉత్పత్తులు అన్ని ఆ వంతెన పై నుండి మాత్రమే బయటకు రావాలి. మరో మార్గం లేదు. 2006 వరదల తరువాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆ వంతెన నిర్మాణం మంజూరు అయినా కార్యరూపం దాల్చే సమయాన్ని రాష్ట్రం రెండు ముక్కలు అయ్యింది. ఖమ్మం జిల్లా నుండి ఏడుమండలాలను తూర్పుగోదావరి జిల్లాలో కలిపి వీటికి విలీన మండలాలు అనే పేరు పెట్టారు. ఏ ముహూర్తాన రాష్ట్ర విభజన చేశారో కాని ఖమ్మం జిల్లా నుండి విడిపోయి మొదట తూర్పుగోదావరి జిల్లాలో కల్సిన చింతూరు, ఏటపాక, కూనవరం, వి.ఆర్.పురం మండలాల పరిస్థితి పెనం మీదనుంచి పొయ్యిలో పడ్డటు ఉంది. ముందు తూర్పుగోదావరి జిల్లా అన్నారు. కాకినాడ జిల్లా కేంద్రం, తరువాత అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం, ఇప్పుడు పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రం. దాదాపు 15 ఏళ్ళు జిల్లాలు మారటానికే సరిపోయింది కాని మారుమూల గ్రామాల పరిస్థితి మరింత ఆ గమ్య గోచరంగా తయారైంది.

యన్.ఆర్.ఇ.జి.యస్‌లో మంజూరు అయినా అటవిశాఖ అభ్యంతరాలతో రహదారుల నిర్మాణం నిలిచిపోయింది అక్కడ ప్రజలు నరకం చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలవరం జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు నిధులను సమకూర్చి కనీస రహదారి సౌకర్యం, వంతెనల నిర్మాణానికి శ్రీకారం చుట్టి మన్యం ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేయాలని ఈ ప్రాంత ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# అగ్ర వర్ణాల్లో పేదరికాన్ని రూపుమాపుతాం: మంత్రి సవిత

**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థికంగా వెనుకబడి ఉన్న అగ్ర కులాల పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని మంత్రి ఎస్.సవిత తెలిపారు. వారి పేదరికాన్ని పారదోలేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రతికుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తలు తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ఈడబ్ల్యూఎస్ యువతకు ఎంఎస్‌ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు. తాడేపల్లిలో కమ్మ కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి సవిత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అందరికీ అందుబాటులో ఉండేలా ఒకే సముదాయంలో కమ్మ కార్పొరేషన్, పాలకమండలి సభ్యుల కార్యాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఏయే రంగాల్లో ఆర్థిక వృద్ధి లభిస్తుందో వాటిపై ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు అవగాహన సదస్సులు కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు గౌరవప్రద జీవనమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. 2029 నాటికి 20లక్షల ఉద్యోగా కల్పించి తీరుతామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ ఘనత అంతా సీఎం



చంద్రబాబుది, మంత్రి లోకేశ్ దేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. అంతకుముందు అర్చకుల వేదమంత్రోచ్చారణాల మధ్య కార్పొరేషన్ కార్యాలయాన్ని, చైర్మన్ ఛాంబర్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మయ్య చౌదరి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, వీరంకి వెంకట గురుమూర్తి, మల్లె ఈశ్వరరావు, ఆప్కాస్ చైర్మన్ రాంప్రసాద్, పలువురు డైరెక్టర్లు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన స్వీయ నమోదులో అంగన్వాడీ హెల్పర్‌కు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అభినందనలు

**తిరుపతి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గంలోని వడమాలపేట మండలం రామసముద్రం పంచాయతీలో జనగణన-2027లో భాగంగా స్వీయ నమోదు పూర్తి చేసిన అంగన్వాడీ హెల్పర్‌ను స్పెషల్ చీఫ్ సెక్రటరీ అభినందించారు. గురువారం ఉదయం వడమాలపేటలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర నోడల్ అధికారి జనగణన 2027 ఎస్ ఎస్ రావత్, తిరుపతి జిల్లా డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ నివాస్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. మే 1 నుండి 21 వరకు సెన్సెక్స్- 2027 నిర్వహణ, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న సెన్సెక్స్ 2027 ఫేజ్1లో భాగంగా ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్‌లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని రావత్ పేర్కొన్నారు. మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మ్యాపింగ్ చేసి వివరాలను స్పష్టంగా తెలుసుకొనేలా ఎన్యూమరేటర్, సూపర్వైజర్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆంఒ నరసింహులు, ఆర్డిఓ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# కోనసీమలో ఇరాన్ దౌత్యవేత్త

**మామిడికుదురు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఇరాన్ సుప్రీం లీడర్ షహీద్ అయతుల్లా అలీ ఖామెనాయి భారత ప్రతినిధి(ఇరాన్ దౌత్యవేత్త) ఆయతుల్లా డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గురువారం రాత్రి డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా నగరం గ్రామం చేరుకున్నారు. స్థానిక ముస్లింలు ఆయనకు పంజేషా వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగరం మంజిలే కర్బలాలో ఏర్పాటు చేసిన ఆయతుల్లాహ్ ఖమేనాయి సంస్మరణ సభ (యాదే షోహదా)లో పాల్గొని ప్రసంగించారు. అయతుల్లా డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ తన ప్రసంగంలో భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో భారత ప్రజలు చూపిన మద్దతును ఆయన ప్రశంసించారు.

అయన మాట్లాడుతూ, అయతుల్లా ఖామెనేయి షహాదత్ (వీరమరణం) పై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. భారత్, ఇరాన్ దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధాలను ప్రస్తావిస్తూ, ఈ రెండు దేశాలు ప్రాచీన నాగరికతలకు నిలయమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలు, అణచివేతలపై ప్రతి ఒక్కరూ గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వచ్చిన మోలానా సయ్యద్ తఖీ హైదర్, డాక్టర్ అబ్దుల్ మజీద్ పర్షియన్ ప్రసంగాన్ని ఉర్దూలోకి అనువదించారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ షియా ఉలమా బోర్డు అధ్యక్షులు మోలానా సయ్యద్ అబ్బాస్ బాఖరీ నిర్వాహకులుగా (యాంకర్) వ్యవహరించారు. అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. సభ అనంతరం, సుప్రీం లీడర్ ప్రతినిధి నగరం నుంచి మచిలీపట్నం పయనమయ్యారు.

# అధికారుల సమక్షంలో రైతు ఆత్మహత్యాయత్నం

- ఉరవకొండలో ప్రాథమిక చికిత్స, జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు
- ఉద్రికత్తల నడుమే భూమికి కొలతలు చేసి హద్దులు చూపిన అధికారులు

**ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** గత కొన్నేళ్లుగా వివాదం నడుస్తున్న భూమికి కొలతలు వేస్తున్న సమయంలో పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో భూమిపై తమకే హక్కు ఉందని చెబుతున్న రైతు మల్లికార్జున పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామంలోని ఉండబండ రస్తా పక్కనగల సర్వే నంబర్లు 313లోని 2.43 ఎకరాలు, 333-ఎ లోని 6.20 ఎకరాల భూమి విషయమై చాలా సంవత్సరాలుగా వివాదం నడుస్తుండగా భూమి తాము కొనగోలు చేశామని ఒకవర్గం, భూమి మాదేనని అగ్రిమెంట్లు కూడా రాసుకున్నామని చెబుతున్న మరొకవర్గం న్యాయం కోసం కోర్టును సైతం ఆశ్రయించినట్లు సమాచారం. ఈక్రమంలోనే పట్టాదారు అర్జీతో తహశీల్దార్ ఉత్తర్వుల మేరకు గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామక్రిష్ణ, విలేజ్ సర్వేయర్ జాహ్నవి బృందం సీఐ మహానంది, ఎస్ఐ జనార్ధననాయుడు పోలీసు సిబ్బంది బందోబస్తు మధ్య భూమికి కొలతలు వేయడానికి ఉపక్రమించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కోర్టులో కేసు నడుస్తున్న భూమికి కొలతలు వేయరాదని ఇది న్యాయం కాదని అడ్డుపడిన రైతు మల్లికార్జున తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేశాడు. దీంతో అక్కడ



ఆత్మహత్యా యత్నం చేసిన రైతు మల్లికార్జున

ఉద్రికత్తత నెలకొనగా రైతు కుటుంబీకుల అతన్ని ద్విచక్రవాహనంలో హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై 108 వాహనంలో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కాగా ఉద్రిక్తత నడుస్తుండగానే సదరు భూమిలో రెవెన్యూ అధికారులు కొలతలు పూర్తి చేసి అర్జీదారునికి

# భార్యను హతమార్చాడు



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని కొత్త మసీదు దగ్గర చాంద్ వీధిలో గురువారం దారుణం చోటుచేసుకుంది. కట్టుకున్న భర్తే కాలయముడై భార్య బండి పుష్ప (30)ను కత్తితో గొంతుకోసి దారుణంగా హతమార్చాడు. కుటుంబంలో భార్య, భర్తల కలహాల కారణంగానే ఈ హత్యజరిగినట్టు తెలుస్తోంది. హత్యచేసిన వెంటనే నిందితుడు బండి వెంకట చెన్నయ్య ఇంటి నుండి పరార్ అయ్యారు. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ డిఎస్పీ శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్లూస్ టీమ్ ద్వారా వివరాలు సేకరిస్తామని, త్వరలోనే నిందితుని పట్టుకొని చట్టానికి అప్పగిస్తామన్నారు. అలాగే ఏవరైనా భార్య భర్తల మధ్య సమస్యలుంటే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కేసు ద్వారా గానీ, ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా కానీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడరాదని ఆయన తెలిపారు.

# ఎస్సీ నియోజకవర్గంలో పెత్తందారుల పెత్తనమా?



**తిరుపతి హెల్త్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో పెత్తందారులు పెత్తనం చెలాయించడం, దానికి ప్రభుత్వ అధికారులు, పోలీసులు సైతం వారికే ప్రాముఖ్యత ఇవ్వడం ఏమిటని సత్యవేడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రశ్నించారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వ కార్యక్రమం జరిగినా తనకు ఇవ్వాల్సిన ప్రోటోకాల్ ఇవ్వకుండా అధికారులు అలాగే పోలీసులు శంకర్‌రెడ్డికి ఇవ్వడం ఇదెక్కడి విచిత్రమన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ప్రజా ప్రతినిధికి వారు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ మండిపడ్డారు. పార్టీ అధిష్టానం తనపై సమగ్ర విచారణ చేస్తే తాను ఎలాంటి వాడినని అర్థమవుతుందన్నారు.

# విశాఖలోని శాంక్చమ్ రెస్టో బార్ కూల్చేయండి

**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** శాంక్చమ్ రెస్టో బార్‌ను కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మూడు వారాల్లోగా జీవీఎంసీ చర్యలు చేపట్టాలని ఉత్తర్వులు ఇచ్చింది. తొట్లకొండ వద్ద నిబంధనలు ఉల్లంఘించిన శాంక్చమ్ రెస్టో బార్ నిర్మించారని విశాఖ ఫిష్ డ్రై ఉమెన్ కోపరేటివ్ సొసైటీ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది.

# ప్రియుడితో కలిసి భర్తకు స్పాట్

- రాజుపాలెంలోని రౌడీషీటర్ వినయ్‌తో మంతనాలు
- హిందూపురం ముఠాతో కలిసి భర్తను చంపేందుకు కుట్ర
- బంగారు విక్రయించి సొమ్ము సిద్ధం చేసిన వైనం
- పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు




శిల్పారెడ్డి సుధీర్

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మూడు ముళ్లు వేసి తాళి కట్టిన భర్తనే చంపేందుకు భార్యతో పాటు ఆమె ప్రియుడిని ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో భర్త ఈశ్వర్‌రెడ్డి ప్రాణాలు కాపాడగలిగారు ప్రొద్దుటూరు పోలీసులు. వివరాల్లోకి వెళ్తే.. ప్రొద్దుటూరు మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన ఈశ్వర్‌రెడ్డి అనే వ్యక్తికి కురాకు శిల్పారెడ్డితో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈశ్వర్‌రెడ్డి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్యాభర్తల మధ్య గత కొంత కాలంగా విభేధాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భార్య శిల్పారెడ్డి అనారోగ్యంగా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లింది. అక్కడ పనిచేస్తున్న జమ్మలమడుగుకు చెందిన అటెండర్ సుధీర్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఈశ్వర్‌రెడ్డి తన భార్యను తీవ్రంగా మందలించినట్లు తెలుస్తోంది. శిల్పారెడ్డి తన వద్ద ఉన్న బంగారును అమ్మి భర్తను హత్య చేసేందుకు ప్రియుడితో కలిసి కుట్ర పన్నింది. సుధీర్‌కు రాజుపాలెం మండలంలో రౌడీషీటర్‌గా ఉన్న వినోద్ స్నేహితుడు కావడంతో అతనితో కలిసి హత్యకు కుట్ర పన్నాడు. హిందూపురంలోని ముఠా లిల్లీ గ్యాంగ్‌తో కలిసి రూ.10లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. శిల్పారెడ్డి భర్త ఈశ్వర్‌రెడ్డిని ఎలాగైనా హత్య చేసేందుకు ప్రణాళిక రూపొందించుకొని సిద్దమయ్యారు. ఈ విషయం ప్రొద్దుటూరు వన్‌టౌన్ ఎస్సై శ్రీనివాసులకు తెలియడంతో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి హత్యకు కుట్ర పన్ని వారి కోసం వేట మొదలుపెట్టారు. రాజుపాలెం పోలీసులు రౌడీషీటర్ వినోద్‌ను అదుపులోకి తీసుకోగా హిందూపురం ముఠాతో పాటు ఈశ్వర్‌రెడ్డి భార్య శిల్పారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయడంతో భర్త ఈశ్వర్‌రెడ్డిని హత్య చేసేందుకు శిల్పారెడ్డి, ప్రియుడు సుధీర్‌తో కలిసి రాజుపాలెం నివాసి సుదధీర్‌తో కలిసి హిందూపురం ముఠా కథ అంతా వెలుగులోకి వచ్చింది. భర్త ఫిర్యాదు మేరకు భార్య శిల్పారెడ్డి, ప్రియుడు సుధీర్‌లపై హత్యా యత్నం కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పోలీసుల అదుపులో ఉన్న నిందితులను విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వ్యక్తి ఇచ్చిన సమాచం మేరకు హత్య కుట్రను పోలీసులు భగ్నం చేయడంతో ఓ ప్రాణాన్ని కాపాడడానికి పోలీసులు చేసిన కృషిని అందరూ అభినందిస్తున్నారు.

# పూడి శ్రీహరి అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు

**విజయవాడ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పం కోర్టు తమ రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసిన నేపథ్యంలో అరెస్టు విషయంలో కఠిన చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి, మరో నిందితుడు గిరీష్‌కుమార్ రెడ్డి చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. కుప్పం కోర్టు ఉత్తర్వులను తాము సస్పెండ్ మాత్రమే చేశామని, రద్దు చేయలేదని తెలిపింది. అరెస్టు చేస్తారని ఎందుకు ఆందోళన చెందుతున్నారని, అందుకు మీ దగ్గర ఆధారాలు ఏమున్నాయని ప్రశ్నించింది. కుప్పం కోర్టు ఉత్తర్వులను తాము ఈ నెల 17న సస్పెండ్ చేసినా ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయలేదు కదా అని వ్యాఖ్యానించింది. అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలొద్దంటూ మధ్యంతర ఉత్తర్వులివ్వాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. అరెస్టుపై ఆందోళన ఉంటే ఆ వివరాలతో అఫిడవిట్ వేయాలని పేర్కొంది. ఈ నెల 29న తుది విచారణ చేస్తామని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. కనీసం ఈ నెల 29 వరకైనా అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలు తీసుకోకుండా నిలువరించాలని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన అభ్యర్థనను సైతం న్యాయమూర్తి తోసిపుచ్చారు.



# దుర్గమ్మవారి సేవలో నూతన ఎలక్షన్ కమీషనర్

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు. వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనాలుచేశారు.

**నిత్యఅన్నదాన ట్రస్టుకు విరాళం:** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానానికి తెలంగాణ రాష్ట్రం, సిద్ధిపేట కి చెందిన ఆలూరి ప్రభాకర్ రు.1,01,111 విరాళంగా ఇచ్చారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి ఆలయ నిర్వహణపై రాజకీయాలు తగవు:** దుర్గమ్మ ఆలయంలో ఇటీవల పలు వార్తాకథనాలు రాజకీయ ప్రస్తావనలతో కూడిన వార్తలు ప్రసారం చేయడం తగదని, ఆలయ నిర్వహణలో ఎటువంటి రాజకీయ జోక్యాలుండవని చైర్మన్ బొర్రా రాధాకృష్ణ తెలిపారు. ఆలయంలో శ్రీ అమ్మవారిపై భక్తితో మాత్రమే విధినిర్వహణ జరుగుతుందన్నారు.




## కోహ్లీ వర్సెస్ గిల్ పోరుకు చిన్నస్వామి రెడీ

# ఆర్సీబీ మాస్ మసాలా

**బెంగళూర్:** బెంగళూర్ చిన్నస్వామి స్టేడియం వేదికగా నేడు ఐపీఎల్‌లో మరో ఆసక్తికర పోరు జరగనుంది. హోంగ్రౌండ్ అనుకూలంగా ఆర్సీబీ... గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఇరు జట్లు కూడా గత మ్యాచ్‌లో ఓడి బెంగళూరుకు వచ్చాయి. ఆర్సీకిపై ఢిల్లీ క్యాపిటల్స్ నెగ్గగా.... ముంబై చేతిలో జీటీకి భారీ ఓటమి ఎదురైంది. ఇరు జట్లలోనూ టాప్ ప్లేయర్లు ఉండడంతో మ్యాచ్ ఫలితంపై ఆసక్తి నెలకొంది.

ఆర్సీబీకి ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, పడిక్కల్, టిమ్ డేవిడ్, భువనేశ్వర్ కుమార్, హేజిల్ వుడ్ లాంటి బ్యాటింగ్, బౌలింగ్ దిగ్గజాలు ఉన్నారు. అయితే గత మ్యాచ్‌లో అనూహ్యంగా ఓడింది. ఢిల్లీతో మ్యాచ్‌లో భువనేశ్వర్ బెంబేలెత్తిస్తూ మూడు వికెట్లతో టాప్ ఆర్డర్‌ను కూల్చినా మిగతా బౌలర్ల నుండి సరైన తోడ్పాటు లేకపోవడంతో ఓటమి పొందింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో బౌన్స్ బ్యాక్ చేయాలని ఉవ్విళూరుతోంది. విరాట్ కోహ్లీ చక్కగా పరుగుల వేటలో ఉండగా, మిగతా వారు కూడా రాణిస్తే ఆర్సీబీకి తిరుగుండదు. హేజిల్‌వుడ్ రాకతో ఆర్సీబీ బౌలింగ్ మరింత పటిష్టమైంది.

ఇటు శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్‌ను కూడా తక్కువ అంచనా వేయలేం. వరుస 3 విజయాలతో జోష్ మీదికొచ్చింది. అయితే బ్యాటింగ్ వైఫల్యంతో గత మ్యాచ్‌లో ఓడింది. సాయి సుదర్శన్, గిల్ చక్కని శుభారంభం అందిస్తే.. జాస్ బట్లర్ మెరుపులు అదనం అవుతాయి. ముఖ్యంగా గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ సీజన్‌లో 151 స్ట్రయిక్ రేట్‌తో 265 రన్స్ సాధించాడు. భువీ, హేజిల్ వుడ్ పేస్ అటాక్‌ను ఎదుర్కొని పరుగులు సాధించాల్సి ఉంటుంది. ఇక రబడ, ప్రసిద్ధ్, సిరాజ్, అశోక్ రూపంలో పేస్.. రషీద్, సుందర్‌రూపంలో స్పిన్ వైవిధ్యం జీటికి అండగా ఉంది.

**హెడ్ టు హెడ్**

ఇరుజట్లు ముఖాముఖిగా ఆరుసార్లు తలపడగా, మూడేసి విజయాలతో సమవుజ్జీగా ఉన్నాయి. చివరిసారి ఈ రెండు జట్లు తలపడినపుడు గుజరాత్ టైటాన్స్ నెగ్గింది.


**పిచ్ రిపోర్ట్**

బెంగళూరులోని చిన్నస్వామిస్టేడియంలో చక్కని బ్యాటింగ్ ట్రాక్ పిచ్ ఉంది. బ్యాట్ పైకి బంతి వస్తుంది కాబట్టి బ్యాట్స్‌మెన్ అలవోకగా షాట్లు ఆడగలుగుతారు. ఈ సీజన్‌లో ఇక్కడ నాలుగు మ్యాచ్‌లు జరగగా, సగటు స్కోరు 193 రన్స్. మూడు మ్యాచ్‌ల్లో ఛేజింగ్ జట్టే గెలుపొందింది.

**జట్ల వివరాలు(అంచనా)**

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్:** విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, రజత్ పాటిదార్(కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్, రసిఖ్ సలామ్, సుయాష్ శర్మ, హేజిల్ వుడ్; **ఇంపాక్ట్ ప్లేయర్:** పడిక్కల్

**గుజరాత్ టైటాన్స్:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, హోల్డర్, షారుక్ ఖాన్, రషీద్ ఖాన్, మహ్మద్ సిరాజ్, రబడ, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ; **ఇంపాక్ట్ ప్లేయర్:** తెవాటియా.



**ఐపీఎల్‌లో నేటి మ్యాచ్**

| | |
|---|---|
| ఆర్సీ బెంగళూర్ V/S గుజరాత్ టైటాన్స్ | రాత్రి 7.30 |

# పాక్ సూపర్ లీగ్ ఫ్లాప్

*భారత్‌లో కాసుల క్రికెట్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓ జాతరలా జరుగుతోంది. సెంచరీల మోత, సిక్స్‌ల ధనాధన్‌లతో స్టేడియాలు దద్దరిల్లుతున్నాయి. క్రికెట్ ప్రేమికులు వేసవి సాయంత్రాలను బాగా ఆస్వాదిస్తున్నారు. మరోవైపు పొరుగు దేశంలో పోటీగా నడిపిస్తున్న పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో సీన్ రివర్స్. ఖాళీ స్టేడియాల్లో మ్యాచ్‌లు. ఏవో సాకు చెప్పి తప్పించుకుంటున్న ఫారెన్ ప్లేయర్లు. పీసీఎల్ మొక్కుబడిగా మారింది. ఐపీఎల్‌కు పోటీగా తెచ్చిన పీఎస్ ఎల్‌కు పాకిస్థానీయుల నుంచే ఆదరణ లభించడం లేదు.వారు కూడా ఐపీఎల్‌కు మొగ్గుతున్నారు. దీంతో పాకిస్థాన్ సూపర్ లీగ్ రెంటికి చెడ్డ రేవడైంది.*

(వార్త క్రీడా విభాగం)

పులిని చూసి నక్క వాతలు పెట్టుకోవడం సామతలా ఉంది పాకిస్థాన్ సూపర్ లీగ్ దుస్థితి. ఐపీఎల్‌లో పాక్ క్రికెటర్లకు చోటు లేకపోవడంతో పోటీగా పీఎస్ఎల్‌ను తీసుకువచ్చింది. పీఎస్ఎల్‌ను 2015లో ప్రకటిస్తే... ప్రారంభమవడానికే ఏడాది తీసుకుంది. అదీ పాక్‌లో కాకుండా 2016లో యుఏఈ గడ్డపై చచ్చీచెడీ అయిదు జట్లతో ప్రారంభమైంది. అయిదు నుంచి ఎనిమిది జట్లకు పెంచేందుకు పదేళ్ల తీసుకుంది. పీఎస్ఎల్‌లోని జట్లు...హైదరాబాద్ కింగ్స్‌మెన్, ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ ఖాలండర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండిజ్. కొందరు విదేశీ క్రికెటర్లను, అదీ ఐపీఎల్ తీసుకోనివారిని ఏరుకుని తీసుకున్నారు. పదేళ్ల అలా లాగుకొచ్చారు.


ఐపీఎల్ మార్చి 28న ప్రారంభమైతే... దీనికి పోటీగా పీఎస్ఎల్‌ను రెండు రోజుల ముందే(మార్చి 26) పీఎస్ఎల్‌ను దాయాది ప్రారంభించింది. ఐపీఎల్‌కు సమాంతరంగా మే 3 వరకు పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను నిర్వహిస్తోంది. అయితే పేరులోనే సూపర్ కానీ, నిర్వహణలో అంతా ఫ్లాప్. నిర్వాహకులు, బ్రాడ్‌కాస్టర్లు, ఫ్రాంచైజీలు ఊహించిన స్థాయిలో పీఎస్ఎల్‌కు ఆదరణ లభించడంలేదు. దీంతో పీఎస్ఎల్ నుంచి విదేశీ క్రికెటర్లు ఒక్కొక్కరుగా మొఖం చాటేస్తున్నారు. ఏదో సాకు చూపి స్వదేశానికి చేరుకుంటున్నారు. అభిమానులు కూడా పీఎస్ఎల్‌కు దూరమవుతున్నారు. దీంతో పీఎస్ఎల్ ఫ్లాప్‌గా మారింది.

**తెలుపు టూ గులాబీ**

ఇక పీఎస్ఎల్ మొదటి మ్యాచ్ ప్రారంభమైన కొద్ది క్షణాలకే తెల్ల బంతి గులాబీ రంగులోకి మారింది. హైదరాబాద్ కెప్టెన్ లబూషేన్ కూడా ఆశ్చర్యపోయాడు. ఇక పాకిస్తాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ అయితే హైదరాబాద్ కింగ్స్‌మెన్ కిట్‌ను ట్రోల్ చేస్తూ, "దుపట్టా గల్లీ" అని ఎగతాళి చేశారు.

**ఖాళీ స్టేడియాలు**

సిక్స్‌లు బాదినపుడు, వికెట్ల పడ్డప్పుడు స్టేడియంలో ప్రేక్షకుల కేరింతలకు హద్దుండదు. ఐపీఎల్ మ్యాచ్‌లపుడు స్టేడియాలు హోరెత్తుతుంటే.. పీఎస్ఎల్‌లో దీనికి రివర్స్‌గా ఉంది. ఖాళీ స్టేడియాల్లో మ్యాచ్‌లు నిర్వహిస్తుండడంతో నాచురల్ క్రికెట్ మజా పోతోందని ఆవేదన చెందుతున్నారు. స్టాండ్స్‌లో అభిమానుల కేరింతలు లేకపోవడంతో, ఈ పీఎస్ఎల్ "తక్కువ ఇంధనంతో" నడుస్తున్నట్లుగా ఉంది. ముల్తాన్, పెషావర్, ఫైసలాబాద్, కరాచీ, రావల్పిండి, లాహోర్ నగరాల్లో మ్యాచ్‌లు నిర్వహించాలని మొదట్లో ప్రణాళిక చేసినా.. ఇరాన్–అమెరికా యుద్ధం వల్ల వచ్చిఇన ఇంధన కొరత తంటాతో కరాచీ, లాహోర్‌లకే మ్యాచ్‌లను పరిమితం చేశాడు. అదీ ఖాళీ స్టేడియాలతో నిర్వహిస్తున్నారు. దీంతో పీఎస్ఎల్ రెంటికి చెడ్డ రేవడిలా మారింది.




**ప్రసార నాణ్యత నిల్**

పీఎస్ఎల్ మ్యాచ్‌ల నిర్వహణపై సొంత అభిమానుల నుంచే ఆగ్రహం వ్యక్తమవుతోంది. పీఎస్ఎల్ 2026 విఫలం కావడానికి నిస్సార మ్యాచ్‌లు ఓ కారణమైనా.. ప్రధాన కారణం మాత్రం ప్రసార నాణ్యతా ప్రమాణాలు నాసిరకంగా ఉండడమే. సరైన కోణాలు లేకుండా, మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేస్తున్నట్లు అనిపిస్తోందని క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరాచీ కింగ్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ కూడా ఇలాగే ఫీలవుతున్నాడు. దీంతో పాక్ క్రికెట్ ప్రేమికులు కూడా పీఎస్ఎల్ పక్కనపెట్టి ఐపీఎల్ మ్యాచ్‌లను ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ఐపీఎల్ వ్యూయర్‌షిప్ రికార్డులు నెలకొల్పుతోంది.

## రెండోసారి శతక్కొట్టిన సంజూ

**ముంబై:** టీ20 ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ మరోసారి శతక్కొట్టాడు. ఈసారి ముంబై ఇండియన్స్ బౌలర్లు బలయ్యారు. వాంఖడేలో వేదికగా జరిగిన మ్యాచ్‌లో అద్భుత సెంచరీతో అలరించాడు. ముంబై బౌలర్లను తనదైన శైలిలో ఉతికారేశాడు. కేవలం 54 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. పవర్ ప్లేలో ధాటిగా ఆడిన సంజూ.. 26 బంతుల్లో 6 ఫోర్లు, మూడు సిక్స్‌ల సహాయంతో అర్ధసెంచరీ సాధించాడు. మధ్యలో వికెట్లు వేగంగా పడడంతో నెమ్మదించిన సంజూ స్లాగ్ ఓవర్లలో మరోసారి జూలు విదిల్చాడు. డెత్ ఓవర్లలో గేర్ మార్చిన సంజూ.. బుమ్రా ఓవర్లో ఫోర్, భగత్ ఓవర్లో తొలి బంతికి సిక్సర్‌తో తొంభైలోకి వచ్చాడు. అదే ఊపులో బంతిని రెండు సార్లు స్టాండ్స్‌లోకి పంపిన శాంసన్ సెంచరీతో పాటు చెన్నై స్కోర్ రెండొందలు దాటించాడు. రెండో ఫిఫ్టీకి 28 బంతులు తీసుకున్నాడు. సంజూ విధ్వంసంతో చెన్నై నిర్ణీత ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 207పరుగులు చేసింది. సంజూ శాంసన్‌కు ఈ సీజన్‌లో రెండో సెంచరీ కాగా, ఓవరాల్‌గా 5వ ఐపీఎల్ సెంచరీ. ఈ క్రమంలో శాంసన్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించాడు. ముంబై ఇండియన్స్‌పై సెంచరీ చేసిన మొట్టమొదటి సీఎస్‌కే బ్యాటర్‌గా శాంసన్ నిలిచాడు. అదేవిధంగా చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఒకే సీజన్‌లో రెండు సెంచరీలు చేసిన మొదటి భారత బ్యాటర్‌గా సంజూ రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్‌లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో కెఎల్ రాహుల్‌తో కలిసి నాలుగో స్థానంలో శాంసన్ నిలిచాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో తొలి శతకం కూడా సంజూ బ్యాట్ నుంచే వచ్చింది. అంతకుముందు మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన సంజూ... సెంచరీతో పరుగుల ట్రాక్‌లో పడ్డాడు. ఆ తర్వాత కూడా విలువైన పరుగులతో సీఎస్‌కే విజయాల్లో కీలక పాత్ర పోషించిన సంజూ... ఈమ్యాచ్‌లోనూ చివరివరకూ అజేయంగా నిలిచాడు. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో ముంబై మరోసారి ఘోరంగా విఫలమైంది. వెంటవెంటనే వికెట్లు కోల్పోయి స్వల్ప పరుగులకు పరిమితమైంది. దీంతో సీఎస్‌కే ఖాతాలో మూడో విజయం చేరింది.




## ఐదేళ్లలో 25వేలమందికి పైగా..

# పెరుగుతున్న మిలియనీర్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** భారత్‌లో 30 మిలియన్ డాలర్ల విలువైన సంపద పెరిగిన అల్ట్రా రిచ్ ప్రముఖులు 19,877మంది ఉన్నట్లు తేలింది. వీరి సంఖ్య 2031 నాటికి25,217కు కూడా పెరుగుతుందని నైట్‌ఫ్రాంక్ వెల్త్‌రిపోర్ట్‌లో అంచనావేసింది. ప్రపంచ వ్యాప్త అల్ట్రా నెట్‌వర్త్ ఇండివిడ్యుయల్స్ 2026 నివేదిక ప్రకారం చూస్తే గ్లోబల్ స్థాయిలో 2.8శాతం వాటాతో ఉంది. అంతకుముందు ఐదేళ్లక్రితం 2శాతం మాత్రమే ఉంది. ప్రస్తుతం దేశాలవారీగాచూస్తే అమెరికా అగ్రస్థానంలో ఉంది. అమెరికాలో 914, మెయిన్ ల్యాండ్‌చైనాలో 485, భారత్‌లో 207 మంది బిలియనీర్ల జనాభా ఉంది. అదే అల్ట్రారిచ్ 30 మిలి యన్ డాలర్లకుపైబడిన వారు అమెరికాలో 2,51,352, మెయిన్‌ల్యాండ్‌చైనా 1,21,677, యుకెలో 27,876మంది.. జర్మనీలో 38,215 మంది.. ఫ్రాన్స్‌లో 21,518 మంది, భారత్‌లో 19,877 మంది, జపాన్‌లో 18,914మంది, స్విట్జర్లాండ్‌లో 17,692 మంది, ఆస్ట్రేలియాలో 16,460 మంది, ఇటలీలో 15,433 మంది ఉన్నట్లు తేలింది. నైట్‌ఫ్రాంక్ అంచనాలప్రకారం భారత్ గ్లోబల్ వెల్త్ హబ్‌గా శరవేగంగా వృద్ధి చెందుతున్నట్లు తేలింది.

2021-26 మధ్యకాలంలో భారత్‌లో అల్ట్రా రిచ్ ప్రముఖుల జనాభా 63.4శాతంపెరిగింది. ప్రపంచ వ్యాప్తంగాచూస్తే వీరి సంఖ్య 5లక్షల 51వేల 435నుంచి 7,13,626కి పెరిగింది. సగటున కొత్తగా అల్ట్రారిచ్ పర్సన్లను 89 మంది చొప్పున పెరుగుతున్నారు. అదే భారత్‌లో 2031 నాటికి భారత్‌లో 313మంది బిలియనీర్లు ఉంటారని తేలింది. ఐదేళ్లలోనే 51శాతం పెరుగుదల నమోదవుతుంది. ప్రపంచ స్థాయిలో 3110 మంది బిలియనీర్లు ఉన్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే 1116మంది ఉన్నారు. ఉత్తర అమెరికా ప్రాంతంలో 965 మంది ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ వివరించింది. ఇక భారత్ పరంగా ముంబై అగ్రస్థానంలో ఉంది. తర్వాత ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాలు అల్ట్రారిచ్ ప్రముఖులున్నట్లు తేలింది. ముంబయిలో 35.4శాతం, ఢిల్లీలో 22.8, బెంగళూరు 10.6, హైదరాబాద్ 6.3, చెన్నైలో 4.8శాతం మంది పెరిగినట్లు తేలింది. వారసత్వ వ్యాపారాలు భారీస్థాయిలో వృద్ధిచెందుతుండటం వల్లనే మిలియనీర్ల సంఖ్య పెరుగుతోంది. వచ్చే ఐదేళ్లలో భారత్‌లో హైనెట్ వర్త్ ఇండివిడ్యుయల్స్ వృద్ధి 26.9శాతంగా, అమెరికాలో అయితే 54.1శాతం, చైనాలో 18.8 శాతం వృద్ధిచెందుతారని నైట్‌ఫ్రాంక్ అంచనా వేసింది. టెక్నాలజీ, ఉత్పత్తిరంగం, ఆర్థికసేవలు, రియల్‌ఎస్టేట్, కన్స్యూమర్ బిజినెస్‌లలోనే అల్ట్రా రిచ్ పెరుగుతున్నట్లు సర్వేలో తేలింది.

## 720 కోట్లతో సైయింట్ షేర్ బైబాక్

**ముంబయి, ఏప్రిల్ 22:** గ్లోబల్ ఇంటెలిజెంట్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సొల్యూషన్‌నకంపెనీ సైయింట్ రూ.720 కోట్ల షేర్ల బైబాక్‌ను ప్రకటించింది. ప్రతి వాటాను రూ.1125 చొప్పున కొనుగోలుచేస్తామని మొత్తం 64 లక్షల షేర్లను బైబాక్ చేయనున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజిలకు వెల్లడించింది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎండి బోదనపు కృష్ణ మాట్లాడుతూ బోర్డు డైరెక్టర్లు తమ బిజినెస్‌పై ఎంతో ధీమా ప్రకటించారని, ఈక్విటీ షేర్ల బైబాక్‌ను ఆమోదించారన్నారు. టెండర్ ఆఫర్ ద్వారా రూ.1125 చొప్పున 720 కోట్లను అధిగమించకుండా ఈ షేర్ల బైబాక్ ఉంటుందని వెల్లడించారు. ఇందుకు గాను కంపెనీ వద్ద క్యాష్‌ఫ్లో పుష్కలంగా ఉందన్నారు. మా నాయకత్వ టీమ్‌పై నాకు ఎంతో నమ్మకం ఉందని, దీర్ఘకాలికంగా కూడా కంపెనీ లాభదాయకత లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఎండి అన్నారు. ఇక నాలుగోత్రైమాసికంలో కంపెనీ నికర లాభాలు 40.3శాతం క్షీణించి 54.8కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో 91.8 కోట్లుగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే రాబడులు మాత్రం 4.2శాతం పెరిగాయి. 1849 కోట్లనుంచి రూ.1927 కోట్లకు పెరిగాయి. వడ్డీ, పన్నులచెల్లింపులకుముందు లాభాలు కూడా 156 కోట్లుగా ఉన్నాయి. ఎబిడిట్ మార్జిన్ 9.03 నుంచి 8.08శాతానికి చేరింది. సైయింట్ స్టాక్ 2.7శాతం దిగువన ఎన్ఎస్ఇలో గురువారం 935.90గా ట్రేడ్ అయింది.




## 33 పైసలు క్షీణించిన రూపీ



**ముంబయి, ఏప్రిల్ 23:** డాలరుతో రూపాయి మారకం విలువలు 33 పైసలు దిగువన ట్రేడ్ అయింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ కరెన్సీ కౌంటర్‌లో గురువారం డాలరుతో రూపాయి చెలామణి 94.11గా నమోదయింది. 33పైసలు క్షీణించినట్లు తేలింది. వరుసగా రెండోసారి 94 స్థాయిని బ్రేక్‌చేసింది. ముడిచమురుధరలు పెరుగుదల, పశ్చిమాసియా శాంతి చర్చలు అనిశ్చితిలోకి వెళ్లడం వంటివి రూపాయి చెలామణిపై ప్రభావంచూపించాయి. దేశీయ ఈక్విటీల్లో కూడా కొన్ని రంగాల్లో భారీ విక్రయాలు, విదేశీ నిధులు పెద్దమొత్తంలో విత్‌డ్రా వంటివి ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్‌కరెన్సీ డాలర్‌కు డిమాండ్‌ను పెంచాయి. వారంరోజుల్లోనే ఒకటిశాతం క్షీణించిందని ఫోరెక్స్ డీలర్లు చెపుతున్నారు. గురువారం ఉదయం ప్రారంభంలో94.03వద్దప్రారంభమై ఇంట్రాడే లో మరింతగా క్షీణించి 94.17వద్దకు చేరింది. ముగింపునాటికి 94.11కంటే మొందు ఒకదశలో 93.98గా కూడా పలికింది. చివరకు 94.11వద్ద ట్రేడింగ్‌ముగిసింది. ముందురోజు బుధవారం డాలర్ రూపాయి చెలామణి 93.78గా నడిచింది. గడచిన నాలుగు సెషన్లలో దేశీయ కరెన్సీ 120 పైసలు నష్టపోయింది. అంటే 1.3శాతం క్షీణించింది. ఈనెల17వ తేదీ 92.91గా నమోదయినప్పటినుంచి ఓఈణిస్తూ వచ్చింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రారంభంనుంచి కూడా రూపాయి చెలామణి 94బ్రేక్‌చేసింది. అదే గతనెల 30 తేదీ అత్యంత తక్కువ ఇంట్రాడే స్థాయి అంటే 95.22గా నమోదు చేసింది. తర్వాత ఆర్బీఐ చేపట్టిన కఠిన కార్యాచరణతోరూపాయి కొంత మెరుగుపడింది. ఇక బ్రెంట్‌ముడిచమురు పరంగా చూస్తే 1.88శాతం పెరిగి బ్యారెల్‌కు 103.83 డాలర్లుగా ఫ్యూచర్‌ట్రేడ్‌లో నమోదయింది. రానున్న కాలంలో 93.80 నుంచి 94.50వరకూ పెరగవచ్చుని కరెన్సీ మార్కెట్ నిపుణులు చెపుతున్నారు.

# రెండో రోజూ నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు

**ముంబయి, ఏప్రిల్ 23:** భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా నష్టాల్లో ముగిసాయి. గురువారం బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 852 పాయింట్లు, నిఫ్టీ 205 పాయింట్లు నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 852.49 పాయింట్లు 1.09 శాతం నష్టపోయి 77,664 వద్ద ముగిసింది. నిఫ్టీ 205.05 పాయింట్లు అంటే 0.84శాతం నష్టపోయి 24,173.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్లు ఒత్తిడిలోనే కొనసాగాయి. నిఫ్టీ 24,202.35 పాయింట్లతో ప్రారంభంకాగా, ఇంట్రాడేలో 24,134.80 పాయింట్ల కనిష్టానికి చేరింది. ఇరాన్‌అమెరికా మధ్య శాంతి చర్చల అంశంలో స్పష్టత లేకపోవడం, హార్ముజ్ దిగ్బంధనం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడం వంటి అంశాలు మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. అదానీ పోర్ట్స్, బీఈఎల్, సన్ ఫార్మా, ఎల్అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు లాభాలు పొందాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతున్నాయి. బ్యారెల్ ముడిచమురు ధర 103.65 డాలర్ల వద్ద కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 4688 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ మరింత పడిపోయింది. 94 మార్క్ దాటి 94.12 వద్ద కొనసాగింది. రెండురోజుల్లోనే సెన్సెక్స్ 1,600 పాయింట్లు (2 శాతం)నష్టపోయింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.93శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.47, రిలయన్స్ 1.45శాతం చొప్పున నష్టం చవిచూసాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.33శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.49శాతం క్షీణించాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 1762 కంపెనీల షేర్లు పెరిగితే 2517 షేర్లు నష్టాలు చవిచూసాయి. 1177 షేర్లుమాత్రమే ఎలాంటి కదలికలేకుండా స్థిరంగా కొనసాగాయి. ఇక ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు రూ.1,51,589కి చేరాయి. ఇక షేర్లపరంగా ఇన్ఫోసిస్ 2.04 శాతం, ట్రెంట్ 4.21 శాతం, ఇండస్ టవర్స్ 0.86శాతం, సంగం ఇండియా 1.15 శాతం క్షీణించాయి. ఇక ఫార్మారంగంలో స్పెషాలిటీ మెడిసిన్స్ షేర్లు ఐదుశాతం ఎగువన ట్రేడ్ అయ్యాయి.

### సెన్సెక్స్,నిఫ్టీలపై వార్ ఒత్తిళ్లు




## ఫార్మా మార్కెట్‌లో ఆ మూడు మందులే ఎక్కువ!

**ముంబయి, ఏప్రిల్ 23:** అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ ఉన్న మందుల విక్రయాలే ఎక్కువ అమ్ముడవుతున్నట్లు సర్వేల్లో తేలింది. భారత ఫార్మారంగ మార్కెట్లలో ఈ మొండి వ్యాధులకు ఈమందులే ఎక్కువ విక్రయం అవుతున్నాయి. వరుసగా నాలుగోనెలలో కూడా ఈ రంగం రెండంకెల వృద్ధిలో ఉందంటే ఇవే కారణమని తేలింది. భారత్ ఫార్మారంగ మార్కెట్ ఈ ఏడాది మార్చినెలలో 10.7శాతం వృద్ధినమోదుచేసింది. వరుసగా నాలుగో నెలలో కూడా వృద్ధినమోదయిందని ఈక్విరస్ సెక్యూరిటీస్ అంచనావేసింది. వార్షిక పద్ధతిలోచూస్తే 12 నెలల వృద్ధి 9.9శాతంగా ఉంది. గడచిన ఐదు త్రైమాసికాలతోపోలిస్తే పటిష్టంగా ఉందని అంచనా. రోజువారి వినియోగంలో ఉన్న మందులు హైపర్‌టెన్షన్, డయాబెటిక్స్, అధిక కొలెస్ట్రాల్ మందుల కొనుగోళ్లలో 40.4శాతం మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఏడాది క్రితం 39శాతం ఉంటే 610 బేసిస్ పాయింట్లు పెరిగాయి. తీవ్ర స్థాయి చికిత్సల్లోకూడా వీటికే అధికభాగం ఉంది. కార్డియాక్ మందుల సెగ్మెంట్ మొత్తం అమ్మకాల్లో 14శాతంగా ఉంది. మార్చిలో 14.9శాతానికి పెరిగింది. ఇక యాంటీ డయాబెటిక్ చికిత్స మందులు కూడా 14.2శాతం పెరిగాయి. ఈ రంగంలో పరిమాణం, ధరలు, కొత్త ఉత్పత్తుల ప్రవేశం వంటివి పెరిగినట్లు తేలింది. ఇక యాంటి డయాబెటిక్ మందుల కంపెనీలు పదిలో ఏడు కంపెనీలు బ్రాండెడ్ జనరిక్స్ విడుదల చేసాయని తేలింది. వీటిలో టొరెంట్ గతనెలలో 35 మిలియన్ రూపాయల విక్రయాలు జరిపింది.



## ఇన్ఫోసిస్ నికరలాభం రూ.8501కోట్లు




**బెంగళూరు, ఏప్రిల్ 23:** టెక్నాలజీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసికంలో నికర లాభాలు 28శాతం వృద్ధిని నమోదుచేసింది. మార్చితో ముగిసిన త్రైమాసికానికి రూ.8501 కోట్ల నికరలాభం ఆర్జించినట్లు ప్రకటించింది. గత ఏడాది ఇదేకాలంలో 6654కోట్లు ఆర్జించిన సంస్థ 28శాతం వృద్ధి సాధించినట్లు తెలిపింది. రాబడులు కూడా 2శాతం పెరిగాయి. రూ.46,402 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మొత్తం కాంట్రాక్టుల విలువలు కూడా సంస్థకు 3.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని మొత్తం ఏడాదికాలానికిగాను 14.9 బిలియన్ డాలర్ల కాంట్రాక్టు ప్రాజెక్టులు చేతిలో ఉన్నాయని వివరించింది. ఇన్ఫోసిస్ రాబడుల నివేదికలో నికరంగా కొత్తగా 55శాతం పెరిగినట్లు తెలిపింది. 2027 ఆర్థికసంవత్సరంలో 1.5 నుంచి 3.5శాతం రాబడుల వృద్ధి ఉంటుందని, నిర్వహణ మార్జిన్ ఈ ఆర్థికసంవత్సరంలో 20నుంచి 22శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. ఇన్ఫోసిస్ ప్రతి షేరుకు రూ.25 డివిడెండ్ ప్రకటించింది. తుదివిడత డివిడెండ్ ఈ ఏడాది జూన10నుంచి చెల్లింపులు ఉంటాయని, చివరిగా జూన్ 25వ తేదీకి పూర్తవుతుందని తెలిపింది. కంపెనీనుంచి వైదొలుగుతున్న ఉద్యోగుల సంఖ్యకూడా 12.6శాతంగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో 12.3శాతంనుంచి కొంతమేర పెరిగింది. ఎంటర్‌ప్రైజ్ ఎఐ విలువలు మార్కెట్ వాటాను పెంచాయని కంపెనీవివరించింది. మొత్తం ఆరు విభాగాల్లో ఎఐసేవలు వ్యూహాత్మకంగా పెరిగాయని, ఎఐ భాగస్వామ్యాలు మరింత వృద్ధిని తెచ్చాయని సిఇఒ ఎండి సలీల్‌పరేఖ్ అన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., Renigunta Road, 3rd Mile Stone, Tirupati-517507 Ph. No. 2238770, Fax:: 08772238790, RNI No.64860/9 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.

# 'వందేమాతరం'తో నృత్య నీరాజనం

సరిగ్గా ఏడాది క్రితం పహల్గామ్‌లోని బైసరన్ వ్యాలీ (మినీ స్విట్జర్లాండ్) ఉగ్రవాదుల కాల్పులతో దద్దరిల్లింది. దేశం నలుమూలల నుండి వచ్చిన పర్యాటకులను నిలబెట్టి, వారి మతాన్ని అడిగి మరీ 25 మందిని కాల్చి చంపిన ఆ రాక్షసకాండ యావత్ దేశాన్ని వణికించింది. భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రతికారం తీర్చుకున్నప్పటికీ, ఆ భయంకర ఘటన సృష్టించిన భయం వల్ల నేటికీ పర్యాటకులు హిమాలయాల వైపు వెళ్లడానికే వణికిపోతున్నారు. ఇలాంటి ఉత్కంఠభరిత సమయంలో, హైదరాబాద్‌కు చెందిన 15 యేళ్ల కూచిపూడి నర్తకి, చైల్డ్ ఆర్టిస్ట్ అక్షర దేవళ్ల అసాధారణ సాహసాన్ని ప్రదర్శించి పహల్గామ్‌లో అడుగుపెట్టింది.



## అమరులకు నృత్య నీరాజనం

పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సామాన్య పౌరులకు నివాళులర్పించేందుకు అక్షర దేవళ్ల ఒక వినూత్నమైన, సాహసోపేతమైన మార్గాన్ని ఎంచుకుంది. ఎక్కడైతే ఉగ్రవాదుల తూటాలతో బైసరన్ వ్యాలీ దద్దరిల్లిందో, దానికి అతి సమీపంలోనే అక్షర తన అద్భుతమైన కూచిపూడి నృత్యంతో అమరులకు అంజలి ఘటించింది.

ముఖ్యంగా, భారత ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 3 నిమిషాల 10 సెకన్ల నిడివి గల, ఆరు చరణాల పూర్తి స్థాయి 'వందేమాతరం' గీతానికి ఆమె నర్తించడం విశేషం. దేశభక్తి ఉట్టిపడేలా సాగిన ఈ ప్రదర్శన ద్వారా, పహల్గామ్ మన భారత గడ్డ అని, ఇక్కడ అడుగుపెట్టడానికి భారతీయులెవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆమె ప్రపంచానికి చాటిచెప్పింది. ఉగ్రవాదులు సృష్టించిన భయం కంటే భారతీయుల ఆత్మవిశ్వాసం గొప్పదని, పహల్గామ్ సురక్షి తమైన ప్రాంతమని తన నృత్యం ద్వారా అక్షర వెలిగెత్తి చాటింది.

**అమరులకు నివాళి - అక్షర దేవళ్ల మాటల్లో..** "ఎక్కడైతే ఉగ్రవాదులు రక్తపాతం సృష్టించారో, అదే చోట నిలబడి అమరులైన సామాన్య పౌరులకు నివాళులర్పించాలని నేను నిర్ణయించుకున్నాను. పహల్గామ్ పట్టణం ప్రారంభంలో ప్రభుత్వం నిర్మించిన 26 మంది అమరుల స్మారకం వద్ద నేను అంజలి ఘటించాను. ఇక్కడికి వచ్చే ముందు భయపడ్డాను కానీ, అడుగడుగునా మన భారత సైన్యం కంటికి రెప్పలా కాపలా కాస్తుంటే నాలో తెలియని గుండె ధైర్యం వచ్చింది. సైనికుల పహారా చూశాక ఇక్కడ ఏమీ జరగదు అనే నమ్మకం కలిగింది. పహల్గామ్ సురక్షి తం అనే సందేశాన్ని ప్రపంచానికి చాటడానికే నేను ఇక్కడికి వచ్చి నాట్యం చేశాను. ఏ ఒక్క అటాక్ కూడా భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేదని వందేమాతర గీతంతో చాటిచెప్పాను".

అక్షర తల్లి భావన "నా బిడ్డను నేను ఝాన్సీ లక్ష్మీ మ్రాయిలా, రుద్రమదేవిలా పెంచాలనుకుంటున్నాను. ఒక ఆడపిల్లలో ధైర్యం నింపాలంటే ఇలాంటి ఒక 'పాట్రియాటిక్ వెకేషన్' (దేశభక్తి యాత్ర) అవసరమని నమ్మాను. అందుకే ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని అక్షరను అక్కడికి పంపడం జరిగింది. తను ఒక కళాకారిణిగా అక్కడ కచ్చితంగా అద్భుతం సృష్టిస్తుందని నాకు నమ్మకం ఉంది" అని గర్వంగా తెలిపారు.

అక్షర తండ్రి సతీష్ దేవళ్ల దగ్గరుండి అక్షరను పహల్గామ్ తీసుకువెళ్లారు. అక్కడ ఆమెకు కావాల్సిన మేకప్ నుండి కెమెరా వర్క్ వరకు అన్ని పనులను ఆయనే స్వయంగా చూసుకున్నారు. ఆయన "పెద్దవాళ్ళే రావడానికి వణికిపోయే ఈ ప్రాంతానికి అక్షరను తీసుకురావడం పెద్ద నిర్ణయమే. కానీ మన భారతదేశంలో, మన గడ్డపై నడవడానికి మనం ఎందుకు భయపడాలి? మా బిడ్డలో దేశభక్తిని, ధైర్యాన్ని నింపడమే కాకుండా, మన దేశానికి, మన పౌరులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చాం. ముఖ్యంగా పహల్గామ్ అటాక్‌లో ప్రాణాలు కోల్పోయిన సామాన్య పౌరులకు నివాళులర్పించడం అనేది మా జీవితంలో మర్చిపోలేని ఒక అద్భుతమైన, భావోద్వేగపూరితమైన సంఘటన" అని పేర్కొన్నారు. భద్రతా కారణాలతో బైసరన్ వ్యాలీలోకి పర్యాటకులను అనుమతించకపోవడం బాధాకరమని, ప్రభుత్వం వెంటనే పర్యాటకులను అనుమతించాలని అక్షర కోరింది. పదిహేను యేళ్ల వయసులో అక్షర చూపిన ఈ తెగువ, భారతీయ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.

# శరీరాన్ని మెనోపాజ్‌కు సిద్ధం చేయడమెలా!?

## మనసునూ సిద్ధం చేద్దాం!

ఆడ జన్మ ఎత్తిన ప్రతి జీవితంలోనూ మెనోపాజ్, సహజం. 40-50 ఏళ్ల మధ్య వయస్కులైన మహిళలు అంతా మానసిక క్షోభ అనుభవిస్తుంటారు. అసౌకర్యాన్ని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ఆ సమయంలో మహిళల శరీరంలో వచ్చే హార్మోన్ల అసమతుల్యత వల్ల జరిగే మార్పులే. మెనోపాజ్. అంటే రుతుక్రమం ఆగిపోవడం అనేది మహిళల్లో సహజంగా జరిగే విషయం. ఇది ఒక వ్యాధి లేదా లోపం అనుకోకూడదు. ఒక్కొక్కప్పుడు కొంత మందిలో కొన్ని అరుదైన ఆరోగ్య సమస్యలు కూడా చుట్టుముట్టే అవకాశం ఉంది. దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మంచి ఆహారం, వ్యాయామం తీసుకుంటే సరిపోతుంది.

చాలా మంది స్త్రీలకు, మెనోపాజ్ అనేది వృద్ధాప్యంలో ఒక సాధారణ ప్రక్రియ. ఒకవేళ శస్త్రచికిత్స ద్వారా అండాశయాలను తొలగించుకున్నా లేదా రేడియేషన్ థెరపీ వంటి ఇతర కారణాల వల్ల అండాశయాలకు నష్టం జరిగినా, ఆ ప్రక్రియ కారణంగా ఆమె మెనోపాజ్‌కు చేరుకోవచ్చు.

**మెనోపాజ్:** మెనోపాజ్ అంటే మహిళ చివరి రుతుస్రావం. మీకు 12 నెలల పాటు రుతుస్రావం రాకపోతే, మీరు మెనోపాజ్‌ను చేరుకున్నారని తెలుసుకోవచ్చు. చాలా మంది మహిళలు 45 నుంచి 55 సంవత్సరాల వయస్సులో మెనోపాజ్‌ను చేరుకుంటారు. కొంతమంది మహిళలు 60 సంవత్సరాల వయస్సులో ఆలస్యంగా మెనోపాజ్‌ను చేరుకోవచ్చు. కృత్రిమంగా మెనోపాజ్ వచ్చే సందర్భాలు ఉన్నాయి. అంటే 35 సంవత్సరాల కంటే ముందు గర్భాశయం తొలగించడం, అండాశయాలు తొలగించడం లేదా క్యాన్సర్ కీమోథెరపీ చికిత్స చేయించుకున్న వారు ముందుగానే మెనోపాజ్ దశకు చేరుకుంటారు. అండాశయాలలో గుడ్లు ఏమీ మిగిలి లేనప్పుడు మెనోపాజ్ వస్తుంది. అంటే గర్భాశయం నుంచి ఇకపై గుడ్డు విడుదల కాదు లేదా రుతుస్రావం ఉండదు అని అర్థం. శస్త్రచికిత్స లేదా క్యాన్సర్ చికిత్స కారణంగా మెనోపాజ్ సంభవించవచ్చు. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ పెరగవచ్చు, తగ్గవచ్చు. ఈ మార్పులు వివిధ లక్షణాలకు దారితీస్తాయి.

- స్త్రీకి వరుసగా 12 నెలల పాటు రుతుక్రమం రానప్పుడు మెనోపాజ్ నిర్ధారణ అవుతుంది. యునైటెడ్ స్టేట్స్‌లోని చాలా మంది మహిళలు సుమారు 51 ఏళ్ల వయస్సులో మెనోపాజ్‌కు చేరుకుంటారు. 40 ఏళ్ల కంటే ముందే మెనోపాజ్ నిర్ధారణ అయితే, దానిని అసాధారణ లేదా అకాల మెనోపాజ్‌గా పరిగణిస్తారు.
- మెనోపాజ్ మూడ్ స్వింగ్స్, చిరాకు, ఆందోళన ,నిరాశకు కారణమవుతుంది. మెనోపాజ్ నిద్రలేమి, రాత్రి చెమటలు, ఇతర నిద్ర ఆటంకాలను కలిగిస్తుంది. మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని పెంచుతుంది, ఇది ఎముకలు బలహీనంగా, పెళుసుగా మారడానికి కారణమవుతుంది.

**మెనోపాజ్ బరువు పెరగడానికి కారణం?**

మెనోపాజ్ హార్మోన్ల మార్పులు, జీవనశైలి మార్పులతో సహా అనేక కారణాల వల్ల బరువు పెరగడానికి కారణమవుతుంది.




- హార్మోన్ల స్థాయిలు తగ్గే కొద్దీ, స్త్రీలలో రుతుస్రావం సాధారణంగా క్రమరహితంగా మారుతుంది. చాలా మంది స్త్రీలలో రుతుస్రావం పూర్తిగా ఆగిపోవడానికి ముందు, కొన్ని నెలల నుండి ఒక సంవత్సరం వరకు తేలికపాటి, మధ్యలో ఆగిపోయిన లేదా ఆలస్యమైన పీరియడ్స్ ఉంటాయి. కొంతమంది స్త్రీలలో సాధారణం కంటే ఎక్కువ రక్తస్రావం కావచ్చు. జననేంద్రియ మార్గంలో సమస్యలు లేవని నిర్ధారించుకోవడానికి, సాధారణం కంటే ఎక్కువ రక్తస్రావాన్ని వైద్యునిచే పరీక్ష చేయించుకోవాలి. మెనోపాజ్ పూర్తయ్యే వరకు, పీరియడ్స్ తేలికగా ఉన్నా లేదా ఆగిపోయినా కూడా ఒక స్త్రీ గర్భవతి కాలేదని గ్రహించాలి.

## చెలి చిట్కా..



- ప్రతిరోజూ నుదుటి మీద చందనం బొట్టు పెట్టుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మార్కెటల్ లభించే తిలకం ముద్రల్ని చందనంలో/కుంకుమలో అద్ది పెట్టుకుంటే అందంగా ఉంటుంది.
- పాదాలను నీళ్లలోనే ఉంచి ప్యూమిక్ స్టోన్‌తో పాదాల మీద, మడమల మీద పగుళ్లను మూడు, నాలుగు నిమిషాల పాటు రుద్దండి. తద్వారా పాదాలపై పేరుకున్న మట్టి సులభంగా పోతుంది.

## వేసవిలో చల్లదనానికి ఇలా చేద్దాం!..



వంటగది ఎదుట పువ్వుల తీగల్ని పెంచాలి. లతలను వంటగది కిటికీలకు తెరల మీదుగా పాకిస్తే సూర్యరశ్మి నుంచి రక్షణ కలుగుతుంది. గుమ్మాలకి, కిటికీలకూ, వట్టివేళ్ళ తడికల్ని తగిలిస్తే మంచిది.

ఇంటిలో మొక్కలను పెంచుకుంటే చల్లగానూ అందంగానూ వుంటుంది. ఇంటిలో నేలను తరచూ చన్నీళ్ళతో కడుగుతుండాలి. సాయంకాలా లప్పుడు ఇంటిపైకప్పును కూడా తడుపుతుండాలి.

## నిజమైన భక్తి



పూర్వ కాలంలో ఒక చిన్న పట్టణంలో ఓ భక్తుడు శ్రీ మహాలక్ష్మి మ్మ పట్ల పరిపూర్ణ భక్తితో జీవించే వ్యక్తి ఉండేవాడు.

అతనికి మహాలక్ష్మి మ్మ దేవి మీద మనసు లగ్నం చేసినా ఎప్పుడూ ధనానికి ఆసక్తి చూపించలేదు. అతని మనసు నిత్యం శ్రీవిష్ణువుకు, మహాలక్ష్మి మ్మకి సమర్పితమై ఉండేది. ఒకరోజు, అతను తన పూజావిధిని ముగించుకొని, దేవుని కొరకు అర్చన చేయాలని సంకల్పించి, దానాన్ని ప్రారంభించాడు. అతని ఇంట్లో వున్న వాటితోనే పూజ చేయసాగాడు. అతని పూజా సామగ్రి కావడమే. ఈ దుర్భిక్షకాలంలో, శిరస్సు పెట్టి శ్రద్ధతో సేవ చేసే ఆ భక్తుడి ఆశను మహాలక్ష్మి మ్మ దేవి పరీక్షి ంచదలిచారు.

మహాలక్ష్మి మ్మ భక్తునికి ప్రత్యక్షమై, "నీకు నిజంగా కోరుకుంటున్న వారం ఏదైనా ఉందా?" అని అడిగింది. దానితో భక్తుడు "నేను నీ దయతో సత్యమైన శాంతిని, భగవంతుని ఆశీర్వాదం కోరుకుంటున్నాను.

నాకు నీ ధనము లేదా లోకసంపత్తి కావలసిన అవసరం లేదు. నా జీవితం నిస్వార్థంగా, నిన్ను సేవించడం మాత్రమే నాకు మేలు."



శ్రీ మహాలక్ష్మి మ్మ అతనికి ఈ ఉత్తమోత్తముడిగా భావించి, ఆమె అతనికి ఆశీర్వాదం ఇచ్చింది.

"నీ భక్తి, నీ నిజాయితీ, సత్యం నాకు ప్రీతిని కలిగించాయి. ఈ భక్తికి నేను నిండు సంపదను ఇవ్వడమే కాక, నీకు పైనున్న దివ్య ఆశీర్వాదాలను ప్రసాదించాను. ఆ ధనాన్ని మరొకటి సృష్టించడానికి ఉపయోగించాడు. తన సమాజానికి, అవసరమైన వారికి. అతని జీవితం ఎప్పటికీ శాంతితో, సంతోషంతో నిండిపోయింది.

నిజమైన ధనాన్ని పొందడం ఏదైనా భౌతిక ఆస్తులతో కాదు, మనసులోని పవిత్రత భగవంతుని పట్ల సత్యమైన భక్తితోనే

# గ్లోబల్ ఆడియన్స్‌పై గురి



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ ఏఏ23 గురించి తాజాగా ఒక ఆసక్తికరమైన వార్త బయటకొచ్చింది. ప్రస్తుతం అల్లు అర్జున్ రాకా చిత్రంతో బిజీగా ఉన్నప్పటికీ, లోకేశ్ సినిమాకు సంబంధించిన పనులు కూడా సమాంతరంగా జరుగుతున్నట్లు సమాచారం. ఈ చిత్రానికి రచయితగా పనిచేస్తున్న రత్నకుమార్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమా డెప్త్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కథ కేవలం భారతీయ ప్రేక్షకులకే కాకుండా, అంతర్జాతీయ ఆడియన్స్‌కు కూడా నచ్చే కంటెంట్‌తో ఉంటుంది. కథలో ఉన్న డెప్త్, నటీనటుల పాత్రల తీరు గ్లోబల్ ఆడియన్స్‌ను మెప్పిస్తుంది. ఇది పక్కా గ్లోబల్ కంటెంట్ ఉన్న సినిమా.. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మే రెండో వారం నుంచి ఈ సినిమా పనులు మరింత వేగవంతం కానున్నాయి. ఇప్పటికే కథా చర్చలు ముగిశాయని, బన్నీతో చర్చించిన తర్వాత టీమ్‌లో ఉత్సాహం రెట్టింపైందని రత్నకుమార్ తెలిపారు.

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుంది. లోకేశ్ కనగరాజ్ సినిమాల్లో ఉండే ప్రత్యేకమైన యాక్షన్ స్టైల్, అల్లు అర్జున్ స్వాగ్ కలిస్తే బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలవ్వడం ఖాయమని మెగా అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 12 యేళ్ల తర్వాత మళ్లీ మ్యాజిక్





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఈ సినిమా గురించి ఫిలిం నగర్ వర్గాల్లో ఆసక్తికరమైన వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌లో ఎవరు నటిస్తారనే దానిపై అనేక ఊహాగానాలు వచ్చాయి. మొదట సంయుక్త మీనన్ పేరు వినిపించినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం ఈ మాస్ నంబర్‌లో శ్రుతి హాసన్ మెరవనుంది. గతంలో ఎవడు సినిమాలో కలిసి నటించిన ఈ జంట, సుమారు 12 ఏళ్ల తర్వాత మళ్ళీ స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. ఏప్రిల్ 26 నుండి హైదరాబాద్ శివార్లలోని జన్వాడలో వేసిన భారీ సెట్‌లో ఈ పాట చిత్రీకరణ ప్రారంభం కానుంది. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో రై రై రా రా.. పాటకు సంబంధించిన ప్యాచ్ వర్క్ పనులను బుచ్చిబాబు బృందం పూర్తి చేస్తోంది. సినిమాలోని కీలకమైన ఐటమ్ సాంగ్ షూట్ మే నెలలో జరగనుంది. దీంతో సినిమా మొత్తం చిత్రీకరణ పూర్తవుతుంది. సినిమాను తొలుత ఏప్రిల్ 30న విడుదల చేయాలని భావించినా, క్వాలిటీ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనుల దృష్ట్యా జూన్ 2026కు వాయిదా వేశారు. జూన్ 4 లేదా జూన్ 25 తేదీల్లో సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని టాక్. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన చికిరి చికిరి, రై రై రా రా పాటలు యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ చరణ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా పహిల్వాన్ లుక్‌లోకి మారడం, బుచ్చిబాబు సానా టేకింగ్ మీద ఉన్న నమ్మకంతో పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# తెర

# మంటల వెలుగులో రహస్యాల అన్వేషణ..



టాలీవుడ్ సీనియర్ నిర్మాత, దర్శకుడు ఎం.ఎస్. రాజు ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ అగధ నుంచి మరో కీలక అప్డేట్ వచ్చింది. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో, కథానాయకుడు శ్రవణ్ రెడ్డి పోషిస్తున్న సింహ పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. గతంలో ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో వచ్చిన డర్టీ హరి చిత్రంతో హీరోగా పరిచయమైన శ్రవణ్ రెడ్డి, ఈ సినిమాలో సరికొత్త మేకోవర్‌తో కనిపిస్తున్నారు. విడుదలైన పోస్టర్‌లో చీకటి నేపథ్యంలో చేతిలో మండుతున్న కాగడాను పట్టుకుని, తీక్షణమైన చూపులతో శ్రవణ్ రెడ్డి కనిపిస్తున్న తీరు సినిమాపై అంచనాలను పెంచుతోంది.

# నిరీక్షణకు తెర?



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభర విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంపై అనౌన్స్‌మెంట్ నుంచే భారీ హైప్ క్రియేట్ అయినప్పటికీ, గ్రాఫిక్స్ పనుల జాప్యం వల్ల విడుదల ఆలస్యమవుతూ వస్తోంది. గత ఏడాది సంక్రాంతికే రావాల్సిన ఈ సినిమా, విజువల్ ఎఫెక్ట్స్ క్వాలిటీ విషయంలో రాజీ పడకూడదని మేకర్స్ నిర్ణయించుకోవడంతో వాయిదా పడింది. అయితే తాజా సమాచారం ప్రకారం, ఈ ఏప్రిల్ నెలాఖరులోపు లేదా మే మొదటి వారంలో చిత్ర యూనిట్ అధికారికంగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఫిలిం నగర్ వర్గాల సమాచారం మరియు బుక్ మై షో వంటి పోర్టల్స్ అప్‌డేట్ ప్రకారం.. 2026, జూలై 10న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గేదెల రాజులో ఆ దమ్ము కనిపిస్తోంది

మల్టీ టాలెంటెడ్ ఆర్టిస్ట్ రఘు కుంచె టైటిల్ పాత్రలో నటించిన పక్కా మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గేదెల రాజు (కాకినాడ తాలూకా సినిమా). చైతన్య మోటూరి దర్శకత్వంలో వాణి రవికుమార్ మోటూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్ సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్టార్ డైరెక్టర్ వి.వి. వినాయక్, ప్రముఖ రచయిత కోన వెంకట్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య చిత్ర బృందాన్ని అభినందించారు. వి.వి. వినాయక్ మాట్లాడుతూ.. రఘు కుంచెకు ఇండస్ట్రీలో ఉన్న మంచి స్నేహమే ఈ రోజు ఇంతమందిని ఇక్కడికి రప్పించిందని, మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడం సినిమా క్వాలిటీకి నిదర్శనమని పేర్కొన్నారు. కోన వెంకట్ మాట్లాడుతూ.. కంటెంట్ బాగుంటే చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారని, గేదెల రాజులో ఆ దమ్ము కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమా గురించి రఘు కుంచె ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. కాకినాడ నేటివిటీతో సాగే ఈ



కథలో ఒక రౌడీ రాజకీయంగా ఎదిగే క్రమంలో ఎదురయ్యే మలుపులు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. రఘు కుంచె, టీనా శ్రావ్య, వికాస్, మోనిక, రవి చిన్నిబిల్లి, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు నటించిన ఈ చిత్రానికి రఘు కుంచె స్వయంగా సంగీతాన్ని అందించారు. మోటూరి టాకీస్ పతాకంపై రూపొందిన ఈ సినిమా సమ్మర్ హాలిడేస్ అడ్వాంటేజ్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలుగులో తొలి ప్రయత్నం..

హీరోయిన్ రిద్ధి అనామిక తెలుగు పరిశ్రమకు కొత్తగా పరిచయమవుతున్నారు. ఆమె ప్రస్తుతం ఎవరే అనే ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఇటీవల జరిగిన ఈ పాట విడుదల వేడుకలో ఆమె మాట్లా డుతూ.. తెలుగులో ఇదే తన మొదటి ప్రాజెక్ట్ అని స్వయంగా వెల్లడించారు. కేవలం సాంగ్స్ మాత్రమే కాకుండా, ఆమె అర్జున్ మీట్స్ వర్జిన్ అనే తెలుగు రోమ్‌కామ్ వెబ్ సిరీస్‌లో కూడా హీరో యిన్‌గా నటిస్తున్నారు. అనిశ్రీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద వెంకట కళ్యాణ్ మండవిల్లి సమర్పణలో శిరీష మండవిల్లి నిర్మాణంలో రూపొందిన ప్రైవే ట్ ఆల్బమ్ ఎవరే. ఈ ఆల్బమ్‌కు ఆనంద్ కథ, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. ఎస్ ఎస్ వర్ధన్ సంగీతం




# సాయి ప్రగతి ఫిలిమ్స్‌లోగో ఆవిష్కరణ

చిత్ర పరిశ్రమలోకి సరికొత్త నిర్మాణ సంస్థ అడుగుపెట్టింది. ప్రముఖ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో, కె. అచ్చిరెడ్డి సమర్పణలో రూపొందుతున్న వేదవ్యాస్ చిత్రం ద్వారా నూతన నిర్మాత కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్ర నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా తమ నిర్మాణ సంస్థకు సాయి ప్రగతి ఫిలిమ్స్ అని నామకరణం చేసి, గురువారం ఫిలిం నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో బ్యానర్ లోగోను శాస్త్రోక్తంగా ఆవిష్కరించారు. సాధారణంగా కొత్త బ్యానర్ ప్రారంభించే సమయంలో సెంటి మెంట్‌ను గౌరవించడం టాలీవుడ్ ఆనవాయితీ. అదే బాటలో నిర్మాత కొమ్మూరి ప్రతాపరెడ్డి తన ఇష్టదైవమైన సాయిబాబా సన్నిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, సమర్పకులు అచ్చిరెడ్డిలతో కలిసి నిర్మాత సంప్రదాయబద్ధంగా పంచెకట్టులో విచ్చేసి, లోగో ప్రతులను దేవుడి ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్లకు కేరాఫ్ అడ్రస్ అయిన ఎస్వీ కృష్ణారెడ్డి తన 43వ చిత్రంగా వేదవ్యాస్‌ను తెరకెక్కిస్తున్నారు. హైందవ ధర్మ విశిష్టతను చాటిచెబుతూనే, నేటి కాలానికి తగ్గట్టుగా సైంటిఫిక్ అప్రోచ్‌తో కూడిన సకుటుంబ సమేత కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది.



# వినోదమే ప్రధానాకర్షణ



యంగ్ హీరో నరేష్ అగస్త్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎంఆర్పీ. పాంచజన్య ఫీచర్స్ బ్యానర్‌పై శ్రవణ్ జేష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం టీజర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, షైన్ స్క్రీన్స్ అధినేత సాహు గారపాటి ఈ టీజర్‌ను విడుదల చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. టీజర్ చూస్తుంటే ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రంగా ఉండబోతుందని అర్థమవుతోంది. ముగ్గురు యువకుల చుట్టూ తిరిగే వినూత్న కథాంశంతో, సరదా సంఘటనలు మరియు స్టైలిష్ మేకింగ్‌తో టీజర్‌ను ఆసక్తికరంగా మలిచారు.

# పల్లెటూరి ఆత్మను హత్తుకునే పాట



మేమ్ ఫేమస్ చిత్రంతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ రూరల్ డ్రామా గోదారి గట్టుపైన. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం నుంచి తాజాగా నేను నా పల్లెటూరు అనే సాంగ్ విడుదలైంది. పల్లెటూరి మట్టి వాసనను, గోదావరి తీరాల అందాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తున్న ఈ మెలోడీ సాంగ్ శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాగ వంశీ కృష్ణ అందించిన స్వరాలకు, ప్రముఖ రచయిత రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం తోడవ్వడంతో పల్లెటూరి ఆత్మను హత్తుకునే ఈ పాట రూపుదిద్దుకుంది. ఎంఎల్ఆర్ కార్తికేయ తన గాత్రంతో ఈ పాటకు మరింత ప్రాణం పోశారు. ఈ పాటలో సుమంత్ ప్రభాస్ తన స్నేహితులతో కలిసి పల్లెటూరి వాతావరణంలో గడిపే సరదా క్షణాలు ఎంతో సహజంగా ఉన్నాయి. నిధి ప్రదీప్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ నటుడు జగపతి బాబు ఒక కీలక పాత్రలో కనిపించనుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి రెస్పాన్స్ రాగా, తాజాగా విడుదలైన ఈ సాంగ్ కూడా సోషల్ మీడియాలో ఇన్ స్టంట్ హిట్ గా నిలిచింది. సాయి సంతోష్ సినిమాటోగ్రఫీ, అనిల్ కుమార్ ఎడిటింగ్ ఈ చిత్రానికి ప్రధాన బలాలుగా నిలవనున్నాయి.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కన్నులపండుగగా భగీరథ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి కార్యాలయంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జాతీయ ఓబిసి అధ్యక్షులు,బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె .లక్ష్మణ్, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర రెడ్డి, మాజీ ఎం.పి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, భగీరథ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పరి రమేష్, ఎగ్గని నర్సింలు, బి.బి.ఆర్ వేణు, పెద్దబుద్దుల సతీష్, మల్లికార్జున్, బాలకృష్ణ, ఉప్పరి మహేందర్ సాగర్, సగర సంఘం నాయకులు శేఖర్ సగర, హరికిషన్ సగర, శ్రీరాములు సగర, సగర కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్

### ఒక్క రోజే 17 అక్రమ మోటార్లు స్వాధీనం

**హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహా నగరంలో నల్లాలకు అక్రమంగా మోటార్లతో నీటిని తోడుతున్న వారిపై దాడులు కొనసాగుతున్నాయి. గురువారం జలమండలి అధికారులు క్రమంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న మోటార్లు సీజ్ చేసారు. సికింద్రాబాద్ జోన్ ఓ అండ్ ఎం డివిజన్ 17 పరిధిలోని గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో తెల్లవారు జామున 4 గంటల సమయంలో పర్యటించి నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 17 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తుంది. ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలని, అవసరమైతే జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారని అధికారులు తెలిపారు.



## రాహుల్‌గాంధీతో అనిల్‌కుమార్‌యాదవ్ కుటుంబం భేటీ


**సైఫాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఢిల్లీలోని జన్‌పథ్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ తన కుటుంబ సమేతంగా గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాహుల్‌గాంధీకి తన భార్య, పిల్లలను అనిల్‌కుమార్‌యాదవ్ పరిచయం చేశారు. 10 నిమషాలకుపైగా పిల్లలతో రాహుల్‌గాంధీ సరదాగా ముచ్చటించారు. మీతాతయ్య, మీ తండ్రిలాగా మీరు కూడా ప్రజా సేవలలోకి వస్తారా ? అంటూ పిల్లలను రాహుల్‌గాంధీ అడిగారు. అనిల్ యాదవ్ కుటుంబ సభ్యులతో రాహుల్‌గాంధీ ఎంతో సరదాగా, ఆత్మీయంగా గడిపారు.

# ఐఏఎస్ బదలీల్లో చిక్కులకు చెక్!

## పాలనా సంస్కరణలకు రేవంత్ ప్రభుత్వం యత్నం

### బదలీలలో సమస్యలు రాకుండా చర్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** తెలంగాణ పాలనా యంత్రాంగంపై పూర్తి పట్టు సాధించే దిశగా ప్రభుత్వం దృష్టిసారించింది. రాష్ట్ర పాలనా యంత్రాంగంలో తన మార్క్‌తో భారీ ప్రక్షాళనకు ముఖ్యమంత్రి మాస్టర్ ప్లాన్ చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకూ ఐఏఎస్ ట్రాన్స్‌ఫర్లలో ఉన్న అన్ని చిక్కులకు చెక్ పెట్టే స్కెచ్ వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అడ్మినిస్ట్రేటివ్ రీషఫ్లింగ్‌కు సిద్దమవుతున్నట్లు ఉన్నతాధికారవర్గాల్లో చర్చ జరుగుతోంది. త్వరలో రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల సమూల బదిలీలకు రంగం సిద్దం చేస్తున్నారనే ప్రచారం సెక్రటేరియట్ వర్గాల్లో జరుగుతోంది. కేవలం బదిలీలు అంటే ఒకరిని తీసి మరొకరిని పెట్టడం కాకుండా పూర్తిగా ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కసరత్తు జరుగుతోందని అంటున్నారు. ముఖ్యంగా సీనియర్, జూనియర్ల కోల్డ్ వార్, కన్ఫర్డ్ ఐఏఎస్, ఐఏఎస్‌ల మధ్య క్లాషెస్‌కు ఫుల్ స్టాప్ పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సర్ సైజ్ చేస్తోంది. కీలకమైన పోస్టుల కోసం జరుగుతున్న పోటీకి బ్రేక్స్ వేసి ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి, ఎవరి సీనియారిటీకి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వాలనేది ఒక పద్ధతి ప్రకారం జరగాలని సీఎం ఇప్పటికే స్పష్టమైన సూచనలు ఇచ్చారట. దీంతో రేవంత్ మార్క్ అడ్మినిస్ట్రేటివ్ రీషఫ్లింగ్‌తో న్యూటీమ్ రెడీ అవుతుందని సమాచారం. ఈ సారి జరిగే ఐఏఎస్‌ల బదిలీల్లో లాబీయింగ్‌కు చెక్ పెట్టి ఫెర్మామెన్స్, లాయల్టీ, ఎఫిషియన్సీకి పెద్దపీట వేసే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పనితీరు బాగా కనబరిచిన అధికారులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నది సీఎం ఆలోచన అంటున్నారు. రెండున్నరేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఐదారుసార్లు ఐఏఎస్‌ల బదిలీలు చేసింది. ఒక్కో సందర్భంలో పదుల సంఖ్యలో కూడా టాన్స్‌ఫర్లు చేసిన సందర్భాలున్నాయి. జిల్లా కలెక్టర్ల నుంచి మొదలుకుని సెక్రటేరియట్‌లోని ప్రిన్సిపల్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీల వరకు అందరికీ స్థానం చలనం కల్పించింది. అయితే. ఆయా సందర్భాల్లో జరిగిన బదిలీల్లో చిన్న చిన్న తప్పిదాలు చోటు చేసుకుని కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారుల వరకు విబేధాలకు దారితీసి సీనియర్ వర్సెస్ జూనియర్ కోల్డ్ వార్ అయింది. జీఎంహెచ్‌సి కమిషనర్‌గా ఓ అధికారికి పోస్టింగ్ ఇచ్చిన సర్కార్ ఆయన కింద జోనల్ కమిషనర్‌గా ఓ సీనియర్ ఐఏఎస్ ఉండటం వంటి లోపాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో నొచ్చుకున్న సదరు సీనియర్ ఐఏఎస్ హర్ట్ కావడంతో లాంగ్ లీవ్‌లో వెళ్లిపోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఇక కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు, ఐఏఎస్‌ల మధ్య కూడా గతంలో డిసిగ్నేషన్ పంచాయితీతో క్లాషెస్ వచ్చిన సందర్భాలు ఉన్నాయి.



తమిళనాడులో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి పెళ్లిదుస్తుల్లో నేరుగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన వధూవరులు

## పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీని సందర్శించిన ఎపి మంత్రుల బృందం

**విజయవాడ, ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధి, సుపరిపాలన తదితరంశాలపై అధ్యయనం,అవగాహన కోసం సింగపూర్ వెళ్ళిన ఏపీ మంత్రుల బృందం పర్యటన మూడవ రోజు కొనసాగింది.గురువారంపోర్టు కార్యకలాపాలలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యాధునిక సాంకేతికతను వినియోగించే నిర్వాహకులలో ఒకటైన పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీ(పిఎస్ఏ) ను మంత్రుల బృందం..సందర్శించింది.2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద, పూర్తిగా ఆటోమేటెడ్ టెర్మినల్‌గా అవతరించనున్న సింగపూర్ లోని పీఎస్ఏ ఆధ్వర్యంలో నడుస్తున్న టువాస్ పోర్ట్ పనితీరును నేరుగా మంత్రులు పరిశీలించారు..పోర్టులో కంటైనర్ల తరలింపుకు డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, రిమోట్ కంట్రోల్ క్రేన్లను ఆపరేటర్లు నియంత్రించడం, స్మార్ట్ వ్యవస్థల ద్వారా షిప్పింగ్, లాజిస్టిక్స్, ప్రభుత్వ సంస్థల మధ్య సమాచారం వేగంగా, డిజిటల్ రూపంలో మార్చడం, రద్దీని తగ్గించడానికి, కంటైనర్ల కదలికలను ముందే పసిగట్టడానికి వాడుతున్న ఏఐ సాంకేతికత, సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ గ్రీన్ పోర్ట్‌ఖిగా మార్చడం వంటి అంశాలను మంత్రులకుపీఎస్ఏ సంస్థ ప్రతినిధులు మంత్రులకు వివరించారు...ఈ కార్యక్రమంలో మంత్రులు పి. నారాయణ, బి.సి. జనార్ధన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్. పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో ఎఐ ఆధారిత వైద్య సేవలు

**విజయవాడ, ఏప్రిల్ 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 18 ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు అందించే వైద్య సేవల్లో ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా ప్రవేశపెట్టిన నూతన ఆవిష్కరణ (అంకుర సంస్థలు) ద్వారా సానుకూల ఫలితాలు కనిపించాయి. రోగులకు వైద్య సేవలు అందించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంకుర సంస్థలను వైద్య ఆరోగ్య శాఖ త్వరలో ఎంపిక చేయబోతుంది. 4 కేటగిరిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చే అంకుర సంస్థలకు (మొత్తం 12) కూటమి ప్రభుత్వం రూ.5 లక్షలు, రూ.3 లక్షలు, రూ.2 లక్షల చొప్పున కలిపి మొత్తం రూ.40 లక్షలను ప్రోత్సాహకాల కింద త్వరలో ఇవ్వబోతుంది. అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచే ఒక అంకుర సంస్థకు మాత్రం కోటి రూపాయల విలువచేసే వర్క్ ఆర్డర్ ఇస్తారు. ఇందుకు సంబంధించిన చర్యలను ఐటీ డిపార్టుమెంటు ఆగస్టు, 2025 జారీచేసిన జీఓ నెంబరు 33 ప్రకారం అధికారులు తీసుకోనున్నారు. ఈ అంకుర సంస్థ ద్వారా రోగులకు అత్యాధునిక విధానంలో వైద్య సేవలు అందాయి. గడించిన ఈ అనుభవంతో భవిష్యత్తులో క్రమంగా ప్రభుత్వం ఆసుపత్రుల్లో ఏఐ ఆధారిత సేవలను విస్తృతం చేసేందుకు "ఛాలెంజ్ " విధానం ఉపయోగపడన్నుది. ఈ విధానాన్ని కొనసాగ్నిచాలని యోచిస్తున్నారు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించిన ఏపీ మెడ్ టెక్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రకటనకు అనుగుణంగా 297 అంకుర సంస్థల నుంచి దరఖాస్తులు రాగా మూడు అంచెల పరిశీలన అనంతరం 18 సంస్థలను వైద్య ఆరోగ్య శాఖ ఎంపికచేసింది. డయాగ్నస్టిక్ టూల్స్ కేటగిరి, పోర్టబుల్ పాయింట్ ఆఫ్ కేర్ కేటగిరి, స్మార్ట్ మానిటరింగ్ అండ్ వేరిబుల్స్ కేటగిరి (శరీరానికి ఉప పరికరాలు అమర్చి), రిమోట్ కేర్ టెలిమెడిసన్ కేటగిరిల వారీగా ఈ అంకుర సంస్థలు ప్రభుత్వాసుపత్రుల్లో తమ సేవలను అందించాయి. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో ఏకకాలంలో వైద్య సేవల్లో అంకుర సంస్థల ద్వారా వైద్య సేవలను రోగులకు అందుబాటులోనికి తెచ్చినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ కారణంగానే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ అంకుర సంస్థల ద్వారా రోగులకు అందించిన వైద్య సేవలు, వాటి ఫలితాలను అనుభవపూర్వకంగా తెలుసుకునేందుకు అవకాశం లభించినందున భవిష్యత్తులో ఏఐ ఆధారిత సేవల వినియోగంపై నిర్ణయాలు తీసుకోవడానికి వీలు ఏర్పడిందని తెలిపారు. ఈ అంకుర సంస్థలు పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వాసుత్రుల్లో అందించిన వైద్య సేవలు, వాటి ఫలితాలను త్వరలో క్యాథ్ కమిటీ (కమిటీ ఫర అప్లైడ్ టెక్నాలజీస్ ఇన్వెల్ట్) ముందు నేరుగా వివరిస్తాయని వెల్లడించారు. వీటికి అనుగుణంగా ఉత్తమ సంస్థల ఎంపిక జరుగుతుంది.



జ్యోతిప్రజ్వలన చేసి శ్రీ భగీరథ మహర్షి జయంత్యుత్సవాన్ని ప్రారంభించిన పొన్నంప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఈటల రాజేందర్, శేఖరసగర, సత్యం, కుమారస్వామి, జాజుల

# సగరుల సమస్యల పరిష్కారానికి భగీరథ ప్రయత్నం చేస్తాం

### - టిఎస్ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

### - ఘనంగా సగర భగీరథ మహర్షి జయంత్యుత్సవం

**రవీంద్రభారతి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** సగరుల ఆరాధ్యదైవమైన భగీరథ మహర్షి శివుని తలలో ఉండే గంగను దివి నుండి భువికి తీసుకురావడానికి చేసిన కఠిన కఠోర ప్రయత్నాన్ని కలియుగంలో కూడా ఆదర్శంగా తీసుకొని కష్టమైన పనులు, సమస్యల పరిష్కారానికి భగీరథ ప్రయత్నం అంటూ సంబోధిస్తామని చెబుతూ సగరుల సమస్యల పరిష్కారానికి తామూ భగీరథ ప్రయత్నం చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలు భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో శ్రీ సగర భగీరథ మహర్షి జయంతోత్సవానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మంత్రులు ఎంపి ఈటల రాజేందర్, సగర సంఘం అధ్యక్షుడు శేఖర సగర, ప్రధాన కార్యదర్శి సత్యం, కోశాధికారి కుమారస్వామి, మారుతిసాగర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, మహిళా నాయకులు స్రవంతి, మణిమంజరి, ముత్యాల హరికిషన్ సగర తదితరులతో కలిసి జ్యోతి ప్రకాసనంచేసి భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. పొన్నం ప్రభాకర్ సగర కులస్తులను బిసి-డి నుండి మార్పు జీఓ నంబరు 59 విషయాలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు. సగర కులపెద్దలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమశాఖ కార్యదర్శికి సూచించారు. శ్రీహరి బసవేశ్వరుడు పనిలోనే దేవుడున్నారని చెబితే పని సాధించే వరకు ప్రయత్నం చేయాలని భగీరథుడు చెప్పాడని గుర్తుచేశారు. భగీరథ మహర్షిలా అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే నేటి యువత ప్రేరణగా తీసుకోవాలని, ఆయన్ను దిక్సూచిగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఉస్మాన్‌నగర్‌లో 10.09 ఎకరాలు.. రూ.517 కోట్లు

### ఎకరాకు రూ.51.25 కోట్లు, సొంతం చేసుకున్న రాజపుష్ప

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్23:** భాగ్యనగర పశ్చిమ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని మరోసారి నిరూపితమైంది. ఉస్మాన్ నగర్‌లో తాజాగా జరిగిన గిబిఐది(తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ) ఈవేలంలో ప్రముఖ నిర్మాణ సంస్థ రాజపుష్ప ప్రాపర్టీస్ భారీ ధరకు భూమిని దక్కించుకుంది. ఉస్మాన్ నగర్‌లోని ప్లాట్ నం.1 కోసం జరిగిన వేలంలో రాజపుష్ప సంస్థ అత్యధికంగా రూ.517 కోట్లు వెచ్చించి 10.09 ఎకరాల భూమిని చేజిక్కించుకుంది. అంటే ఎకరా భూమి విలువ సగటున రూ.51.25 కోట్లు పలికినట్లయింది. ఈ ప్రాంతంలో ఇది అత్యంత భారీ ధరగా రియల్ ఎస్టేట్ వర్గాలు భావిస్తున్నాయి.

## డిమాండ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి!

### అధికారులకు ఎండి అశోక్ రెడ్డి సూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త** తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని ఎండి అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. జలమండలి పరిధిలోని పలు వాటర్ ఫిల్లింగ్ స్టేషన్స్‌ను ఎండి గురువారం సందర్శించారు. కొండాపూర్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, బంజారాహిల్స్, సోమాజిగూడ ఫిల్లింగ్ స్టేషన్ లలో బుకింగ్ అధిగంగా ఉండడంతో అధికారులు 24గంటలు మానిటర్ చేయలని అధికారులను ఆదేశించారు. పెండెన్సీ లేకుండా రెండు షిఫ్ట్‌లలో ట్యాంకర్ డెలివరీ చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.అలాగే కోకాపేటలోని బృందావన్ కాలనీలో కొత్త ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను జలమండలి ఎండి అశోక్ రెడ్డి ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా ట్యాంకర్ బుకింగ్స్ పెరగడంతో, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ మీద దృష్టి సారించింది. మణికొండ, నార్సింగి పరిసర పరిధిలో పెరుగుతున్న తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు వేగంగా తాగు నీటిని అందించే విధంగా ట్యాంకర్ సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసారు. ట్యాంకర్ బుకింగ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరించారు. ప్రతి ట్యాంకర్ టోకెన్ పై బార్ కోడ్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల ప్రతి ట్రిప్పుల లెక్కలు పక్కాగా ఉంటాయన్నారు. ప్రతి ఫిల్లింగ్ స్టేషన్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎండి తెలిపారు. ఇవి ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి అనుసంధానమై ఉంటాయన్నారు. దీని వల్ల ప్రతి కదలికను పర్యవేక్షిస్తున్నట్లు గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వనరులు మితంగా లభిస్తున్నప్పటికీ, అవసరాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, ప్రజలందరూ నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని కోరారు. గృహ అవసరాలు, వాణిజ్య వినియోగం, ఇతర అవసరాల కోసం నీటి వినియోగం పెరుగుతున్న దృష్ట్యా, ప్రతి చుక్క నీరు విలువైనదిగా భావించి దుర్వినియోగాన్ని పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే భూగర్భ అడుగంటిపోతున్న నేపథ్యంలో రానున్న 30 రోజులలో నీటి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

# గుంటూరులో క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

## 15 మంది నిందితులతో పాటు రూ.2 లక్షల నగదు సీజ్



**.గుంటూరు ఏప్రిల్ 23 ప్రభాత వార్త ప్రతినిధి :** గుంటూరులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలపై లాలాపేట, పాత గుంటూరు పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న 15 మందిని అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కథనం ప్రకారం లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటుకూరు రోడ్డు చాకలిగుంట 1వ లైన్లో ఇస్లావత్ జయరామ్ నాయక్ రాయల్ ఎక్స్ఛేంజ్, నేషనల్ ఎక్స్ఛేంజ్ అనే ఆన్లైన్ వెబ్‌సైట్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. ఇతను గుమనంపాటి రామారావు, తోట గీత వెంకట గోపీనాథ్, షేక్ చిన్న జిన్నా సాహెబ్, పాలపర్తి గోపికృష్ణ, నేలకుర్తి నాగయ్య, భోగ్యం హనుమంతరావు,షేక్ షుకుర్, షేక్ నాగుల్ మీరా, కుటాల వెంకట్, దార్ల కోటేశ్వరరావులకు కూడా ఐడీలు సృష్టించి వారిని కూడా బెట్టింగ్‌లో పాల్గొనేవిధంగా ప్రోత్సహించాడు. ఈ బెట్టింగ్ సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ రైడ్‌లో 10 సెల్‌ఫోన్లు, రూ.1,25,000లు నగదు సీజ్ చేశారు. అదేవిధంగా పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నందివెలుగు రోడ్డులో చిన్నారి కిల్లీ కొట్టులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న గుంటూరు విద్యానగర్‌కు చెందిన రియాజ్ , చిన్న కేశవులు, తుమ్మూరు రవీంద్రనాథ్, బల్ల వెంకటేశ్వర రెడ్డిలను పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి రూ.75,000లు, 3 స్మార్ట్ ఫోన్లు సీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఐ పి ఎల్ సీజన్‌లో క్రికెట్‌ను ఆనందించాలని గుంటూరు ఎస్పీ అన్నారు. అంతేకానీ క్రికెట్ బెట్టింగ్ ఆడటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలు ఆర్థిక నష్టాలకు, నేరప్రవృత్తికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని గుంటూరు జిల్లా ఎస్పీ సూచించారు.

# గ్లోబల్ ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్‌గా తెలంగాణ

## లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్ ప్రారంభోత్సవంలో టిఎస్ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త** తెలంగాణను కేవలం తయారీ కేంద్రంగా మాత్రమే కాకుండా గ్లోబల్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. తయారీ రంగంలో మేడిన్ తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ప్రెసిషన్ ఇంజనీరింగ్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టిజిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్‌లోని ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ది ఎక్స్ క్లూజివ్ లీన్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బేకర్ హ్యూస్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌ను ఎంచుకోవడం తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమన్నారు. ఒకప్పుడు రక్షణ పరిశోధన సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే నిలయమైన హైదరాబాద్ నేడు ప్రైవేట్ రంగంలోనూ ప్రెసిషన్ ఇంజనీరింగ్ పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిందన్నారు. అంతేకాకుండా 1500కు పైగా ఎంఎస్ఎంఈలతో హై ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్‌లోనూ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, ఎయిర్‌బస్, హనీవెల్ లాంటి అంతర్జాతీయ దిగ్గజాలు సైతం తమ కార్యకలాపాలను విస్తరించేందుకు హైదరాబాద్‌ను ఎంచుకోవడానికి ఇక్కడి ఎకో సిస్టం కారణమన్నారు. ఆ దిశగా అప్పట్లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన బలమైన పునాదులు, ఇప్పుడు తెలంగాణను పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మార్చాయన్నారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో జాతీయ భద్రత కోసం అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేసి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ బేకర్ హ్యూస్ ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్ అండ్ ఎక్విప్ మెంట్(ఓఎఫ్ఎస్ఈ), ఇండస్ట్రియల్ అండ్ ఎనర్జీ టెక్నాలజీ(ఐఈటి), టెక్నాలజీ అండ్ డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

ఈ సంస్థ ఐఈటి విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో తయారవుతాయి. కొత్తగా 230 మందికి ఉపాధి లభిస్తుంది అని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

కార్యక్రమంలో బేకర్ హ్యూస్ ప్రతినిధులు డేవిడ్ మర్రానీ, స్టీఫెన్ హిన్సన్, మార్సెల్లో బారియాని, రోసానో చియెల్లి, మాసిమిలియానో తుర్సీ, మోరో బ్రాకో, విశాల్ ముర్గుడ్కర్, లియో డి ఫిలిప్పో, ఆజాద్ ఇంజనీరింగ్ ఛైర్మన్, సిఈఓ రాకేష్ చోప్దార్, టిజిఐఐసి ఎండి శశాంక తదితరులు పాల్గొన్నారు.

# తొలి పంటకు పుష్కలంగా సాగునీరు

## - ప్రతి నీటి బొట్టు ను అత్యంత జాగ్రత్తగా వాడుకోవాలి: ఎపి మంత్రి ఆనం

**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండో పంటకు సంబంధించి 4,47,322 ఎకరాల ఆయకట్టుకు 49.760 టీఎంసీల నీటిని సోమశిల, కండలేరు జలాశయాల నుంచి విడుదల చేసేందుకు సాగునీటి సలహా మండలి సమావేశంలో తీర్మానించినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో సాగునీటి సలహా మండలి సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌లు, రైతు సంఘాల నాయకులు హాజరయ్యారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో, తిరుపతి జిల్లాలో సాగునీటి, తాగునీటి అవసరాలు, సాగునీటి పంపిణీ, రైతులకు గిట్టుబాటు ధరలు, పెండింగ్‌లో ఉన్న కాలువలు, ప్రాజెక్టులపై అవసరమైన మేర నీటి విడుదలపై జిల్లాలోని ప్రజాప్రతినిధులు అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టిసారించి గిట్టుబాటు ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. గూడూరు రూరల్ మండల పరిధిలోని కాండ్ర, పారిచర్ల, వెండోడు వంటి గ్రామాల చెరువులకు నీరు అందించాలని కోరారు. స్వర్ణముఖి బ్యారేజ్‌కు 2 టీఎంసీల నీరు అందిస్తే 10 వేల ఎకరాలకు లాభం చేకూరుతుందని తెలిపారు. యల్లసిరి కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి చేస్తే చిట్టమూరు మండలానికి ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దుగ్గరాజుపట్నం కాలువ పనులకు అనుమతులు ఇవ్వాలని, వేసవి దృష్ట్యా గూడూరు నియోజకవర్గానికి నీరు అందించాలని కోరారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇరిగేషన్ పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారని విమర్శించారు. ప్రస్తుతం డ్యాంలలో నీరు ఉన్నప్పటికీ జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. లస్కర్ల జీతాల సమస్యను రైతులు,

నీటి సంఘాల సహకారంతో పరిష్కరించాలని అన్నారు. అధిక వేసవి తాపం వాతావరణ హెచ్చరికల దృష్ట్యా ప్రభావం దృష్ట్యా నీటి వినియోగంపై జాగ్రత్త అవసరమన్నారు. బండేపల్లి వంటి కాలువ పనులు పూర్తి చేయాలని, కృష్ణపట్నం, సర్వేపల్లి కాలువలపై ఆక్రమణలను తొలగించాలని కోరారు.

# 40 యేళ్ల హత్యకేసు మిస్టరీ ఛేదించిన ఢిల్లీ పోలీసులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** ఏళ్లతరబడి అంతుచిక్కకుండా ఉన్న ఓ హత్య కేసు మిస్టరీని ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఛేదించారు. 1986లో తన భార్యను అత్యంత దారుణంగా హత్య చేసి పరారైన నిందితుడిని ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. టెక్నికల్, హ్యూమన్ ఇంటెలిజెన్స్ సాయంతో నిందితుడిని గుర్తించి, పక్కా ప్రణాళికతో పట్టుకున్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత నిందితుడు చిక్కడంతో ఈ కేసులో న్యాయం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. చంద్రశేఖర్ ప్రసాద్ అనే వ్యక్తి తన భార్యతో కలిసి తూర్పు ఢిల్లీలోని షాకర్‌పూర్ ప్రాంతంలో నివసించేవాడు. భార్య ప్రవర్తనపై అనుమానంతో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో 1986 అక్టోబర్ 19న, తన భార్య తలపై ఇటుకలతో కొట్టి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘాతుకానికి పాల్పడే సమయంలో ఇంట్లోని పనిమనిషిని తుపాకీతో బెదిరించి బంధించాడు. అనంతరం తన సహచరులతో కలిసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై అప్పట్లో షాకర్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదైంది. 1987లో పోలీసులు అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించారు. అప్పట్లో డిజిటల్ రికార్డులు, ఫొటోలు, ఆధునిక సాంకేతికత అందుబాటులో లేకపోవడంతో కేసు దర్యాప్తు ముందుకు సాగలేదు. నిందితుడి ఆచూకీ కనుగొనడం పోలీసులకు సవాలుగా మారింది. తాజాగా ఈ కేసును ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ (సెంట్రల్ రేంజ్) స్వీకరించింది. ఏసీపీ సతేంద్ర మోహన్ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ కల్హండే నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం నిందితుడి కుటుంబ సభ్యుల కదలికలపై దృష్టి సారించింది. ఢిల్లీ, బీహార్‌లోని అతడి బంధువులను రహస్యంగా విచారించింది. ఈ క్రమంలో లభించిన కొన్ని అనుమానిత మొబైల్ నంబర్లను నిఘాలో ఉంచింది. బీహార్‌లోని నలందలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టగా,

నిందితుడు బతికే ఉన్నాడని, అప్పుడప్పుడు కుటుంబ కార్యక్రమాలకు వచ్చి వెళుతున్నాడని నిర్ధారించుకున్నారు. సాంకేతిక ఆధారాలతో అతడి కదలికలను గుర్తించి, వాయవ్య ఢిల్లీలోని నంగ్లీ పూనా ప్రాంతంలో ఉన్నట్లు కనుగొన్నారు.

నిన్న పక్కా సమాచారంతో పోలీసులు అలీపూర్‌లోని ఓ ఫ్యాక్టరీ స్టోర్‌రూమ్‌లో మాటువేసి చంద్రశేఖర్‌ను అరెస్ట్ చేశారు. అక్కడ అతను మారుపేరుతో తలదాచుకుంటున్నాడు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. భార్యపై అనుమానంతోనే తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు.